

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

Published from Srikakulam, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

12-4-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 71 పేజీలు: 16 వెల: 8.00


**ఇరాన్ ధ్వంసం పూర్తి.. ఇక ప్లాన్-బి లేదు: ట్రంప్** 5లో

**ఆర్టెమిస్ సురక్షితంగా భూమికి రాక**

# వికసించని 'శాంతి'



చర్చలకోసం పాక్ వచ్చిన ఇరాన్ ప్రతినిధుల బృందం

## ఇస్లామాబాద్‌లో 'అమెరికా, ఇరాన్ మధ్య తొలిరోజు నాలుగు గంటలు చర్చలు

## పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మధ్యవర్తిత్వం

## స్తంభించిన ఆస్తులు, నిధులు విడుదల చేయాలని ఇరాన్ డిమాండ్

## కొత్త షరతులతో ముందుకు సాగని చర్చలు

## హార్ముజ్‌పై కొనసాగుతున్న ప్రతిష్టంభన



శనివారం ఇస్లామాబాద్ చేరుకున్న జెడివాన్స్ బృందం

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 11:** ఇరాన్‌పై యుద్ధం ముగింపు కోసం అమెరికా, ఇరాన్ దేశాలమధ్య జరుగుతున్న శాంతి చర్చల్లో పురోగతి కనిపించకపోయినా ఒకరి డిమాండ్ల చార్టర్ మరొకరు పంచుకున్నారు. >>2

# పాజిటివ్ ఓట్లు పెంచుకోండి



శనివారం టిడిపి కార్యకర్తల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న సిఎం చంద్రబాబు నాయుడు

## పార్టీనేతలు, కార్యకర్తలకు సిఎం చంద్రబాబు సలహా

## పార్టీ బలోపేతానికి 'ఇ-3' కార్యక్రమం

## ప్రభుత్వం కష్టాలు ప్రజలకు వివరించాలి

## శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి

**విజయవాడ,ఏప్రిల్ 11,ప్రభాతవార్తప్రతినిధి:** పార్టీ కార్యకర్తల ఆర్థిక బలోపేతానికి ఇ3(ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్మెంట్) కార్యక్రమం అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. క్లీన్ ఎనర్జీని ఎంకరేజ్ చేస్తూ, క్లీన్ పాలిటిక్స్ కూడా చేస్తున్నాంమన్నారు. టీడీపీని క్లీన్ పాలిటిక్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా నిలిపేలా కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. పాజిటివ్ పాలిటిక్స్ చేయాలని, పాజిటివ్ ఓట్లు పెంచుకోవాలన్నారు. ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని కూడా ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని పార్టీ నేతలు, కార్యకర్తల కోసం ఈ3 కార్యక్రమం తీసుకొస్తానని సీఎం చంద్రబాబు అన్నారు. ఎన్టీఆర్ భవన్‌లో శిక్షణ తీసుకుంటున్న నేతలు, కార్యకర్తలతో సీఎం చంద్రబాబు కాఫీ తాగుతూ ముచ్చటించారు. వారికి పలు సూచనలు చేశారు. రాష్ట్రంలో క్లీన్ అండ్ గ్రీన్ చేపట్టామని, క్లీన్ ఎనర్జీని ఎంకరేజ్ చేస్తున్నామన్నారు. అదేవిధంగా క్లీన్ పాలిటిక్స్ కూడా చేస్తున్నామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రాష్ట్రం కోసం ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని కూడా ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో పథకాల అమలు తీరుపై నాయకులు, కార్యకర్తల నుంచి ఆయన ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు. ప్రత్యర్థి పార్టీల దుర్మార్గాలను సామాన్య కార్యకర్త సైతం మెరుగ్గా విశ్లేషించేలా రాజకీయ అవగాహన పెంచుకోవాలని సూచించారు. తన కుటుంబం మాదిరిగానే టీడీపీ కుటుంబం కోసమూ ఆలోచిస్తున్నా అని అన్నారు. టీడీపీ కార్యాలయంలో శిక్షణా తరగతులకు హాజరైన సీఎం చంద్రబాబు పార్టీ నేతలు, కార్యకర్తలకు శిక్షణ ఇప్పిస్తున్నామన్నారు. నేతలు, కార్యకర్తలతో తన అభిప్రాయాలను పంచుకున్నారు. క్షేత్రస్థాయిలో కార్యక్రమాల అమలుపైనా అభిప్రాయాలు తీసుకున్న చంద్రబాబు ప్రత్యర్థి పార్టీ దుర్మార్గాలను మెరుగ్గా విశ్లేషించేలా అవగాహన పెంచుకోవాలని సూచించారు. వివిధ పథకాల అమలుపైనా నేతలు, కార్యకర్తల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. క్షేత్రస్థాయిలో వివిధ పథకాలు, కార్యక్రమాలు, రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను ప్రత్యర్థి పార్టీ దుర్మా ర్గాలను సామాన్య కార్యకర్తలైనా మెరుగ్గా విశ్లేషించేలా అవగాహన పెంచుకోవాలని నేతలకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. పార్టీ కార్య కర్తల ఆర్థికబలోపేతానికి ఇ3 కార్యక్రమం అమలు >>2



శనివారం మహాత్మా జ్యోతిబా పూలే జయంతిసందర్భంగా ఆయన విగ్రహానికి నివాళి అర్పిస్తున్న మంత్రులు

# సామాజిక సమానత్వం పూలే చూపిన మార్గం

## ఆయన ఆశయాలకు అనుగుణంగానే గురుకుల పాఠశాలలు

## బిసిల అభ్యున్నతికి పలు కార్యక్రమాలు అమలు

## రాష్ట్ర పండుగగా ఘనంగా జ్యోతిబా పూలే జయంతి

## పూలే కలలను నిజం చేద్దామన్న మంత్రులు

## అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, సవిత, సత్యకుమార్

**విజయవాడ, ఏప్రిల్ 11, ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని తుమ్మలపల్లి కళా క్షేత్రంలో శనివారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి బా పూలే 200 వ జయంతి (ద్విశతాబ్ది) రాష్ట్ర స్థాయి వేడుకలు ఘనంగా పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలను కొనసాగిస్తూ ఈ స్థాయిలో సేవచేసే అవకాశం తనకు గర్వకారణమని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు >>2

**అభివృద్ధి నిరంతర ప్రక్రియ: సిఎం చంద్రబాబు** 2లో

# కీచక పోలీసుపై సస్పెన్షన్ వేటు



## జంటల ఏకాంత వీడియోలు తీసి మాచర్ల ఎఎస్‌ఐ బెదరింపులు

## డబ్బులతో పాటు కోరికలు తీర్చాలని మహిళలకు వేధింపులు

## సస్పెండ్ చేసిన గుంటూరు ఐజి త్రిపాఠి

**గుంటూరు ఏప్రిల్ 11 ప్రభాత వార్త ప్రతినిధి :** ప్రజల మాన, ప్రాణాలకు రక్షణగా నిలవాల్సిన పోలీసులు కీచక పర్వానికి తెర తీస్తు న్నారు. డబ్బులు ఇవ్వాలని, కోరికలు తీర్చాలని మహిళలను వేధింపులకు గురి చేస్తున్నారు. పల్నాడుజిల్లా మాచర్లలో ఏకాంతంగా వున్న జంటలను >>2

# వ్యూహాత్మకంగా అమరావతి ఔటర్ రింగ్‌రోడ్డు

**విజయవాడ,ఏప్రిల్ 11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీరాజధాని అమరావతిలో గుంటూరు, విజయవాడ చుట్టూ నిర్మించనున్న ఔటర్ రింగ్ రోడ్‌లో మొత్తం 19 ప్రాంతాల్లో ఇంటర్‌ఛేంజ్‌లు ఏర్పాటు చేసే దిశలో కార్యాచరణ అమలు కానున్నది. విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారిలో కంచికచర్ల సమీప ప్రాంతం నుంచి ఓఆర్ఆర్ అనేది ప్రారంభమవుతుంది. ఇక్కడ అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో భాగంగా తొలి ఇంటర్‌ఛేంజ్‌ను నిర్మించనున్నారు. ఔటర్ రింగ్ రోడ్ యాక్సెస్ కంట్రోల్ గ్రీన్‌ఫీల్డ్ రోడ్ అవ్వడంతో వాహనదారులు ఎక్కడపడితే అక్కడ ఓఆర్ఆర్‌లోకి ప్రవేశించేందుకు గానీ, అందులోనుంచి బయటకు వచ్చేందుకుగానీ ఎటువంటి అవకాశం ఉండదు. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో 4వ కిలోమీటర్ల వద్ద పొన్నవరం సమీపంలో రెండవ ఇంటర్‌ఛేంజ్ వస్తుంది. చెవిటికల్లు నుంచి కంచికచర్ల, జుజ్జూరు మీదుగా ఎర్రుపాలెం వైపు వెళ్లేటటువంటి స్టేట్ రహదారి అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో 4వ కిలోమీటరు వద్ద క్రాస్ అవుతుంది. విజయవాడ - ఖమ్మం- నాగ్‌పూర్ ఎకనమిక్ కారిడార్‌ను దుగ్గిరాలపాడు





## 19 ప్రాంతాల్లో ఇంటర్‌ఛేంజ్‌ల ఏర్పాటు

## కేంద్రం పరిశీలనలో ఒఆర్ఆర్ డిపిఆర్

## ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, గుంటూరు, పల్నాడు జిల్లాల పరిధిలో 190 కి.మీ మేర ఒఆర్ఆర్

సమీపంలో అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు క్రాస్ చేసిన ప్రాంతంలో ఇంటర్‌ఛేంజ్ నిర్మించనున్నారు. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో 18వ కిలోమీటర్ల వద్ద ఇది వస్తుంది. విజయవాడ నుంచి భద్రాచలం, రాయ్‌పూర్, జబల్‌పూర్ మీదుగా ఉత్తరాఖండ్‌లోని సితార్‌గంజ్ వరకు వెళ్లేటువంటి జాతీయ రహదారి మైలవరానికి దగ్గరలో ఓఆర్ఆర్‌ను 31వ కిలోమీటరు వద్ద క్రాస్ చేస్తుంది. ఓఆర్ఆర్‌లో 4243వ కిలోమీటర్లలకు మధ్య ఐదవ ఇంటర్‌ఛేంజ్ అనేది వస్తుంది. విజయవాడ నుంచి ఈదర, సీతారామపురం మీదుగా నూజివీడు వైపు వెళ్లేటటువంటి రాష్ట్ర రహ దారి బొద్దనపల్లి సమీపంలో ఓఆర్ఆర్‌ను క్రాస్ >>2



కీసర దగ్గర రోడ్డు ప్రమాద దృశ్యం, ఇన్‌సెట్ మృతుడు శ్రీనివాసరావు

# బిఎండబ్ల్యు కారుపై భారీ ట్యాంకర్ బోల్తా

## కీసర్ టోల్‌గేట్ వద్ద ఘోర ప్రమాదం

## హైదరాబాద్‌కు చెందిన సీనియర్ న్యాయవాది శ్రీనివాసరావు మృతి

## విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్తుండగా దుర్ఘటన

**విజయవాడ,ఏప్రిల్11,ప్రభాతవార్తప్రతినిధి:** కంచికచర్ల మండలం కీసర టోల్ గేట్ వద్ద ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. బీఎండబ్ల్యూ కారుపై సిమెంట్ లోడుతో వెళ్తున్న భారీ ట్యాంకర్ బోల్తాపడింది. విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్తున్న కారు, టోల్ కట్టేందుకు ప్లాజా వద్ద ఆగింది. వేగంగా వచ్చిన ట్యాంకర్ అదుపుతప్పి దానిపై బోల్తాపడింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న హైదరాబాద్‌కు చెందిన ఏపీ, తెలంగాణ హైకోర్టుల సీనియర్ న్యాయవాది బొద్దులూరి శ్రీనివాసరావు మృతిచెందారు. ప్రమాదం జరిగిన వెంటనే అప్రమత్తమైన టోల్ గేట్ సిబ్బంది, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. మూడు జేసీబీల సహాయంతో అతికష్టంగా మీద లారీని పైకి లేపారు. >>2

# మహిళలపై దాడులు జరిపితే కఠిన చర్యలు

## సిఎం చంద్రబాబు

**విజయవాడ ఏప్రిల్ 11 ప్రభాతవార్త ప్రతనిధి:** కడప జిల్లా ఖాజీపేటలో బాలిక గొంతుకోసి హత్య చేసిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా తీశారు. మహిళలు, బాలికలకపై దాడులకు తెగబడితే కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. బాధితులకు న్యాయం చేసే విషయంలో నిందితులని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని పోలీసులు, ఉన్నతాధికారులను సీఎం ఆదేశించారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు

# రూ.1.5 లక్షల ఫ్రీ వైద్యం

**విజయవాడ, ఏప్రిల్ 11, ప్రభాతవార్తప్రతినిధి:** రోడ్డు ప్రమాదాల క్షతగాత్రులకు ఉచిత తక్షణ వైద్యం సహాయం అందించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎంరాహత్ పథకాన్ని డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు ద్వారా అమలుకు అవసరమైన చర్యలు పూర్తి కావచ్చాయని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. త్వరలోనే పూర్తిస్థాయిలో పథకం అమలులోనికి వస్తుందని చెప్పారు. రోడ్డు ప్రమాద బాధితులకు ఖిగోల్డెన్‌ఖి అవర్లో రూ.1.5 లక్షల వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు ఉద్దేశించిన పీఎంరాహత్ పథకాన్ని ట్రస్టు అనుబంధ గుర్తింపు పొంది ఆర్థో, పాలీట్రామా సేవలు అందుబాటులో ఉన్న 687 ప్రైవేట్, 17 ప్రభుత్వాసుపత్రుల్లో అమలు చేస్తున్నామని ప్రకటించారు. పీఎంరాహత్ పథకం అమలు కోసం ట్రస్టు కార్యాల యంలో ఓ ప్రత్యేకవిభాగాన్ని ఏర్పాటు చేసి నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాద బాధితుల ఆర్థిక పరి స్థితులు, స్థానికతతో సంబంధం లేకుండా ఎవరికైనా సరే ఆసుపత్రుల్లో చేరినప్పుడు తక్షణ సాయం కింద ఏడు రోజులపాటు లేదా రూ.1.5 లక్షల విలువైన వైద్యాన్ని ఉచితంగా అసుపత్రులు అందించాలని మంత్రి సత్యకుమార్ స్పష్టంచేశారు. ఇన్ పేషెంట్ గా ఏడు రోజులు పాటు ఆసుపత్రిలో ఉండే అవకాశం ఉందని చెప్పారు. ఈ పథకం అమలులో ముఖ్యంగా ఖిగోల్డెన్ అవర్లో నగదు రహిత విధానంలో చికిత్స అందిం చడంవల్ల విలువైన ప్రాణాలు దక్కుతాయన్నారు. సత్వర చికిత్సతో త్వరగా క్షతగాత్రులు కోలుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. మినిస్ట్రీ ఆఫ్ రోడ్డు ట్రాన్స్ పోర్ట్ అండ్ హైవేస్ మోటారు వెహి కల్ యాక్ట్162, 1988 >>2





## సిఎం రాహత్ పథకం ఎన్టీఆర్ వైద్య సేవాట్రస్టు ద్వారా అమలుకు చర్యలు

## గోల్డెన్ అవర్‌లో చికిత్స ద్వారా బాధితుల ప్రాణాలకు భరోసా: మంత్రి సత్యకుమార్

**చెన్నైలో రజనీకాంత్, ధనుష్ ఇళ్లకు బాంబు బెదిరింపులు** 5లో

12-4pg2exHMNWJQE.qxd:12-4pg2exHMNWJQE.qxd 1/1/02 6:34 AM Page 1





శనివారం జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న సీఎం చంద్రబాబు, మంత్రులు అనగాని, సవిత

# పాజిటివ్ ఓట్లు పెంచుకోండి

>> చేస్తామని ప్రకటించారు.క్లీన్ అండ్ గ్రీన్ చేపట్టాం, క్లీన్ ఎనర్జీని ఎంకరేజ్ చేస్తున్నాం, గతానికంటే టీడీపీ ఓట్ బ్యాంక్ పెరగాల్సి అని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు.. ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని కూడా ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని నేతలకు తెలియజేసారు. పార్టీ నేతలు, కార్యకర్తల కోసం ని3 ప్రోగ్రాం తీసుకొస్తామని చెప్పారు. ట చేపడతామన్నారు. నా కుటుంబం కోసం ఏ విధంగా ఆలోచన చేశానో... టీడీపీ కుటుంబం కోసం అదేవిధంగా ఆలోచన చేస్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. గత ప్రభుత్వ వైఖరిని దుయ్యబడుతూ, రాష్ట్రంపై పగ పట్టినట్లుగా వ్యవహరించారని చంద్రబాబు ఆరోపించారు. బాబాయిని చంపి నా చేతిలో కత్తి పెట్టిన వాళ్లు ఎలాంటి రాజకీయమైనా చేస్తారు. అమరావతి పనులు వేగంగా జరుగుతుంటే చూసి సహించలేక అవినీతి జరిగిందని ఆరోపణలు చేస్తున్నారు. ఫ్యాక్షనిస్టులు, ముఠా నాయకుల కంటే ఘోరంగా రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటున్నార్ధు అని మండిపడ్డారు. రాష్ట్రానికి రాజధాని అమరావతేనని పార్లమెంట్ చట్టబద్ధత కల్పించడంపై సీమ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, సభకు హాజరైన ప్రజలు జై అమరావత్తి నినాదాలతో తమ మద్దతు తెలిపారని గుర్తుచేశారు.



మారిషస్‌కు ఎలక్ట్రిక్ బస్సులను అందించి సందర్భంగా ఆదేశ ప్రధాని నవీన్ రామ్‌గులామ్, ఇతర ప్రతినిధులతో భారత విదేశాంగమంత్రి జైశంకర్

# వ్యూహాత్మకంగా అమరావతి ఔటర్ రింగ్‌రోడ్డు

>>చేస్తుండటంతో ఇక్కడ ప్రధానంగా ఇంటర్‌ఛేంజ్ ను నిర్మించనున్నారు.అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో 48వ కిలోమీటర్ల వద్ద ఆరవ ఇంటర్‌ఛేంజ్ అనేది విజయవాడ నుంచి ఆగిరిపల్లి మీదుగా నూజివీడు వెళ్లే రాష్ట్ర రహదారిలో ఆగిరిపల్లి సమీపంలో అమరావతి ఔటర్ రింగ్ రోడ్డును దాటుతుంది.ఓఆర్ఆర్‌లో 66వ కిలోమీటర్ల వద్ద ఏడో ఇంటర్‌ఛేంజ్ అనేది కోల్‌కతాచెన్నై జాతీయ రహదారిని పొట్టిపాడు వద్ద అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో క్రాస్ చేస్తుంది.అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో 72 కిలోమీటర్ల వద్ద ఎనిమిదవ ఇంటర్‌ఛేంజ్ అనేది గన్నవరం నుంచి ఉంగుటూరు, పుట్టగుంట మీదుగా హనుమాన్‌జంక్షన్ వెళ్లేటటువంటి రాష్ట్ర రహదారిని ఔటర్ రింగ్ రోడ్డు వెన్నూతల వద్ద దాటుతుంది. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో 8081వ కిలోమీటర్ల వద్ద తొమ్మిదో ఇంటర్‌ఛేంజ్ అనేది ముఖ్యంగా కంకిపాడు నుంచి మానికొండ, కలవపాముల మీదుగా గుడివాడ వెళ్లే రాష్ట్రరహదారిని మానికొండ సమీపంలో ఉన్న ఔటర్ రింగ్ రోడ్డును దాటుకొని వెళ్తుంది. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో 86వ కిలోమీటర్ల వద్ద పదో ఇంటర్‌ఛేంజ్ ముఖ్యంగా మచిలీపట్నం- విజయవాడ హైవేని చలివేంద్రపాలెందావులూరు మధ్య ఔటర్ రింగ్ రోడ్డును దాటుతుంది. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో 106వ కిలోమీటర్ల వద్ద 11వ ఇంటర్‌ఛేంజ్ గుంటూరు నుంచి కొలకలూరు, నందివెలుగు, అత్తోట మీదుగా తూములూరు వైపు వెళ్లే రాష్ట్ర రహదారిని నందివెలుగు వద్ద ఔటర్ రింగ్ రోడ్డును క్రాస్‌చేస్తుంది.తెనాలి సమీపంలో అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నుంచి కోల్‌కతాచెన్నై హైవేలో కాజ వరకు 17.5 కిలోమీటర్ల స్పర్ రోడ్ నిర్మిస్తున్నారు. దీంతో ఈ స్పర్ రోడ్ మొదలయ్యేచోట ఔటర్ రింగ్ రోడ్డులోని 110వ కిలోమీటర్ల వద్ద ఇంటర్‌ఛేంజ్ ను నిర్మించనున్నారు.అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో నారాకోడూరు సమీపం నుంచి కోల్‌కతాచెన్నై హైవేలో గుంటూరు శివారు బుడంపాడు వరకు 5.5 కి.మీ.ల మరో స్పర్ రోడ్ నిర్మించనున్నారు. ఔటర్ రింగ్ రోడ్డులో 123 కిలోమీటర్ల వద్ద ఈ స్పర్ రోడ్ మొదలవనుండగా, ఇక్కడ ఇంటర్‌ఛేంజ్ ను నిర్మిస్తారు.అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో 129వ కిలోమీటర్ల వద్ద 14వ ఇంటర్‌ఛేంజ్ కేకేఆర్, కేఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలకు సమీపంలోకి వస్తుంది. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో 135వ కిలోమీటర్ల వద్ద 15వ ఇంటర్‌ఛేంజ్ గుంటూరు నుంచి ప్రత్తిపాడు వెళ్లేటటువంటి రాష్ట్ర రహదారిని పుల్లడిగుంట వద్ద ఔటర్ రింగ్ రోడ్డు దాటుతుంది.

**ఇంటర్‌ఛేంజ్16:** అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో 140వ కిలోమీటర్ల వద్ద 16వ ఇంటర్‌ఛేంజ్ అనేది కోల్‌కతాచెన్నై హైవేని గుంటూరు శివారు లింగాయపాలెం సమీపంలో అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో క్రాస్ చేస్తుండటం గమనార్హం. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో 149వ కిలోమీటర్ల వద్ద 17వ ఇంటర్‌ఛేంజ్ ప్రధానంగా అనంతపురంగుంటూరు హైవే, కొండమోడు నుంచి పేరేచెర్ల హైవేలను మేడికొండూరు సమీపంలో అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో దాటుతుంది.అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో 170 171 కిలోమీటర్ల మధ్య 18వ ఇంటర్‌ఛేంజ్ అనేది పెదకూరపాడు నుంచి అమరావతి వెళ్లేటటువంటి రాష్ట్ర రహదారిని బలుసుపాడు వద్ద ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు వద్ద క్రాస్ చేస్తుంది. కోల్‌కతాచెన్నై హైవేలో కాజ వద్ద 19వ ఇంటర్‌ఛేంజ్ అనేది ఔటర్ రింగ్ రోడ్డులో తెనాలివైపు నుంచి వచ్చేటటువంటి స్పర్‌రోడ్ కాజ వద్ద కోల్‌కతా చెన్నై హైవేలో కలుస్తుంది. ఈ పాయింట్ వద్ద 19వ ఇంటర్‌ఛేంజ్ ను నిర్మించనున్నారు.

ఈ నూతనంగా నిర్మించేటటువంటి 19 ఇంటర్‌ఛేంజ్ జంక్షన్ల వద్ద మాత్రమే ఇందుకు అవకాశం ఉంటుంది. ప్రధానంగా ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, గుంటూరు, పల్నాడు జిల్లాల పరిధిలో 190 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్ ఉంటుంది. అది ఎన్ని జాతీయ, రాష్ట్ర రహదారులను అధిగమిస్తుందో ఆ ప్రాంతాల్లో ఇంటర్ ఛేంజ్‌లు నిర్మించేలా అధికారులు ప్రతిపాదించారు. అది కోల్‌కతా చెన్నై హైవేని, మచిలీపట్నంవిజయవాడహైదరాబాద్ హైవేని రెండేసి చోట్ల క్రాస్‌చేస్తుంది. ముందుగా 17 ఇంటర్‌ఛేంజ్ లనే జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ప్రతిపాదించింది. అంతే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కోరడంతో మరో రెండింటిని పెంచారు. ప్రస్తుతం ఔటర్ రింగ్ రోడ్ డీపీఆర్ కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ పరిశీలనలో ఉంది. మరో రెండు మూడు నెలల వ్యవధిలో దీనికి కేంద్రం ఆమోదం తెలిపే అవకాశం ఉంది.

# అభివృద్ధి నిరంతర ప్రక్రియ: సిఎం చంద్రబాబు

## మావిగన్ ప్రకటనలకు ప్రజలే సమాధానం చెబుతారు

**విజయవాడ,ఏప్రిల్ 11,ప్రభాతవార్తప్రతినిధి:** జగన్ మావిగన్ విమర్శలకు అమరావతి అభివృద్ధే సమాధానం ఇస్తుందని సీఎం చంద్రబాబు తెలిపారు. పిచ్చిపట్టినట్లు చేసే మావిగన్ ప్రకటనలకు ప్రజలే సమాధానం చెబుతారని అన్నారు. తెలంగాణ మొత్తం ఆదాయంలో 70శాతం హైదరాబాద్ నుంచి వస్తోందని, తలసరి ఆదాయంలో తెలంగాణ తొలి స్థానంలో ఉందంటే హైదరాబాదే కారణమన్నారు. రాజధాని అమరావతి స్వయం ఆర్థికాభివృద్ధి ప్రాజెక్టు అని ఇక అభివృద్ధికి ముగింపు అనేది ఉండదని సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌కు ఓఆర్ఆర్, ఎయిర్‌పోర్ట్, ఐటీలు ఆదాయాన్ని పెంచాయని, సైబరాబాద్ వల్ల హైదరాబాద్ అభివృద్ధి చెందుతూనే ఉందన్నారు. హైదరాబాద్, బెంగళూరు నగరాలు నిరంతరం విస్తరిస్తూనే ఉన్నాయని గుర్తుచేశారు. ఔటర్ రింగ్ రోడ్డు, ఎయిర్ పోర్ట్, ఐటీ, నాలెడ్జ్ ఎకానమీ అన్నీ హైదరాబాద్ ఆదాయాన్ని అమాంతం పెంచాయన్నారు. తెలంగాణ రాష్ట్ర మొత్తం ఆదాయంలో 70 శాతం కేవలం హైదరాబాద్ నుంచే వస్తోందని తెలిపారు. తలసరి ఆదాయంలో తెలంగాణ దేశంలోనే తొలి స్థానంలో ఉందంటే, దానికి కారణం హైదరాబాద్ నగరమేనని స్పష్టం చేశారు. సైబరాబాద్ వల్ల హైదరాబాద్ నేటికీ అభివృద్ధి చెందుతూనే ఉందన్నారు. రాజధాని అమరావతి కూడా అచ్చం ఇదే హైదరాబాద్ తరహాలో అభివృద్ధి చెందుతుందని సీఎం విశ్వాసం వ్యక్తం చేశారు. అమరావతి కూడా ఇదే తరహాలో అభివృద్ధి చెందుతుందని, అభివృద్ధి ఒక్కరోజుతో ఆగదు, అది నిరంతర ప్రక్రియ అని సీఎం పేర్కొన్నారు. అమరావతి భవిష్యత్తుపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన విజన్‌ను వివరించారు. రాజధాని అమరావతి అనేది ఒక స్వయం ఆర్థికాభివృద్ధి (సెల్ఫ్ ఫైనాన్స్) ప్రాజెక్టు అని ఆయన స్పష్టం చేశారు. ఇక్కడ ప్రభుత్వానికి ఏకంగా 5 వేల ఎకరాల ల్యాండ్ బ్యాంక్ ఉందన్నారు. ప్రస్తుత మార్కెట్ రేట్ల ప్రకారం ఎకరం రూ. 10 కోట్లు విలువ వేసుకున్నా, ఆ భూమి మొత్తం విలువ రూ. 50 వేల కోట్లు అవుతుందని లెక్కలు చెప్పారు. భవిష్యత్తులో ఎకరం రూ. 20 కోట్లకు చేరితే, ఆ భూమి విలువ ఏకంగా లక్ష కోట్లకు చేరుతుందని వివరించారు. అమరావతి గురించి, ఇటువంటి వాస్తవాలు తెలియని వారు చేసే విమర్శలను అస్సలు పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. తెలియకుండా మాట్లాడుతున్నారని అన్నారు. "విధ్వంసం చేసే వ్యక్తులు స్వేచ్ఛగా తిరిగితే రాష్ట్రంలోని మహిళలకు భద్రత ఎలా ఉంటుంది? అలాంటి వారిని అరెస్టు చేయడానికి నాకు నిమిషం పట్టదు, కానీ చట్టం తన పని తాను చేసుకుపోతుంది" అని హెచ్చరించారు. రాష్ట్ర పునర్నిర్మాణ ప్రక్రియ మొదలైందని, విధ్వంసకర శక్తులను ఐక్యంగా ఓడించాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.

# వికసించని 'శాంతి'

>> తొలిరోజు నాలుగు గంటలపాటు జరిగిన చర్చల్లో ఇరాన్ తన ప్రధాన డిమాండ్ స్తంభించిన ఆస్తులు, నిధులు విడుదలచేయాలని, హార్ముజ్ మాదేనని చెపుతూ లెబనాన్ దాడులు నిలిపివేయాలని డిమాండ్లుపెట్టింది. పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో అమెరికాఇరాన్ దేశాల మధ్య జరుగుతున్న చర్చల్లో ట్విస్ట్‌ల మీద ట్విస్ట్‌లు చోటు చేసుకుంటున్నాయి. అమెరికా ముందు మరోసారి కొత్త షరతులు ముందు పెట్టింది ఇరాన్. ముఖ్యంగా నాలుగు షరతులపై రాజీ లేదని ఇరాన్ ప్రతినిధి బృందం స్పష్టం చేసింది. కాల్పుల విరమణతో పాటు తాజా షరతులు కూడా ముఖ్యమే అని వెల్లడించింది. ఇక అమెరికా, ఇరాన్ ప్రతినిధి బృందాలకు విందు ఏర్పాటు చేశారు పాక్ ప్రధాని షాబాజ్ షరీఫ్. చర్చలు సానుకూలంగా జరుగుతున్నాయని, ఆశాజనకమైన ఫలితాలు వస్తాయని పాక్‌ప్రధాని వెల్లడించారు. అయితే ఇరాన్‌పెట్టిన కొత్తషరతులతో మళ్లీ చర్చలకు బ్రేక్‌పడింది. హార్ముజ్ జలసంధిపై తమ సార్వభౌమత్వాన్ని అంగీకరించాలని ఇరాన్ డిమాండ్ చేసింది. ఫ్రీజ్ చేసిన ఆస్తులను విడుదల చేయాలని కోరింది. ఓవైపు చర్చలు జరుగుతున్న సమయంలో హార్ముజ్ జలసంధి దగ్గర అమెరికా నౌకలు రావడంపై ఇరాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇరాన్ అభ్యంతరం తరువాత అమెరికా నౌకలు వెళ్లిపోయాయి. ఖతార్‌తో సహా వివిధ దేశాల్లో 11 లక్షల కోట్ల ఇరాన్ నిధులను ఫ్రీజ్ చేశారు. స్తంభింపచేసిన నిధులన్నీ విడుదలచేయాలని ఇరాన్ డిమాండ్‌చేసింది. తమ డిమాండ్లపై వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ఇరాన్ స్పష్టం చేసింది. తమ ఖాతాలను డీఫ్రీజ్ చేయాలన్నది ప్రధాన డిమాండ్ అని ఇరాన్ ప్రతినిధి బృందం చెబుతోంది. లెబనాన్‌తో సహా పశ్చిమాసియాలో కాల్పుల విరమణ అమలు చేయాలని ఇరాన్ డిమాండ్ చేసింది. యుద్ధ నష్టపరిహారం చెల్లించాలని కోరింది. అయితే ఇరాన్ డిమాండ్లకు అంగీకరించే ప్రసక్తే లేదని వైట్‌హౌస్ తేల్చిచెప్పింది. మా దగ్గర అందరికంటే ఎక్కువ ముడిచమురు, గ్యాస్ ఉందని, అన్ని దేశాల నుంచి నౌకలు తమ వైపు వస్తున్నాయని అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ అన్నారు.

ఇరాన్ విఫలదేశమని మండిపడ్డారు. తొలుత ఇరాన్ ప్రతినిధి బృందంతో భేటీ అయ్యారు పాక్ ప్రధాని షాబాజ్ షరీఫ్ . తరువాత అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నేతృత్వం లోని ప్రతినిధి బృందంతో పాక్ ప్రధాని సమావేశమయ్యారు. ఇరాన్ ప్రతిపాదనలను అమెరికా ప్రతినిధి బృందానికి ఇచ్చారు షాబాజ్ షరీఫ్. తరువాత త్రైపాక్షిక చర్చలు జరిగాయి. ఈ చర్చలు మరో రెండు రోజుల పాటు కొనసాగే అవకాశం ఉంది. అమెరికా ప్రతినిధి బృందానికి ఆ దేశ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నేతృత్వం వహిస్తున్నారు. ఇరాన్ ప్రతినిధి బృందానికి ఆ దేశ మొహమ్మద్ బాఘర్ ఘాలిబఫ్ నేతృత్వం వహిస్తున్నారు. 15 పాయింట్ల అజెండాతో ముందుకొచ్చింది అమెరికా. అంతకు మించిన పాయింట్లతో ఇరాన్ చర్చలకు రెడీ అయ్యింది.అణ్వాయుధాలు విడనాడాలి, జలసంధిని తెరవాలంటోంది అమెరికా. తమ దేశంపై ఆర్థిక ఆంక్షలు ఎత్తేయాలని, హార్ముజ్ జలసంధిపై సార్వభౌమాధికారం కావాలంటోంది ఇరాన్. మిడిల్ ఈస్ట్ నుంచి అమెరికా బలగాలు వెనుదిరగాలని ఇరాన్ డిమాండ్ చేస్తోంది. ప్రాక్సీ గ్రూపులను ఇరాన్ విడనాడాలంటూ అమెరికా కండిషన్ పెట్టింది. అమెరికా హార్ముజ్ జలసంధిని తెరవాలి అంటుంటే జలసంధిపై ఇరాన్‌సార్వభౌమాధికారం తమకే ఉండాలంటున్నది. మరో రెండురోజులపాటు చర్చలుకొనసాగే అవకాశం ఉంది.

# ఇండో పసిఫిక్ దేశాల్లో బ్రహ్మోస్‌కు పెరుగుతున్న ఆసక్తి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** ఇండోపసిఫిక్ ప్రాంతంలో మారుతున్న భౌగోళిక, రాజకీయ సమీకరణాల నేపథ్యంలో భారత్ ప్రాధాన్యత అంతకంతకూ పెరుగుతోంది. ముఖ్యంగా, దక్షిణ చైనా సముద్రంలో చైనా దూకుడును ఎదుర్కొనేందుకు ఆగ్నేయాసియా దేశాలు భారత్ వైపు ఆశగా చూస్తున్నాయి. ఇందులో భాగంగా, భారత్‌రష్యా సంయుక్తంగా అభివృద్ధి చేసిన బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణిని కొనుగోలుచ కోసం ఎక్కువ ఆసక్తిచూపుతున్నాయి. ఫిలిప్పీన్స్ తర్వాత తాజాగా ఇండోనేషియా కూడా బ్రహ్మోస్ క్షిపణుల కొనుగోలుకు నిర్ణయం తీసుకోవడమే దీనికి నిదర్శనం. బ్రహ్మోస్ క్షిపణికి ఆగ్నేయాసియా కీలక మార్కెట్‌గా పరిగణిస్తోంది. శబ్దం కంటే వేగంగా ప్రయాణించే ఈ క్షిపణి, తన కచ్చితత్వంతో లక్ష్యాలను ఛేదించగలదు.

# రాజధాని పేరుతో దోపిడీ: సజ్జల

**విజయవాడ, ఏప్రిల్ 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని పేరుతో జరుగుతున్న దోపిడీకి అంతే లేదని వైసిపి రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. వైసిపి కార్యకర్తల కార్యశాలల్లో ఆయన మాట్లాడుతూ లక్షల కోట్ల అవినీతికి రంగం సిద్దం అయింది. చంద్రబాబు రాజధానిలో ఐదెకరాలకు పైగా స్థలంలో ఇల్లు కట్టుకుంటూ, చుట్టూ రేడియల్ రోడ్లు ఉండేలా కట్టుకుని జగన్ ఇంటిని మాత్రం తాడేపల్లి ప్యాలెస్‌అంటాడు. ఇదీ అతనినైజం. అమరావతి పేరుతో ప్రతిచోటా దొరికినంత దోచుకుంటున్నారు. ఈ అవినీతిని ఆధారాలతో నిరూపించడానికి ఆర్టీఐ విభాగం చొరవగా పని చేయాలి. టీడీపీ లో దోచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. ప్రతిపక్షాన్ని అక్రమ కేసులతో వేధిస్తూ రకరకాలుగా ఇబ్బందులు పెడుతున్నా మన నాయకులు, కార్యకర్తలు ఒక కుటుంబంలా తిప్పికొడుతూ పని చేస్తున్నాం. వైయస్సార్‌సీపీలో కమిటీల ఏర్పాటు పూర్తయ్యే సరికి 18 లక్షల మంది క్షేత్రస్థాయి నాయకత్వంతో కూడిన సుశిక్షితులైన సైన్యం సిద్ధంగా ఉంటుంది. కాబట్టి పార్టీ అనుబంధ విభాగాలను సమన్వయం చేసుకుంటూ మీరంతా ముందుకెళ్ళాలి. ఏ ప్రభుత్వ విభాగంలో అవినీతి జరిగినా మీరు చొరవగా ఆధారాలు సేకరించి మీడియా ముందుంచి బట్టబయలు చేయాలి. ఒక ఉద్యమంలా ప్రత్యర్థుల అవినీతిని మీరు ఎండగట్టేలా సిద్ధమవ్వాలి. ఎంఎల్‌సీ లేళ్ళ అప్పిరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యనమలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోన్

**విజయవాడ,ఏప్రిల్ 11ప్రభాతవార్తప్రతినిధి:**టీడీపీ నేత యనమల రామకృష్ణుడుకి ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోనే చేసి ఆరోగ్య పరిస్థితిని సీఎం అడిగి తెలుసుకున్నారు. యనమల త్వరగా కోలు కోవాలని ఆకాంక్షి ంచారు. ఇటీవల గుండెకు స్టంట్ వేయడంతో యనమల విశ్రాంతి తీసుకుంటున్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల ఫ్రీ వైద్యం

>> ఆసుపత్రుల యాజమాన్యాలు, ప్రభుత్వాసుపత్రుల సూపరింటెండెంట్లు, జిల్లా సమన్వయకర్తలు, జిల్లా కలెక్టర్లు, ఇతర అధికారులకు ఆదేశాలు పంపినట్లు వివరించారు. బీమా సదుపాయం కింద క్లైమ్ చేసిన వారికి మినహా మిగిలిన వారికి జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలోని పిఎఫ్ ఎంఎస్ ( పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్మెంట్ సిస్టం)ద్వారా ఆర్. బి.ఐ నిబంధనలకు అనుగుణంగా ఆసుపత్రులకు చెల్లింపులు జరుగుతాయి. వైద్య ఆరోగ్య శాఖతో పాటు పోలీసు, రోడ్డు రవాణా శాఖలు ఈ పథకం అమల్లో భాగస్వాములుగా ఉన్నాయి.

**ప్రధానమంత్రి కి కృతజ్ఞతలు**

ప్రధాన మంత్రి మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజారోగ్యపై ప్రత్యేక దృష్టి పెట్టిందని మంత్రి శ్రీ సత్యకుమార్ చెప్పారు. 70 ఏళ్లు దాటిన వృద్ధులు అందరికి ఉచిత వైద్య ( పీఎం వయో వందన పథకం) సదుపాయాన్ని ప్రధానమంత్రి అమల్లోకి తెచ్చారన్నారు. పీఎం రాహత్ పథ్నక అమలువల్ల విలువైన ప్రాణాలకు భరోసా లభించిందని చెప్పారు. మరోపక్క ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు చొరవతో ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.

**నెలకు ప్రమాదాల చికిత్స వ్యయం రూ.27 కోట్లు :** ట్రస్టు తరపున అన్ని రకాల ప్రమాదాల కింద చికిత్స పొందే వారికి ప్రతినెలా స సగటున రూ. 27 కోట్ల వరకు వ్యయమవుతోంది. ఇందులో 70 శాతం వరకు రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన కేసులు ఉంటున్నాయి. ఎక్కడైనా... ఎవరికైనా...ఇప్పటివరకు రోడ్డు ప్రమాద క్షతగాత్రుల్లో డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్టు కింద అర్హత కలిగిన వారికి అనుబంధ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందుతోంది. బీమా సౌకర్యం కలిగిన వారు సదరు సంస్థల నియమ నిబంధనల అనుసరించి ఉచితంగా వైద్య సేవలు పొందుతున్నారు. ఈ రెండు సౌకర్యాలు లేనివారు నగదు చెల్లించి వైద్య సేవలు పొందుతున్నారు. ఆర్థిక పరిస్థితులు అనుకూలించని వారు వైద్య సేవలు పొందటంలో అవస్థలు పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ క్షతగాత్రుల ఆర్థిక పరిస్థితులు, స్థానికత, ఇతర నియమ నిబంధనలతో నిమిత్తం లేకుండా పీఎంరాహత్ (రోడ్డు యాక్సిడెంట్ విక్టిమ్ హాస్పిటలైజేషన్ అండ్ అష్యూర్డ్ ట్రీట్మెంట్) పథ్నక అమలుపై ప్రకటన చేశారు. దీనికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడం ప్రారంభించాయి.

# ప్రఖ్యాత గాయని ఆశాభోంస్లేకు తీవ్ర అస్వస్థత



**ముంబయి, ఏప్రిల్ 11:** భారత సినీ సంగీత ప్రపంచంలో తన గాత్రంతో దశాబ్దాల పాటు వెలుగు వెలిగిన లెజెండరీ సింగర్ ఆశా భోస్లే (92) శనివారం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆమెకు గుండెపోటు రావడంతో వెంటనే ముంబైలోని ప్రముఖ బ్రీచ్ క్యాండీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె అక్కడ అత్యవసర వైద్య విభాగం (ఐసియు)లో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ఆసుపత్రి వర్గాల సమాచారం ప్రకారం ఆశా భోంస్లే ప్రముఖ వైద్యుడు ప్రతి సంధానీ పర్యవేక్షణలో చికిత్స పొం దుతున్నారు. ప్రస్తుతం ఆశా భోంస్లే కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో ఉన్నారు. ఈ వార్త తెలియడంతో ఆమె త్వరగా కోలుకోవాలని ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంగీత ప్రియులు, సినీ ప్రముఖులు ప్రార్థిస్తున్నారు. దివంగత గాయని లతా మంగేష్కర్ సోదరిగా సంగీత ప్రపంచంలోకి అడుగుపెట్టిన ఆశా భోస్లే, తనదైన శైలితో సొంత ముద్ర వేసుకున్నారు. 1950వ దశకంలో తన ప్రస్థానాన్ని మొదలుపెట్టిన ఆమె, వేల సంఖ్యలో పాటలు పాడారు. 1952లో సంగ్దిల్ చిత్రంతో గుర్తింపు పొందిన ఆమె, ఆ తర్వాత పరిణీత, బూట్ పాలిష్‌వంటి సినిమాలతో అగ్ర దర్శకుల దృష్టిని ఆకర్షించారు. మహమ్మద్ రఫీతో కలిసి ఆమె పాడిన మాంగ్ కే సాథ్ తుమ్హారా," సాథీ హాత్ బఢానా", ఉడేన్ జబ్ జబ్ జుల్ఫెన్ తేరీ" వంటి పాటలు నేటికీ ఎవర్‌గ్రీన్ హిట్స్. ఆర్.డి. బర్మన్ సంగీత దర్శకత్వంలో ఆశా భోస్లే పాడిన పాటలు ఒక ట్రెండ్ సెట్ చేశాయి. ఆజా ఆజా," పియా తూ అబ్ తో ఆజా," యే మేరా దిల్" వంటి డ్యాన్స్ నంబర్లతో ఆమె అప్పట్లోనే సంచలనం సృష్టించారు. ఆశా భోస్లే కేవలం కమర్షియల్ పాటలకే పరిమితం కాలేదు. గజల్స్ పాడి జాతీయ అవార్డులను సైతం అందుకున్నారు. 90వ దశకంలో రంగీలా చిత్రంతో కుర్రకారును ఉర్రూతలూగించిన ఆమె, ఇటీవలే 91 ఏళ్ల వయసులో దుబాయ్ కచేరీలో తౌబా తౌబా" వంటి ట్రెండింగ్ సాంగ్స్ పాడి జెన్ జీ మనసులు కూడా గెలుచుకున్నారు. సంగీత సామ్రాజ్ఞిగా కీర్తి పొందిన ఆశా భోస్లే మళ్లీ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ఆస్పత్రి నుంచి బయటికి రావాలని ఆమె అభిమానులందరూ కోరుకుంటున్నారు.

## వారం - వర్జ్యం

12-04-2026, ఆదివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, కృష్ణపక్షం, రేవతి కార్తె
దశమి రా.1.13
శ్రవణ మ.3.09
వర్జ్యం : రా.7.17-రా.8.56
దు.సా.4.38-సా.5.28
శుభసమయం : ఉ.9.00-10.00
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం:**మీ మీద ఉన్న గుడ్‌విల్‌ను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేస్తున్న వారిని గుర్తిస్తారు. వారిపై తగుచర్యలను చేపడతారు.

**వృషభం:** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారదశకు చేరుకుంటాయి. కోపాన్ని అదుపులో ఉంచుకోండి.

**మిథునం:**ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. పెట్టుబడుల విషయంలో నిదానం అవసరం.

**కర్కాటకం:**మీకు దక్కిన ఒకానొక అధికార పత్రం ద్వారా పరోక్షంగా లాభపడతారు. శ్రమకు తగిన ఫలితం వుంటుంది.

**సింహం:**కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. మీ ఆలోచనలు మెరుగ్గా, చురుగ్గా వుంటాయి.వాహన సౌఖ్యం.

**కన్య :**వ్యాపారాభివృద్ధికి కొన్ని కొత్త వ్యూహాలు అమలుచేస్తారు. సానుకూల ఫలితాలు సాధిస్తారు. వస్త్రలాభం కలదు.

**తుల :**వృత్తిలో ఓర్పు అవసరమవుతుంది. శుభకార్యాలకు సంబంధించిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి.

**వృశ్చికం:** స్థిరాస్తుల వృద్ధికి కృషిచేస్తారు. కేవలం అదృష్టాన్నే కాక, కష్టాన్ని కూడా నమ్ముకోవడం వలన లాభపడతారు.

**ధనుస్సు:** వీసా, పాస్‌పోర్ట్ వంటి అంశాలు సానుకుల ఫలితాలనిస్తాయి. సోదరుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు.

**మకరం:**పుకార్లను నమ్మడంవలన కొంత ఆందోళనకు లోనుకావడం జరుగవచ్చు. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**కుంభం:** ప్రజా సంబంధాలు పెంచుకుంటారు. అధికారస్థానంలో ఉన్నవారికి మీకు అత్యంత సన్నిహితం అవుతారు.

**మీనం:** అనుకోని అతిథులను కలిసి ఆనందంగా గడుపుతారు. ముఖ్యమైన వ్యవహారంలో విజయం సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# బిఎండబ్ల్యు కారుపై భారీ ట్యాంకర్ బోల్తా

>> ప్రమాద సమయంలో కారులో శ్రీనివాసరావు ఒక్కరే ఉన్నారని, ఆయనే డ్రైవ్ చేస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు. ఈ ప్రమాదంతో విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. శనివారం కావడంతో రహదారిపై వాహనాల రద్దీ అధికంగా ఉంది.వాహనాలు ప్రస్తుతం ఒకవైపు మాత్రమే నడుస్తున్నాయి.

# కీచక పోలీసుపై సస్పెన్షన్ వేటు

>> వీడియోలు తీసి బెదిరింపులకు దిగుతున్న ఓ ఏఎస్ఐ బాగోతం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ప్రేమజంటల వీడియోలను రహస్యంగా తీసి వాటిని చూపించి బెదిరిస్తూ.. డబ్బులు వసూలు చేస్తున్నారని మాచర్ల ఏఎస్ఐపై శ్రీనివాసరావు పై ఆరోపణలు వచ్చాయి.దీనికి సంబంధించిన వీడియోలు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. ఏఎస్ఐ పై ఆరోపణలు రావడంతో పోలీస్ ఉన్నతాధికారులు విచారణ జరిపించారు.ఈ విచారణలో ఆరోపణలు నిజమని తేలటంతో ఏఎస్ఐ శ్రీనివాసరావును సస్పెండ్ చేస్తూ గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. జమ్మలమడుగు ప్రాంతానికి చెందిన ఓ ఆటోడ్రైవర్ సహాయంతో ఏఎస్ఐ ఈ దందాకు తెరలేపినట్లు సమాచారం. ఆటో డ్రైవర్ సాయంతో రహస్యంగా జంటల వీడియోలు తీయిస్తూ ఆ తర్వాత ఆ వీడియోలను వారికి చూపించి బెదిరిస్తున్నట్లు చెబుతున్నారు.

**ఎపి మహిళా కమిషన్ సీరియస్:** మాచర్ల ఏఎస్ఐ వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ సీరియస్ అయ్యింది. మహిళల భద్రతకు ముప్పు వాటిల్లే ఇటువంటి ఘటనలను సహించేది లేదని ఏపీ మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ రాయపాటి శైలజ స్పష్టం చేశారు. మహిళలపై జరుగుతున్న ఈ తరహా వేధింపులు సమాజానికి తీవ్ర నష్టం కలిగిస్తాయని రాయపాటి శైలజ ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి పోలీసుల పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మాచర్ల ఏఎస్ఐ పై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ చేయాలని పల్నాడు జిల్లా ఎస్పీని ఏపీ మహిళా కమిషన్ ఆదేశించింది. మహిళల భద్రత విషయంలో రాజీలేదని ఈ సందర్భంగా మహిళా కమీషన్ చైర్మన్ పేర్కొన్నారు.మరో వైపు ఏ ఎస్ ఐ శ్రీనివాసరావును సస్పెండ్ చేయడం తోపాటు అతని పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పలు మహిళా సంఘాలు కోరుతున్నాయి.

# సామాజిక సమానత్వం పూలే చూపిన మార్గం

>> ఆదేశాల మేరకు రాష్ట్రంలో పూలే జయంతిని రాష్ట్ర పండుగగా ఘనంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. బీసీల అభ్యున్నతికి, రిజర్వేషన్ల అమలుకు స్వర్గీయ నందమూరి తారకరామారావు చేసిన కృషిని ఆమె స్మరించుకున్నారు. పూలే ఆశయాలకు అనుగుణంగా బీసీ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసిన ఘనత ఆయనదేనన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక కుటుంబం - ఒక పారిశ్రామికవేత్త అనే సంకల్పంతో బీసీల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. మహిళా సాధికారత, పూలే దంపతుల ప్రేరణ మహిళా విద్యకు పూలే దంపతులు నాంది పలికారని, వారి ఆశయాల వల్లే నేడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వంటి మహిళలు కీలక పదవుల్లో ఎదుగుతున్నారని పేర్కొన్నారు. బీసీ రక్షణ చట్టం, ప్రభుత్వ కట్టుబాటు బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం అవసరాన్ని నారా లోకేష్ ముందుకు తెచ్చారని, ప్రజా పాదయాత్రలో బీసీల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారని తెలిపారు. ఈ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమం కోసం ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుందని మంత్రి వెల్లడించారు. 6 బాలికల కళాశాలలకు ఇంటర్మీడియట్ అప్‌గ్రేడేషన్ అనుమతి గురుకుల పాఠశాలల శాశ్వత భవనాల నిర్మాణానికి 500 కోట్లు మంజూరు మహాత్మా జ్యోతి బా పూలే స్మృతి వనం ఏర్పాటుకు స్థల పరిశీలన చేశామని, కూటమి ప్రభుత్వాన్ని బీసీల ప్రభుత్వంగా అభివర్ణిస్తూ, బీసీలందరూ ఐక్యంగా ఉండి ప్రభుత్వానికి మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వందల ఏళ్ల క్రితమే కుల వివక్షకు వ్యతిరేకంగా స్వరమెత్తి, విద్య యొక్క ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలియజేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని కొనియాడారు. బీసీల రాజకీయ ఎదుగుదల 1982 లో స్వర్గీయ నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించిన తర్వాతే బీసీలకు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో గౌరవప్రదమైన గుర్తింపు లభించిందని మంత్రి గుర్తు చేశారు. రాష్ట్ర గనులు, భూగర్భ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ దేశంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, ముఖ్యంగా విద్యా మరియు సామాజిక సమానత్వం కోసం పోరాడిన తొలి మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని కొనియాడారు. గత ప్రభుత్వం బీసీల సంక్షేమాన్ని విస్మరించడంతో పాటు, అక్రమ కేసులు నమోదు చేసి వేధింపులకు గురి చేసిందన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ దేశంలోని అన్ని భాషల పత్రికలలో మహాత్మా జ్యోతిబా పూలే గురించి వ్యాసాలు ప్రచురితమ అయ్యాయన్నారు. 127వ రాజ్యాంగ సవరణ ద్వారా రాష్ట్రాలకు బీసీలను గుర్తించే అధికారాన్ని కల్పించడాన్ని మంత్రి స్వాగతించారు. ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌లో బీసీ సాధికారత కోసం 56,000 కోట్లను కేటాయించడం ప్రభుత్వ కట్టుబాటుకు నిదర్శనమన్నారు. స్థానిక శాసనసభ్యులు బోండా ఉమా మహేశ్వరరావు శాసనసభ్యులు వర్ల కుమార రాజా మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలను కూటమి ప్రభుత్వం కార్యరూపంలోకి తీసుకువస్తోందన్నారు. ముందుగా మహాత్మా జ్యోతి బా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి మంత్రులు ఘన నివాళులు అర్పించారు. సామాజిక సేవా రంగంలో విశేష కృషి చేసిన 11 మంది ప్రతిభావంతులకు మహాత్మా పూలే రాష్ట్ర స్థాయి పురస్కారాలు అందజేయడం జరిగింది. బీసీ కార్పొరేషన్ చైర్మన్లను మంత్రి సవిత సత్కరించారు. ఈ కార్యక్రమానికి గౌడ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి, రెడ్డి రత్న కుమారి, సత్యనారాయణ, కలెక్టర్ డా. జి.లక్ష్మీ ృశ తదితరులు హాజరయ్యారు.

అమరావతి నిర్మాణానికి భారీగా నిధులు అవసరం ఉంది. లక్ష కోట్ల రూపాయలు అవసరమవుతాయని అంచనా. రాజధాని నిర్మాణానికి ప్రజల సొమ్ము రూపాయి కూడా వెచ్చించమని ప్రభుత్వం చెబుతుంది.. ఇది రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఒత్తిడి పెంచే అవకాశాలున్నాయి. అక్కడ భూములు అమ్మివ్యయం చేస్తారనే కథనాలు ఉన్నాయి. అలాగే కేంద్రం నుంచి రాజధాని నిర్మాణానికి సరైన సహకారం విషయంలో భోళాగానే ఉందని చెప్పాలి, ప్రపంచబ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకుల ద్వారా రూ. వేలకోట్లు రుణ సహకారం అందించే దిశలో కార్యచరణ చేపట్టింది. కేంద్ర ఆర్థిక ప్రణాళికలో నిధుల కేటాయింపు సంతృప్త స్థాయిలోనే కేటాయించింది. ఇక కృష్ణా నది ఒడ్డున అమరావతి నిర్మాణం వల్ల వరద ముంపు, పర్యావరణ సమతుల్యత దెబ్బతినే అవకాశం ఉందనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. అయితే రిజర్వాయర్లు, ఇతరత్రా నిర్మాణాలతో అమరావతిని వరద ముంపు లేని నగరంగా తీర్చిదిద్దుతామని ప్రభుత్వం చెప్తోంది. ఆ దిశలో చర్యలు చేపట్టింది. నగరం నిర్మాణ పనులు వేగవంతం చేసే దిశలో ఇప్పుడు ప్రభుత్వం ముందుకు వడి, వడిఅడుగులు వేస్తోంది. రాజధాని మహా అద్భుత నగరంగా, అజరామరంగా నిలిపేందుకు ప్రభుత్వం భారీగా పెట్టుబడులను రాబడుతుంది. మరో పక్క ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దుతుంది. అమరావతిని నవనగరాల మణిహారం మారుస్తానంటుంది కూటమి ప్రభుత్వం. ఈ క్రమంలో ఆధునీక సాంకేతిక రంగంలో అపూర్వ ఆవిష్కరణగా పేర్కొనే క్వాంటం కంప్యూటస్ వ్యాలీ అమరావతి సాక్షాత్కరించబోతుంది. ప్రధాన ఆర్థిక సంస్థలకు చిరునామా అవతరించనున్నది. స్వర్ణాంధ్ర-27, పేదరికనిర్మూలన పీ-4 పథకాలను అమలు చేస్తూనే. పీపీపీ విధానంలో అమరావతిని ప్రజాభాగస్వామ్యంతో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్ళామని సీఎం చంద్రబాబు అంటున్నారు.

# ఇక రాజధానిగా అమరావతి

**విజయకుమార్ ఘంటా**

దేశవ్యాప్తంగా తెలుగు ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్న అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అధికారికంగా కేంద్రం ప్రకటించింది. అమరావతికి చట్టబద్ధత కల్పించింది. ఈమేరకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం తర్వాత కేంద్ర న్యాయశాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. 2024 జూన్ 2నుంచి ఏపీ రాజధానిగా అమరావతిని నోటిఫై చేసినట్లు గెజిట్లో పేర్కొంది. ఏపీ అసెంబ్లీ మార్చి 28వ తేదీ చేసిన తీర్మానం మేరకు కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 5(2)ని సవరించి అమరావతిని ఏపీ రాజధానిగా గుర్తించింది. దానిపై ఈ నెల 1, 2 తేదీల్లో పార్లమెంటు ఉభయసభల్లో జరిగిన చర్చల్లో 35 మంది సభ్యులు సుమారు 260 నిమిషాలు చర్చించి మూజువాణీ ఓటు ద్వారా ఆమోదముద్ర వేశారు. పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించిన బిల్లును కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి ఆమోదముద్ర కోసం పంపింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 111 కింద తన అధికారాలను అనుసరించి రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. ఆంధ్రుల కలల రాజధాని అమరావతికి రాజముద్ర పడింది. సమున్నత శిఖరాల దిశగా వెళ్లేందుకు నాందిపడింది. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి చట్టపరమైన గుర్తింపు పొందింది. 2024 జూన్ 2 నుంచి అమరావతికి రాష్ట్ర రాజధాని హోదా దక్కింది. ఇందుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం2014ని సవరిస్తూ కేంద్ర హోంశాఖ ప్రవేశపెట్టిన బిల్లును పార్లమెంటు ఉభయసభలు ఈ నెల 1, 2 తేదీల్లో ఆమోదించాయి. దీనిపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సంతకం చేశారు. ఆ వెంటనే గెజిట్ విడుదలైంది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ సవరణ చట్టం2026గా దానికి చట్ట రూపం ఇచ్చారు. అమరావతిని రాష్ట్ర రాజధానిగా ప్రకటించాలని కోరుతూ రాష్ట్ర శాసనసభ మార్చి 28న ప్రత్యేకంగా సమావేశమై తీర్మానం చేసింది. దాన్ని కేంద్రానికి పంపింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 5(2)ని సవరించి, 2024 జూన్ 2 నుంచి అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాజధానిగా గుర్తింపునిస్తూ సవరణ బిల్లులో చేర్చింది. దానిపై ఈనెల ఒకటిన లోక్‌సభలో చర్చ జరిగింది. వైఎస్సార్సీపీ మినహా చర్చలో పాల్గొన్న పార్టీలన్నీ బిల్లుకు మద్దతు పలికాయి. అనంతరం మూజువాణి ఓటుతో బిల్లును దిగువసభ ఆమోదించింది. ఆ తర్వాత 2వ తేదీన రాజ్యసభలో బిల్లుపై చర్చించారు. ఇక్కడ కూడా వైఎస్సార్సీపీ మినహా చర్చలో పాల్గొన్న మిగిలిన పార్టీలన్నీ అమరావతికి మద్దతుగా నిలిచాయి. ఎగువసభ మూజువాణి ఓటుతో



ఆమోద ముద్ర వేసింది. పార్లమెంటు ఆమోదించిన ఆ బిల్లును కేంద్ర న్యాయశాఖ రాష్ట్రపతి ఆమోదముద్ర కోసం పంపింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 111 కింద దఖలుపడిన అధికారాలను అనుసరించి ఆమె వెంటనే దానిపై సంతకంచేశారు. అనంతరం అమరావతి బిల్లు చట్టరూపం సంతరించుకున్నట్లు ప్రకటిస్తూ న్యాయశాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. అమరావతి కిందికి సీఆర్‌డీ ఏ చట్టంకింద నోటిఫై చేసినప్రాంతాలన్నీ వస్తాయని చట్టంలో స్పష్టం చేశారు. ఈ అంశంపై భవిష్యత్తులో ఎలాంటి వివాదమూ తలెత్తకుండా తాజా చట్ట సవరణలో వివరణ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ చట్టం2014 కింద నోటిఫై చేసిన రాజధాని ప్రాంతాలన్నీ కలిపి అమరావతి కిందికి వస్తాయని ఇందులో పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇందులో ఏ మార్పులు చేర్పులు చేయాలన్నా పార్లమెంటు మాత్రమే చేయాల్సి ఉంటుంది. శాసనసభ చేసే సవరణలకు చట్టబద్ధమైన విలువ ఉండదు. ఈ పరిణామం తెలుగు ప్రజలు తమ ఆత్మగౌరవ ప్రతీకగా అభివర్ణిస్తే, అమరావతే రాజధానిగా ఉండాలనే నినాదంతో మూడేళ్ళు సుదీర్ఘ ఉద్యమం చేసిన ఆ ప్రాంత మహిళలు హర్షాతిరేకాలు వ్యక్తం చేసారు. వినూత్న ప్రయోగాలకు వేదిక అమరావతిని నిలిపి 2047 నాటికి అమరావతిని విశ్వ నగరాల్లో ఒక్కటిగా నిలపాలన్న కూటమి ప్రభుత్వ ఆకాంక్షకు అమరావతి శాశ్వత రాజధాని కావడం ఏ స్థిరమైన, దృఢ సంకల్పంగా నిలిచింది. అమరావతి అంటే హరితనగరం, సాంకేతిక రాజధానిగా, నూతన విజ్ఞానగని, పర్యాటక ప్రదేశంగా నిలపాలన్న సీఎం చంద్రబాబు స్వప్నాలు కార్యరూపం దాలుస్తున్నాయి. అందుకే ఆయన అమరావతి చట్టబద్ధత మాట వినగానే ఆయన భావోద్వేగానికి లోనయ్యారు. అమరావతి రైతులతో సతీసమేతంగా పండుగ చేసుకున్నారు. ప్రధాని నరేంద్రమోడీ ఈ నగరానికి రెండు పర్యాయాలు నిర్మాణపనులు ప్రారంభించిన చారిత్రక శిలఫలకం సమీపంలో మోకరిల్లి నమస్కరించారు. అమరావతి ఏపీ రాజధానిగా శాసనం ద్వారా ఏర్పడం పట్ల ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంతోషాన్ని వ్యక్తం చేసారు. అమరావతిలో కృతిమ మేధో నగరాన్ని ఏర్పాటు చేయాలని భావిస్తున్న ఐటి మంత్రి నారా లోకేష్ రాష్ట్రానికి కొత్త వెలుగు వచ్చిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, బిజెపి, జనసేన, సీపీఐ, సీపీఎం పార్టీలు అమరావతికి చట్టబద్ధత లభించడాన్ని స్వాగతించాయి. రాష్ట్రంలో ప్రత్యర్థి పక్షం రాజధానిగా అమరావతిని అంగీకరిస్తునే 'మావిగన్' నగరమంటూ ఓ ప్రతిపాదన తెచ్చింది. అమరావతికి చట్టబద్ధతను కల్పించే బిల్లును ఇటు శాసనసభలో, అటు పార్లమెంటులో ఆ పార్టీ వ్యతిరేకించింది. శాసనసభకు హాజరుగాని ఆపార్టీ అమరావతి బిల్లు ఆమోదాన్ని వ్యతిరేకిస్తూ పార్లమెంటు ఉభయ సభల్లోను వాకౌట్ చేసింది. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత నవ్యాంధ్ర రాజధానిగా అమరావతి ఎంపిక, కృష్ణానది ఒడ్డున 33,000 ఎకరాలకు పైగా రైతుల భూసమీకరణ, అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రణాళికలు, ఆపై రాజకీయ మార్పులతో 3 రాజధానుల ప్రతిపాదనల వివాదాలు, చివరకు 2026లో ఏపీ శాశ్వత రాజధానిగా అమరావతికే కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ విడుదలచేయడంతో సాగిన సుదీర్ఘ ప్రస్థానం అమరావతికి చట్టబద్ధత కల్పించబడటంతో ముగిసింది. అమరావతి మొదటి దశలో భాగంగా 45,000కోట్ల విలువైన పనులు చేపడుతున్నారు. రోడ్లు, ఇళ్లు, ఆసుపత్రులు, విద్యా సంస్థల నిర్మాణం జరుగుతోంది. ఈపనులు నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించి స్థానికవ్యాపారాలకు ఊతమిస్తాయని ఆర్థిక నిపుణుల అంచనా. అమరావతిలో ఐకానిక్ భవనాలతో పాటుగా టూరిజం స్పాట్‌లు అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ఆలోచన. అదే జరిగితే పర్యాటక రంగంతో పాటుగా హోటళ్లు, రెస్టారెంట్లు, రిటైల్ వంటి సేవల రంగం కూడా వృద్ధి చెందుతుంది. అమరావతి పూర్తి అయితే 15లక్షల ఉద్యోగాలను సృష్టిస్తుందని, 35లక్షల మందికి నివాసం కల్పిస్తుందని అంచనా. శాసన సభ, హైకోర్ట్, సెక్రటేరియట్ సహా పలు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. వీటి కారణంగా కార్మికులు, ఇంజనీర్లు, ఆర్కిటెక్ట్‌లకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు దక్కుతాయి. అమరావతిలో ఏర్పాటుచేసే ఫైనాన్స్ సిటీ, ఎలక్ట్రానిక్స్ సిటీల ద్వారా కంపెనీలను ఆకర్షించాలని ప్రభుత్వ ప్రణాళిక. ఇవి ఏర్పాటైతే సాఫ్ట్‌వేర్ డెవలపర్లు, డేటాఅనలిస్ట్‌లు, సైబర్ సెక్యూరిటీ నిపుణులకు డిమాండ్ పెరుగుతుంది. ఇక అమరావతిలో ఇప్పటికే ఎస్ఆర్ఎం, విట్ అమృత యూనివర్సిటీ వంటి విశ్వవిద్యాలయాలు ఇప్పటికే కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. బిట్స్, ఎస్ఎల్ఆర్ఐ పర్డ్యూ వంటిసంస్థలు కూడా రానున్నాయి. వీటి ద్వారా మరిన్ని ఉద్యోగాలు లభించే అవకాశం ఉంది. అమరావతి చారిత్రకంగా బౌద్ధ కేంద్రంగా, శాతవాహన రాజధానిగా ప్రసిద్ధి చెందింది. ఇది సాంస్కృతిక గుర్తింపును ఇవ్వటమే కాకుండా పర్యాటక అభివృద్ధికి ఈ చారిత్రక నేపథ్యం ఉపయోగపడుతుంది. అమరావతి రాజధాని నిర్మాణంతో అనేక ప్రయోజనాలున్నప్పటికీ కొన్నిసవాళ్లు ప్రభుత్వం ముందు ఉన్నాయి. రాజధాని నిర్మాణానికి వేలఎకరాల భూమిఅవసరం. ఇప్పటికే 33 వేల ఎకరాలను భూసమీకరణ చేశారు. కూటమి మళ్ళీ అధికారంలోకి వచ్చాక మళ్ళీ భూసేకరణ చేసారు. అమరావతిఎయిర్ పోర్టు, అమరావతి ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం, స్పోర్ట్స్ సిటీ వంటి నిర్మాణాల కారణంగా అదనపు భూమి కావాల్సి ఉందన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఇన్నివేల ఎకరాల భూములను ఇచ్చిన రైతులకు పరిహారం, కౌలు చెల్లింపులు, పునరావాసం వంటి విషయాల్లో సవాళ్ల ఎదురయ్యే అవకాశం ఉంది.

# ఈ మార్పు ఏవైపు!

కేరళం

**ఎ.వి.వి ప్రసాద్**

కొన్ని గంటల తరబడి క్యూలలో నిలబడి తమ 'పవిత్ర'మైన ఓటు వేసే ప్రజలే దేశ భవిష్యత్తుకు న్యాయ నిర్ణేతలనుకుంటే.. ఆ ప్రజాస్వామ్య ప్రక్రియ ఈ ఎన్నికల్లో మరింతగా సాఫల్యమైందనే చెప్పాలి. ఐదు అసెంబ్లీలకు జరుగుతున్న ఎన్నికల్లో గత గురువారం తొలి అంకం ముగిసింది. కేరళం, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీలకు ఒకే దఫాలో పోలింగ్ పూర్తయింది. ఇంకా రెండు అసెంబ్లీలు తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌కు ఈ నెలాఖరులోగా ప్రక్రియ పూర్తవుతుంది. ప్రచార సరళి, పార్టీలు కురిపిస్తున్న 'ఉచితాల' వర్షం పక్కన పెడితే, మొదటి అంకంలో అద్భుతంగా కనిపించే అంశం అత్యధికంగా పెరిగిన ఓట్ల శాతం. రాజకీయ పార్టీలే ఆశ్చర్యపోయేంతగా ఈ ఎన్నికల్లో పోలింగ్ శాతాలు పెరగడం ఒక కొత్త మార్పుకు బాటలు వేసినట్లుగా కనిపిస్తోంది. సాధారణంగా 50 నుంచి 65 శాతం మధ్య పోలింగ్ నమోదు కావడం చూస్తూంటాం. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో 70శాతానికి చేరుతాయి. అయితే గత గురువారం (9, ఏప్రిల్) పోలింగ్ జరిగిన మూడు రాష్ట్రాల్లో అత్యధికంగా ఓట్ల శాతాలు నమోదు కావడం గమనించవలసిన విషయం. సాధారణ పోలింగ్ జరిగితే అదే పార్టీ అధికారంలో కొనసాగవచ్చనీ, శాతాలు అధికంగా పెరిగితే ప్రభుత్వాలు మారవచ్చనీ అంటూంటారు. అయితే ప్రతిసారీ అలాగే జరుగుతుందనుకోవడానికి లేదు. ఓటు హక్కు పొందిన యువత గణనీయంగా పెరగడం, వారు అధికంగా ఓటు హక్కు వినియోగించుకోవడంవల్ల కూడా శాతాలుగణనీయంగా పెరిగే అవకాశంఉంటుంది. అంతేకాక పార్టీలు అసాధారణ రీతిలో కురిపించిన 'ఉచిత పథకాల' వెల్లువ కూడా ఓటర్లను పోలింగ్ బూత్‌ల వైపు ఎక్కువగా నడిపిస్తూంటుంది. దక్షి ణాదిన రెండు అసెంబ్లీలకు, ఈశాన్యంలోని అసోంకు పోలింగ్‌జరగగా, కేరళం లో అత్యధికంగా 78శాతం ఓటింగ్ రికార్డు కావ డం ఒక కొత్త మార్పుగా భావించాలి. అంతకు ముందు 2021లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో దాదాపు 74 శాతం ఓట్లు పోల్ కాగా, ఈసారి మరో 4శాతం పెరిగింది. వరుసగా గత నాలు గైదు ఎన్నికలను పరిశీలిస్తే, కేరళంలో ఓటింగ్ శాతం అధికంగా పెరగడమే కనిపిస్తుంది. దానికి ప్రధాన కారణం ఓటరు చైతన్యమే. అక్షరాస్యత అధికంగా ఉండే కేరళలో ఓటరు చైతన్యం కూడా అధికం కావడంతో ఈసారి అది గొప్ప మేజిక్ చేసిందనే చెప్పాలి. 1982 నుంచి ఇంతవరకు 70శాతం పైగా పోలింగ్ నమోదు కావడం ఒక్క కేరళలోనే కనిపిస్తుంది. మిగిలిన రాష్ట్రాల్లో హెచ్చు తగ్గులు ఉండొచ్చు కానీ కేరళలో మాత్రం ప్రతి పర్యాయం పెరుగుతూ ఇప్పుడు 78 శాతానికి చేరింది. 2016లో గరిష్టంగా 77శాతం నమోదు కాగా, పురుషులు, మహిళా ఓట్ల నిష్పత్తి కూడా అదే స్థాయిలో పెరగడం విశేషంగా చెప్పాలి. మహిళా ఓటర్లలో కూడా రాజకీయ చైతన్యం అధికం కావడం, పార్టీల కేడర్ వ్యవస్థ కూడా బలంగా వేళ్లూనుకోవడం అందుకు మరి కొన్ని కారణాలుగా చెప్పవచ్చు.



క్యూలో ఓటర్లు

ప్రపంచంలో తొలి కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడింది (1951)కూడా కేరళలోనే. కమ్యూనిస్టు కురువృద్ధుడు ఇఎంఎస్ నంబూద్రిపాద్ నాయకత్వంలో 1950 దశకంలోనే కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడింది. 1980నుంచి లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్డీఎఫ్), యుడిఎఫ్‌లు ప్రధాన కూటములుగా చెరోసారి ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయి. కానీ 2016నుంచి ట్రెండ్ మారినట్లు కనిపిస్తోంది. పినరై విజయన్ నాయకత్వంలో వరుసగా రెండు సార్లు అధికారంలోకి వచ్చిన ఎల్డీఎఫ్ ఇప్పుడు మూడోసారి రావాలని ఆరాటపడుతోంది. అత్యధిక శాతం పోలింగ్ నమోదు కావడం ఆ ఫ్రంట్‌లో మరిన్ని ఆశలు పెంచుతోంది. కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరి అసెంబ్లీకిమిగిలిన రెండింటి కంటే అధికంగా దాదాపు 90 శాతం ఓట్లు నమోదు కావడం ప్రజాస్వామ్య ప్రక్రియ ఎంతగా వికసించిందో చెబుతోంది. ఇక్కడ కూడా 1980 తర్వాత నుంచి ప్రతి ఎన్నిక లోను 80 శాతంపైగా ఓటింగ్ నమోదు కావడం గమనించవలసిన అంశం. ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్న ఎన్. రంగస్వామి తొలుత కాంగ్రెస్ పార్టీలో రాజకీయ జీవితం ఆరంభించి తర్వాత సొంత పార్టీ 'ఆలిండియా ఎన్ఆర్ కాంగ్రెస్‌తో ముందుకు సాగినా, తర్వాత బిజెపి వైపు మొగ్గు చూపారు. 2021లో బిజెపి మద్దతుతో ప్రభుత్వాన్నిఏర్పాటు చేసి మూడోసారి ముఖ్యమంత్రి అయ్యారు. ఈ ఎన్నికల్లో తిరిగి విజయంసాధిస్తే ఆయననాలుగోసారి సిఎం కాగలుగుతారు. ఈశాన్య రాష్ట్రమైన అసోంలో కూడా ఈసారి అత్యధికంగా దాదాపు 86శాతం ఓట్లు నమోదుకావడం విశేషం. సాధారణంగా 70శాతానికి కొంచెం అటు ఇటుగాఉండే అసోంలో2016లో అత్యధికంగా 85శాతం ఓట్లు నమోదుకాగా, 2021లో అది 82శాతానికితగ్గింది. అది ఈసారి మరో మూడుశాతం పెరగడం విశేషం. బిజెపి నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ఇప్పటిదాకా రెండుసార్లు ప్రభుత్వాలను ఏర్పాటు చేయగా, మొదటిసారి శర్వా నంద్ సోనోవాల్, రెండోసారి హిమంత విశ్వశర్మ ముఖ్యమంత్రులయ్యారు. అసెంబ్లీలోని మొత్తం 126 సీట్లలో ఎన్డీయేకు 2016లో 86సీట్లు వచ్చాయి. వాటిలో బిజెపికి 60సీట్లు రాగా, అసోం గణపరిషత్, బోడోలాండ్ పీపుల్స్ ఫ్రంట్ పూర్తి మద్దతు ఇచ్చాయి. 2021లో ఎన్డీయే బలం 75కు తగ్గింది. ఈసారి బిజెపికి అంతకు మించిసీట్లు పెరిగితే ఘన విజయం సిద్ధిస్తుంది. వరుసగా మూడోసారిప్రభుత్వం ఏర్పాటు చేయాలనుకొంటున్న బిజెపికి తాజా ఎన్నికల్లో మహిళల మద్దతు కూడాఅనూహ్యంగా పెరిగింది. ఈమూడు అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా ఓటర్లశాతం కూడాఅధికంగానే ఉంది. పుదుచ్చేరిలో మహిళా ఓట్లు91శాతం నమోదుకాగా, అసోంలో 86శాతం, కేరళలో81శాతం నమోదయ్యాయి. పార్టీల'ప్రజాకర్షక'పథకాలే అందుకు ప్రధాన కారణం కావొచ్చు. ఏదిఏమైనా ఈసారిఎన్నికలు ఎన్నో విశేషాలను ఆవిష్కరిస్తు న్నాయి. అయితే పార్టీల, వాటి నాయకుల అసలు జాతకాలు తెలి

# విద్యార్థి వీసాలు ఇక గగనమే!

ఆస్ట్రేలియా

**గన్ని మోహన్**

విదేశాల్లో ఉన్నత చదువులు చదువుకోవాలని లేదా మరింతగా ఉన్నతస్థాయి కొలువులకోసం ప్రయత్నించే భారతీయ వృత్తినిపుణులు, అంతర్యాతీ స్థాయి విద్యాసంస్థల్లో ప్రవేశం పొందగోరే విద్యార్థులకు అగ్రరాజ్యాలుగా భాసిల్లుతున్న దేశాలు ఆంక్షలు మరింతగా పెంచాయి. ఫలితంగా భారతీయ వృత్తినిపుణులకు గానీ, ఉన్నత విద్యకోసం వెళ్లే విద్యావంతులకుగానీ వీసాలు రావడం గగనంగా మారింది. అమెరికా, బ్రిటన్, కెనడా అదేబాటలో ఇపుడు ఆస్ట్రేలియా కూడా భారతీయ విద్యార్థులపై ఆంక్షలు మరింతగా పెంచింది. దీనితో విదేశీ చదువులు గగన కుసుమంగా మారుతాయన్న సందేహాలు భారతీయ విద్యార్థుల్లో పెరిగిపోయాయి. ఈ ఒక్క ఏడాదిలోనే ఆస్ట్రేలియాలో నేపాల్, బంగ్లాదేశ్, భారత్ నుంచి వచ్చే విద్యార్థులకు వీసాలనున తిరస్కరించింది. 2025 వీసా అనుమతులతో పోలిస్తే ఇప్పుడు ఆస్ట్రేలియాలో కొత్తసంవత్సరంలో నిష్కర్షగా తిరస్కరిస్తోంది. అంతర్జాతీయ విశ్వవిద్యాలయ విద్యార్థుల వీసా దరఖాస్తులు తిరస్కరణ ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి 32.5శాతంగా ఉంది. గడచిన 20ఏళ్లలో అత్యంత గరిష్టస్థాయిలో వీసాలు తిరస్కరణకు గురవుతున్నాయి. గత ఏడాది కేవలం 15.5శాతం మాత్రమే తిరస్కరిస్తే ఈసారి మరింతగా పెరిగింది. దక్షిణాసియా దరఖాస్తులే ఎక్కువగా అంటే 60.2శాతం తిరస్కరణకు లోనవుతున్నాయి. 47.2శాతం నేపాల్, బంగ్లాదేశ్ 40శాతం అయితే భారతీయ విద్యార్థుల వీసాలు 40శాతం చైనా కేవలం3శాతం మాత్రమే తిరస్కరిస్తున్నారు. అమెరికా, బ్రిటన్, కెనడా వంటి దేశాలు చేపట్టిన కఠిన కార్యాచరణ ఇప్పుడు ఈ చిన్న దేశానికి సైతం ఎగబాకాయి. కారణాలు కూడా అనేకం కనిపిస్తున్నాయి. ఇప్పుడు ఆస్ట్రేలియాలో ఇళ్ల అద్దెలు భారీగా పెరిగిపోయాయి. జనసాంద్రతకు అనుగుణంగా అక్కడ ఇళ్లు దొరికే పరిస్థితులు కష్టంగా ఉంది. పేయింగ్ గెస్ట్ తరహాలోనే ఉందామనుకున్నా వారికి సవాలక్ష ఆంక్షలు ఎదురవుతున్నాయి. దీనికితోడు ఆస్ట్రేలియన్లలో కూడా స్వదేశీ భావం మరింతగా పెరుగుతోంది. విదేశీయుల రాకతో తమకు ఇటు విద్యారంగంలోను, అటు ఉపాధిరంగంలోను గండిపడుతున్నదన్న భావన వారిలో పెరిగిపోతోంది. అందువల్లనే అక్కడి పాలకులు కొత్త వీసా విధానం పేరిట ఆంక్షలు పెంచినట్లు తెలుస్తోంది. గత ఏడాది 5.68 లక్షలమంది వలసజీవులున్నట్లు అంచనా. తిరస్కరణకు కారణాలు కూడా ఎక్కువగానే చూపుతున్నారు. ఫైనాన్స్, డాక్యుమెంటేషన్ వంటి వాటిని పరిశీలించడంతోపాటు అక్రమ పద్ధతులు అవలంభించడాన్ని కట్టడిచేయడానికేనని చెపుతున్నారు. అదేవిధంగా కెనడాలో కూడా ప్రస్తుతం కొనసాగించింది. అందులోను భారత్‌లోని పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, బీహార్, గుజరాత్‌ల విద్యార్థులకు ఎక్కువ తిరస్కరిస్తున్నారు. డంకీ రూట్‌లో వస్తున్నారన్న అనుమానాలు పెరిగిపోయాయి. ఇక్కడకు వచ్చినవారు వీసా దుర్వినియోగం చేస్తున్నారన్న అనుమానాలే వారిలో పెరిగాయి. మొత్తంగా వలసలను 50శాతం కట్టడి చేయాలని నిర్ణయించుకున్న ఆసీస్ ప్రభుత్వం ఇప్పుడు ఆ దిశగా ముందు భారత్‌పైనే ఫోకస్ పెంచినట్లు తెలుస్తోంది. దీనికితోడు విదేశీయులకు ఇళ్ల అద్దెకు దొరకడం కూడా కష్టంగానే ఉంది. సొంత ఇళ్లున్న యజమానులు 67శాతం ఉంటే అద్దెకున్నవారు 31శాతంగా ఉన్నారు. ఎక్కువ శాతం పేయింగ్ గెస్ట్‌లగా ఉండేందుకు ఆసక్తి చూపుతున్నా ఆస్ట్రేలియాలో ఇళ్లకొరత కూడా ఎక్కువగానే ఉంది. అందువల్లనే ఇప్పుడు అమెరికాను కాదని ఎక్కువగా ఎంచుకుంటున్న దేశాలు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లే ఉన్నాయి. ఆ తర్వాతి స్థానాల్లో బ్రిటన్ ఉన్నా వీసా ఫీజులు అమెరికా తరహాలోనే పెంచేసింది. జనసాంద్రతకు అనుగుణంగా ఇళ్ల నిర్మాణం జరక్కపోవడంతో అక్కడ ఇళ్ల సమస్య కూడా ఎక్కువగా ఉంది. ప్రస్తుతం హోబర్ట్, అడిలైడ్ నగరాల్లో మాత్రమే కొంతమేర అందుబాటులోకి వచ్చినట్లు తెలుస్తోంది. జీవన వ్యయం కూడా అక్కడ విపరీతంగా పెరిగింది. అద్దెకు ఇళ్లు ఇచ్చే మార్కెట్ అత్యంత సంక్లిష్టంగా ఉంది. అత్యధిక డిమాండ్ నెలకొంటున్నది. అందువల్లనే ఇప్పుడు ఆస్ట్రేలియాకు వెళ్లి చదువుకోవాలన్నా, వృత్తినిపుణులు ఉన్నత కొలువులకు వెళ్లాలన్నా అక్కడ ఇళ్ల సమస్యనే వారిని అడ్డుకుంటున్నట్లు తెలుస్తోంది. అన్నింటికంటే ముఖ్యంగా కొన్ని భారత రాష్ట్రాల నుంచి వచ్చే వీసాలు అడ్డదారుల్లో వస్తున్నట్లు ఆస్ట్రేలియా అనుమానిస్తోంది. భారత్‌లో సన్నిహిత సంబంధాలు ఉన్న ఆస్ట్రేలియాలో ఉన్నత చదువులకు వెళ్లాలన్నా భారతీయ విద్యార్థులకు కష్టాలే ఎదురవుతున్నాయి. ఇతర బంగ్లాదేశ్, నేపాల్ దేశాల తరహాలోనే ఇప్పుడు భారత విద్యార్థులకు కూడా ఆస్ట్రేలియాలో డంకీరూట్‌లు వెతికితే అమెరికా తరహా డిటెన్షన్లు తప్పేటట్లు లేదు. ఉన్నత చదువుల్లో ప్రపంచ ర్యాంకుల్లో ఎనిమిదో స్థానంలో ఉన్న ఆస్ట్రేలియాలో ఉన్నత చదువుల విద్యార్థులతోపాటు ఇప్పుడు వృత్తి నిపుణులకు కూడా సమస్యలు తప్పడంలేదు. కంపెనీలు ఆహ్వానిస్తే తప్ప వెళ్లేందుకు సుముఖత కూడా వ్యక్తం చేయడంలేదు. ఎందుకంటే అమెరికా తరహాలోనే దేశం ఫస్ట్ నినాదం అనేది చాపకిందనీరులా విదేశాల్లో విస్తరిస్తోంది. అందువల్లనే ఇప్పుడు ఆస్ట్రేలియా వంటి దేశాలు వీసాలపై ఆంక్షలు పెంచాయని తెలుస్తోంది. ఉన్నత చదువుల్లో కొనసాగుతూనే అక్కడ పార్ట్‌టైమ్ కొలువులు చేసుకోవడం అనేది భారతీయులకు అలవాటు. కష్టపడి పనిచేయడం అనేది భారతీయుల నరాల్లోనే ఉంది. అయితే ఇప్పుడు వీసా దుర్వినియోగం కట్టడి చేయడం కోసం చదువుకునే విద్యార్థులు ఇలా పార్ట్‌టైమ్ చేయడానికి వీలులేదన్న ఆంక్షలు విధించాలని కూడా పరిశీలిస్తున్నాయి. మొత్తంగా చూస్తే ఇప్పుడు భారతీయ వీసాలపైనే ఎక్కువగా అగ్రరాజ్యాలు కఠిన ఆంక్షలు అమలు చేస్తున్నాయి. ఆ జాబితాలో ఇప్పుడు ఆస్ట్రేలియా కూడా చేరిందనడంలో ఎలాంటి సందేహంలేదు.



పాస్‌పోర్టు వీసా

# అమెరికా సామ్రాజ్యవాదం కాగితపు పులి!

**బొల్లిముంతసాంబశివరావు**

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దాడి తర్వాత అమెరికా, ఇరాన్‌ను అనేక విధాల బెదిరించింది, బెదిరిస్తున్నది. ముఖ్యమైన నాయకులు మరణించినా, ఏమాత్రం భయపడని ఇరాన్, అమెరికా ఇజ్రాయిల్ దాడులను ఎదుర్కొంటూ, ప్రతి దాడులు చేస్తున్నది. శతృవుకి ఊహించని నష్టాలు కలుగజేస్తున్నది. అమెరికా యుద్ధంలో ఇరుక్కుని బయటపడలేక గిలగిలాకొట్టుకుంటూ ఉంది. అమెరికా ఇజ్రాయిల్ దాడుల్లో ఇరాన్లో రెండువేలకుపైగా ప్రజలు మరణించగా, వేలాదిమంది గాయపడ్డారు. అయినా ఇరాన్ ప్రజలు ఐక్యంగా అమెరికాకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. అమెరికా సామ్రాజ్యవాదం పశ్చిమాసియాపై ఆధిపత్యం చెలాయించి, ఆప్రాంతంలో ఉన్న ఆయిల్, ఇతర సహజవనరులను తరలించుకుపోవడం ధ్యేయంగా పెట్టుకుంది. అందుకోసం ఈ దురహంకార ఇజ్రాయిల్ పెంచిపోషించి అరబ్ దేశాలపైదాడులు చేయిస్తున్నది. పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడి, గాజాలో నరమేధం అందులో భాగమే. తన ప్రయోజనాలను వ్యతిరేకించే దేశ ప్రభుత్వాలను కూల్చి తన అనుకూల ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది. అందులో భాగమే సిరియాలో అసద్ ప్రభుత్వ కూల్చివేత, ఇరాక్‌పై సైనికదాడి జరిపి సద్దాంహుస్సేన్కు మరణశిక్ష, లిబియాలో గఢాఫీహత్య. తన పెంపుడు బిడ్డ ఇజ్రాయెల్‌కు ఆయుధాలుసప్లయి చేసి లెబనాన్, యెమనూ భూభాగాలను ఆక్రమించేలా చేసింది. అరబ్ దేశాలపై సైనిక దాడులు, పాలకప్రభుత్వాల కూల్చివేత లేకాకుండా, అనేక దేశాల్లోతన సైనికస్థావరాలు ఏర్పాటు చేసుకున్నదిఅమెరికా. ఖతార్ అల్ ఉదీద్‌ఎయిర్బేస్ ఏర్పాటు చేసింది. ఇది మధ్య ప్రాచ్యంలో అతిపెద్ద అమెరికా సైనికస్థావరం. ఇది (అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రధాన కార్యాలయం). బెహ్రైయిన్లో అమెరికానేవల్ఫోర్స్ సెంట్రల్కమాండ్ 5వ ఫ్లీట్ప్రధాన కార్యాలయం ఉంది. కువైట్లో అరిఫ్జన్ క్యాంపు. ఇక్కడ వేలాది మంది అమెరికా సైనికులు, ఆయుధాలు ఉన్నాయి. సౌదీఅరేబియా దేశంలో ప్రిన్సుల్తాన్‌ఎయిర్బేస్నిర్మించింది. యునైటెడ్ అరబ్‌ఎమిరేట్స్‌లో అల్దఫ్రా ఎయిర్బేస్, ఇరాక్లో ఐక్య అల్ అసద్ ఎయిర్బేస్లు ఏర్పాటు చేసింది. ఇవిగాక ఇంకా అనేక సైనిక స్థావరాలున్నాయి. ఈ స్థావరాలను తన ఆధిపత్య విధానాలను వ్యతిరేకిస్తున్న ఇరాన్‌పై దాడిచేయడానికి, పశ్చిమ ఆసియాలో ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవటానికి అమెరికా ఏర్పాటు చేసినవే. పశ్చిమాసియాలో అమెరికాకు చెందిన దాదాపు 50వేలమంది సైనికులున్నారు. 5వ నౌకాదళం బహ్రైయిన్లో ఉండగా, బహ్రైయిన్, ఖతార్లో 28 వేల మంది సైనికులున్నారు. ఖతార్ సైనిక కేంద్రఖర్చులో సహరాజ్యాలు సుమారు 650, మిలియన్ల అమెరికా డాలర్లు భరిస్తున్నాయి. ఈస్థావరాలనుంచే అమెరికా ఇరాన్‌పై దాడులు చేస్తున్నది. అమెరికా కుట్రలు, దాడులురెండవ ప్రపంచ యుద్ధం తర్వాత అమెరికా, సోవియెట్ యూనియన్ రెండు బలమైన రాజ్యాలుగా ఏర్పడ్డాయి. ఈ రెండుదేశాలు పరస్పర వ్యతిరేక విధానాలు కలిగిఉన్నాయి. అమెరికా సామ్రాజ్యవాదం ప్రపంచఆధిపత్య దురాక్రమణ విధానాలు అవలంబిస్తే, స్టాలిన్ నాయకత్వాన ఉన్న సోవియెట్ యూనియన్ అమెరికా యుద్ధవిధానాలను వ్యతిరేకించి వెనుకబడిన దేశాలకు, ప్రపంచ ప్రజలకు బాసటగా ఉంది. స్టాలిన్ జీవించి ఉన్నంతకాలం ఈవైరం కొనసాగుతూవచ్చింది. ఇతర దేశాల్లో రాజకీయ పరిణామాల మార్పును ప్రభావితం చేయడానికి లేదా మార్చడానికి అమెరికా అనేక చర్యలు చేపట్టింది. ఇవి ప్రత్యక్ష సైనికదాడుల నుంచి రహస్యనిఘా కార్యకలాపాలు, ఆర్థికఆంక్షలు, ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమాలకు మద్దతు ఇవ్వడం వరకు ఉన్నాయి. ఐసన్హావర పరిపాలనలో రహస్య నిఘా కార్యక్రమాలు అమెరికా ప్రధాన విధానంగామారింది. సైన్యాలను పంపడానికి బదులుగా, ఇతరదేశాల్లో సైనికతిరుగుబాట్లు లేదా అన్నదానిపై సీఐఏ ఆధారపడింది. 1950లో ఉత్తరకొరియాపై దాడి చేసింది. 1960 దశకంలో కెన్నడీ, జాన్సన్ అధ్యక్షుల పాలనలో ఇతరదేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యాలు పెరిగాయి. సోవియట్యూనియన్లో కృశ్చేవు ముందుకు తెచ్చిన శాంతియుత సహజీవనం, పెట్టుబడిదారీ విధానం పునరుద్ధరణ వల్ల జరిగిన అనేక పరిణామాలు గమనించాలి. క్యూబాపైజరిగిన బేఆఫ్పిగ్స్ దాడి (ఏప్రిల్ 1961లో అమెరికా నిఘా సంస్థ సిఐఎ మద్దతుతోక్యూబన్ ప్రవాసులు ఫిడేల్ క్యాస్ట్రోకమ్యూనిస్టు ప్రభుత్వాన్ని కూల్చి వేయడానికి కెన్నడి అధ్యక్షతన దండయాత్రని బేఆఫ్పిగ్స్ దాడి అంటారు. ఈదాడి మూడురోజుల్లోనే విఫలమైంది) అంతే కాకుండా విప్లవాత్మక ప్రభుత్వాలను కూలద్రోయడానికి చేసే రహస్య సైనిక చర్యలు జరిగాయి. 1970 దశాబ్దంలో నిక్సన్ అధ్యక్షకాలంలో జోక్యంతరచుగా బహిరంగ యుద్ధం కంటే, రహస్య అస్థిరత సృష్టించడం రూపంలో ఉండేది. వియత్నాం యుద్ధంలో కమ్యూనిస్టుల పోరాటానికి వ్యతిరేకంగా ప్రత్యక్ష సైనిక జోక్యంచేసుకుంది. 1973లో చిలీ అధ్యక్షుడు సాల్వడార్ అలెండీని పడగొట్టించడం, సైనిక నియంతపినోచెట్ను అధికారంలో కూర్చోబెట్టడం జరిగింది.



1980లోరీగన్ అధ్యక్షతన ప్రాక్సీ ఘర్షణలు( రెండు ప్రధాన దేశాలు తమసొంత సైన్యాలను నేరుగా యుద్ధంలోకి దింపకుండా, వేరేదేశాల తిరుగుబాటుదారుల, మిలీషియాదళాల ద్వారా తమశత్రువులపై జరిపే పరోక్షదాడి) పరాకాష్టగా నిలిచాయి. సోవియెట్ యూనియన్ విచ్ఛిన్నమైన తర్వాత అమెరికా ఏకైక అగ్రరాజ్యంగా తన దుష్టపన్నాగాలను ఎక్కువ చేసింది. జార్జెచబ్లూబుష్కాలంలో 1989లో పనామాపైదాడి, 1991లోఇరాక్‌పైగల్ఫ్ యుద్ధంజరిగాయి. క్లింటన్కాలంలో సోమాలియా హైతి, కొసావోలో తిరుగుబాట్లు జరిగాయి. బైడెన్, ట్రంప్ పాలనలో ఆఫ్ఘనిస్తాన్పై యుద్ధం జరిగింది. నేడు ఇరానెపై ప్రత్యక్షదాడి ప్రారంభించింది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ జరుపుతున్న యుద్ధానికి కొన్ని నాటోదేశాలు, యూరప్ దేశాలు మద్దతు నిరాకరించాయి. బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఆస్ట్రేలియా మొదలైన దేశాలు యుద్ధంలో పాల్గొనమని చెప్పాయి. ఈయుద్ధం తమది కాదని భావించాయి. స్పైడన్ అమెరికా విమానరాకపోకలకు అనుమతి నిరాకరించి తన గగనస్థలాన్ని మూసివేసింది. రష్యా, చైనా, ఉత్తర కొరియా ఇరాన్‌కు మద్దతు తెలిపాయి. నాటో చీఫ్ మార్క్రుట్టే ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులను సమర్థించారు. మరికొన్ని దేశాలు అమెరికాకు మద్దతు ప్రకటించాయి. యుద్ధంలో పాల్గొనమని చెప్పిన బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా భారత గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులను ఖండించాయి. ఐక్యరాజ్యసమితి పశ్చిమాసియా దేశాలపై ఇరాన్ దాడులు ఆపాలని తీర్మానం చేసిందే కాని, ఒకసార్వభౌమదేశం ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్దాడులు ఖండించడంగాని, ఆపాలనిగాని మాత్రం తీర్మానం చేయలేదు. దీన్ని గమనిస్తే ఐక్యరాజ్యసమితి, అమెరికా ప్రయోజనాలను ఏవిధంగా కాపాడుతుందో అర్థం అవుతుంది. ఇరాన్ అణ్వాయుధాల కార్యక్రమాన్ని పూర్తిగా వదులుకోవడం, ఇరాన్ అణుశుద్ధిని నిలిపి వేయ డం, ఇప్పటికే శుద్ధిచేసిన యురేనియం నిల్వలను అంతర్జా తీయ అణుశక్తి సంస్థకు అప్పగించడం, హోర్ముజ్జలసంధిని నిరంతరం తెరిచి ఉంచడం, ఇరాన్లోని అణుకేంద్రాలను ధ్వంసం చేయడం వంటివి అమెరికా ప్రతిపాదనల్లో ముఖ్య మైనవి. వెంటనే తమపై దాడులు పూర్తిగా ఆపివేయడం, ఇక ముందు ఎలాంట దాడులు చేయమని గ్యారంటీ ఇవ్వడం, దాడులవల్ల ఇరాన్‌కి జరిగిన నష్టానికి తగిన పరిహారం చెల్లించడం, గల్ఫ్ ప్రాంతంలో అమెరికా స్థావరాల మూసివేత, ఇరాన్ క్షిపణుల తయారీపై ఆంక్షలు విడనాడటం, హార్ముజ్జలసంధిపై ఇరాన్ ఆధిపత్యాన్ని అధికారికంగా గుర్తించడం ఇరాన్ ప్రతిపాదనలో ముఖ్యమైనవి. పెద్దఎత్తున అణ్వాయుధాలతో ప్రపంచాన్ని భయపెడుతున్న అమెరికా, అణ్వాయుధ కార్యక్రమాన్ని వదులుకోమని ఇరాన్ చెప్పడం దాని ఆధిపత్య విధానాలకు నిదర్శనం. ఇరాన్ వల్ల అణ్వాయుధ ప్రమాదం ఉందని చెప్పే అమెరికా ముందుగా తన వద్ద ఉన్న అణ్వాయుధాలను నాశనం చేయాలి. తాను మాత్రం అణ్వాయుధాలు కలిగి ఉంటాను, అణ్వాయుధాల పరీక్షలు జరుపుతూనే ఉంటాను, ఇరాన్ మాత్రం తయారు చేయకూడదని చెప్పడం అమెరికా ద్వంద్వనీతికి నిదర్శనం. అణ్వాయుధాల తయారీ అనుమానాలతో ఇరాన్‌పై దాడి చేసిన అమెరికా, పెద్దఎత్తున అణ్వాయుధాలు కలిగి ప్రపంచానికి ప్రధానశత్రువుగా ఉన్న తనపై అన్నిదేశాలు కలిసి దాడి చేయడం సరైందే గదా! అలాచేస్తే అమెరికా పరిస్థితి ఏమిటి. ఇరాన్ ప్రతిపాదనలు న్యాయంగా ఉన్నాయి. దాడి ప్రారంభించింది అమెరికా, ఇజ్రాయిల్ కాబట్టి ఇరాన్‌కు పూర్తి నష్ట పరిహారం చెల్లించాలి. ఈ కాగితపు పులిని ప్రపంచ ప్రజలు ముక్కల ముక్కలగా చించిపారేయాలి. అప్పుడే ప్రపంచంలో శాంతి పవనాలు వీస్తాయి.

12-4Pg5.qxd:12-4Pg5.qxd 1/1/02 5:57 AM Page 1



# ఇరాన్‌ను పూర్తిగా ధ్వంసం చేశాం

## ఇక ప్లాన్ బి అవసరంలేదు: అమెరికా అధ్యక్షుడు ట్రంప్

**వాషింగ్టన్, ఏప్రిల్ 11:** పశ్చిమాసియాలో యుద్ధానికి ముగింపు పలికే లక్ష్యంతో అమెరికా, ఇరాన్ మధ్య ఉన్నతస్థాయి చర్చలు ఇవాళ పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లో ప్రారంభమయ్యాయి. ఈ చర్చలు విఫలమైతే తమ వద్ద ఎలాంటి ప్రత్యామ్నాయ ప్రణాళిక ప్లాన్ బీ వంటిది ఏదీ లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్ సైనిక శక్తిని తాము పూర్తిగా దెబ్బతీశామని, అందుకే ప్లాన్ బీ అవసరం లేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ చర్చల కోసం ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బఘేర్ గాలిబాఫ్, విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరఘ్చీలతో కూడిన ప్రతినిధి బృందం ఇస్లామాబాద్ చేరుకుంది. వారికి పాకిస్థాన్ మంత్రి ఇషాక్ దార్, ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ స్వాగతం పలికారు. అమెరికా తరఫున ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తున్నారు. పారిస్ నుంచి బయలుదేరే ముందు వాన్స్ ఇరాన్‌ను హెచ్చరించారు. వారు మాతో ఆడుకోవాలని ప్రయత్నిస్తే, మా చర్చల బృందం అంత సుముఖంగా ఉండదని స్పష్టం చేశారు. గత కొన్ని వారాలుగా క్షిపణి దాడులతో అట్టుడికిన గల్ఫ్ ప్రాంతంలో ప్రస్తుతం రెండు వారాల కాల్పుల విరమణ అమలవుతోంది. ఈ ప్రశాంత వాతావరణంలోనే చర్చలు జరుగుతున్నప్పటికీ, అమెరికా తన బలగాలను పశ్చిమాసియాలో మరింతగా మోహరించడం ఉద్రిక్తతలను పెంచుతోంది. చర్చలకు ముందే ఇరు దేశాలు తమ తమ డిమాండ్లతో ముందుకు వచ్చాయి. అమెరికా 15 పాయింట్ల ఫ్రేమ్‌వర్క్‌ను ప్రతిపాదించగా, ఇందులో ఇరాన్ తన వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియంను అప్పగించాలని, సైనిక పరిమితులను అంగీకరించాలని షరతులు విధించినట్లు సమాచారం. దీనికి ప్రతిగా ఇరాన్ 10 పాయింట్ల ప్రణాళికను పంపింది. యుద్ధ నష్టపరిహారం చెల్లించాలని, హార్మూజ్ జలసంధిపై తమ సార్వభౌమత్వాన్ని అమెరికా గుర్తించాలని కోరింది. ఇరాన్ సైన్యం ఓడిపోయింది. వారి వద్ద కొన్ని క్షిపణులు, పరిమిత తయారీ సామర్థ్యాలు మాత్రమే ఉన్నాయి. మా



సైన్యం అద్భుతంగా పని చేసింది. వారిని గట్టిగా దెబ్బతీశామని ట్రంప్ విలేకరులతో అన్నారు. మరోవైపు వచ్చే వారం లెబనాన్, ఇజ్రాయెల్ మధ్య కూడా చర్చలు జరగనుండటం ఈ ప్రాంతంలో దౌత్యపరమైన ప్రయత్నాలకు సూచికగా నిలుస్తోంది.

**ఇరాన్‌కు చైనా రహస్యంగా ఆయుధ సరఫరా:** అమెరికా, ఇరాన్ మధ్య శాంతి చర్చల వేళ అమెరికా తన నిఘా వర్గాలను ఉటంకిస్తూ చైనాపై సంచలన ఆరోపణలు చేసింది. డ్రాగన్ కంట్రీ ఇరాన్‌కు రహస్యంగా విమాన విధ్వంసక క్షిపణులను సరఫరా చేస్తోందని ఆరోపించింది. ఇస్లామాబాద్ వేదికగా అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ బృందం ఇరాన్‌తో చర్చలకు సిద్ధమవుతున్న సమయంలో ఈ ఆరోపణలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అమెరికా నిఘా వర్గాల ప్రకారం చైనా నుంచి ఇరాన్‌కు మ్యాన్‌ప్యాడ్స్ అందుతున్నాయి. భుజంపై నుంచి ప్రయోగించే ఈ క్షిపణులు తక్కువ ఎత్తులో ప్రయాణించే యుద్ధ విమానాలు, హెలికాప్టర్లను సులభంగా కూల్చివేయగలవు. అంతర్జాతీయంగా విమర్శలు రాకుండా ఉండేందుకు చైనా ఈ ఆయుధాలను నేరుగా కాకుండా మూడో దేశం ద్వారా ఇరాన్‌కు చేరవేస్తున్నట్టు సమాచారం. ప్రస్తుతం అమలులో ఉన్న కాల్పుల విరమణ సమయాన్ని ఇరాన్ తన ఆయుధ సంపత్తిని తిరిగి సమకూర్చుకోవడానికి ఉపయోగించుకుంటోందని అమెరికా అనుమానిస్తోంది. ఒకవేళ యుద్ధం మళ్లీ మొదలైతే ఈ క్షిపణులు అమెరికా విమానాలకు పెను ముప్పుగా మారతాయని ఆందోళన చెందుతోంది. ఈ ఆరోపణలను చైనా ఖండించింది. తాము ఏ దేశానికీ ఆయుధాలు సరఫరా చేయడం లేదని వాషింగ్టన్‌లోని చైనా రాయబార కార్యాలయం స్పష్టం చేసింది. ఈ పరిణామాలతో ఇస్లామాబాద్ చర్చలపై నీలినీడలు కమ్ముకున్నాయి. చైనా తన వైఖరి మార్చుకోకపోతే, వచ్చే నెలలో జరగాల్సిన ట్రంప్ జిన్‌పింగ్ భేటీపైనా ప్రభావం పడే అవకాశం ఉందని చైనా అంచనా వేస్తోంది.



# మమత ప్రభుత్వ అవినీతిపై శ్వేతపత్రం ఇస్తాం

## బిజెపి ప్రభుత్వం రాగానే యుసిసి అమలు: ప్రధాని మోడీ

**తూర్పుబర్ధమాన్(బెంగాల్),ఏప్రిల్ 11:** పశ్చిమ బెంగాల్‌లో తన ప్రచార సభలకు వస్తున్న జనాన్ని, వారి ఉత్సాహాన్ని తన సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో కూడా ఎన్నడూ చూడలేదని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఈరోజు మధ్యాహ్నం తూర్పు బర్ధమాన్ జిల్లాలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంత భారీ సభను గుజరాత్‌లో కూడా ఏర్పాటు చేయలేక పోయేవారమని, మే 4 తర్వాత రాష్ట్రంలో మార్పులు రాబోతున్నాయనడానికి ఈ సభలే నిదర్శనమన్నారు. బీజేపీ వస్తే టీఎంసీ 15 ఏళ్ల అవినీతిపై శ్వేతపత్రం విడుదల చేస్తామన్నారు. ఈ సందర్భంగా తృణమూల్ కాంగ్రెస్‌పై మోదీ తీవ్ర విమర్శలు చేశారు. అలాగే అధికారంలోకి వచ్చిన వెంటనే ఉమ్మడి పౌరశిక్షాస్మృతి అమలు చేస్తామన్నారు. యుసిసి అమలుతో అక్రమచొరబాట్లు కట్టడి అవుతాయని ఆయన భరోసా ఇచ్చారు. బీజేపీ వస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని టీఎంసీ భయాం దోళనలు సృష్టిస్తోందని, ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా నిలిపివేయబోమని స్పష్టం చేశారు. కేవలం తృణమూల్ నేతల అవినీతి, దోపిడీ దుకాణాలను మాత్రమే మూసివేస్తామని అన్నారు. తాము అధికారంలోకి వస్తే, కొత్త ముఖ్యమంత్రి నేతృత్వంలోని తొలి కేబినెట్ సమావేశంలోనే రాష్ట్రంలో ఆయుష్మాన్ భారత్ పథకం అమలుకు తీర్మానం చేస్తామని మోదీ ప్రకటించారు. ఇన్నాళ్లూ ఈ పథకాన్ని అమలు చేయకుండా తృణమూల్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేసిందని, బీజేపీ ప్రభుత్వంతో ఆ రోజులు ముగిసిపోతాయని తెలిపారు. అంతేగాక కొత్త ప్రభుత్వం చొరబాటుదారులపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, వారికి నకిలీ గుర్తింపు పత్రాలు సృష్టించి ఇక్కడ స్థిరపడటానికి సహాయం చేసిన వారిని కూడా వదిలిపెట్టబోమని మోదీ హెచ్చరించారు. కాగా, పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు దశల అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, మే 4న ఫలితాలు వెలువడనున్నాయి.



అమెరికా, ఇరాన్ చర్చల సందర్భంగా

## ఇస్లామాబాద్‌లో భారీ భద్రత

**హైదరాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** మధ్య ఆసియా యుద్ధం వేళ అమెరికా, ఇరాన్‌ల మధ్య చర్చలు జరుగుతున్న పాకిస్తాన్ రాజధాని ఇస్లామా బాద్ ఉన్నతస్థాయి భద్రతను పాక్ సమకూర్చింది. అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ తన బృందంతో ఇస్లామాబాద్‌కు రాగా ఇరాన్ తరపున ఆ దేశ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చి తన బృందంతో చేరుకున్నారు. ఇరుదేశాల ప్రతినిధులకు పాక్ తరపున ఘన స్వాగతం లభించింది. ఇస్లామాబాద్ లోని పాక్ అధ్యక్షుడి భవనం వేదికగా చర్చలు మొదలు కాగా ఇందుకోసం ఇస్లామాబాద్‌లో పది వేల మంది కమాండోలతో భద్రతను ఏర్పాటు చేశారు. పాక్ మిలటరీతో పాటు స్థానిక పోలీసు విభాగాల నుంచి కూడా కొందరు సాయుధులను భద్రత కోసం వినియోగించారని అక్కడి మీడియాలో వార్తలు వచ్చాయి. ఇస్లామాబాద్‌లో రెండు రోజుల నుంచి పహారా కొనసాగుతోంది. ఇరు దేశాల ప్రతినిధులు విడిది చేసిన హోటళ్లతో పాటు దాని చుట్టుపక్కన మార్గాలలో పూర్తిగా ఆంక్షలు విధించారు. అమెరికా బృందంలో జెడి వాన్స్‌తో పాటు ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అల్లుడు కుష్నర్ తో పాటు యుఎస్ తరపున పశ్చిమాసియా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్ వుండడం చర్చల్లో వీరిద్దరు పాల్గొనబోతున్నట్లు పాక్‌తో పాటు యుఎస్ మీడియాలో వార్తలు వచ్చాయి, అమెరికా బృందం ఇస్లామాబాద్‌లోని నూర్‌ఖాన్ ఎయిర్ బేస్‌కు చేరుకోగా అక్కడ పాక్ త్రివిధ దళాల తరపున వారికి వందనం లభించింది. కాగా అమెరికా బృందానికి నాయకత్వం వహించిన జెడి వాన్స్ వచ్చిన యుఎస్ ఎయిర్‌ఫోర్స్ సి 32ఏ విమానానికి పాక్ గగనతలంలో ఎఫ్ 16తో పాక్ భద్రత కల్పించింది. యుఎస్ బృందం ప్రయాణించిన విమానం ఇరాన్ గగనతలాన్ని వాడకుండా ప్రత్యామ్నాయ మార్గంలో పాక్‌కు వచ్చింది. పాక్‌కు పొరుగు దేశమైన ఇరాన్ బృందం నేరుగా ఇస్లామాబాద్‌కు చేరింది.

# ఆర్టెమిస్ సురక్షితంగా తిరిగిరాక

## అంతరిక్ష యాత్రలలో కొత్త అధ్యాయం

## భవిష్యత్తులో చంద్రునిపై మనిషిని దించే ప్రయోగం

**న్యూయార్కు, ఏప్రిల్ 11:** అర్ధ శతాబ్దం తర్వాత చంద్రుడి చెంతకు మానవులను తీసుకెళ్లిన ఈ యాత్ర నలుగురు వ్యోమగాములతో కూడిన ఒరియన్ క్యాప్సూల్‌ను సురక్షితంగా భూమికి చేర్చింది. ఈ విజయంతో అంతరిక్ష యాత్రల చరిత్రలో ఒక సరికొత్త అధ్యాయానికి నాసా శ్రీకారం చుట్టింది. గంటకు 40,000 కిలోమీటర్ల భీకర వేగంతోను సూర్యుడి ఉపరితల ఉష్ణోగ్రతలో సగానికి సమానమైన 2,760 డిగ్రీల సెల్సియస్ వేడితో పయనించిన ఈక్యాప్సూల్ సురక్షితంగా భూమికి చేరింది. అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా తీవ్ర ఉత్కంఠకు గురి చేసిన ఈ క్లిష్టమైన ఘట్టాన్ని దాటుకుని, ఆర్టెమిస్2 యాత్ర చారిత్రాత్మక విజయాన్ని అందుకుంది. భూ వాతావరణంలోకి పునఃప్రవేశం అత్యంత ప్రమాదకరమైనది. హైపర్‌సోనిక్ వేగంతో దూసుకొస్తున్న ఒరియన్ క్యాప్సూల్‌ను వేడిగాలుల ప్లాస్మా కవచంలా చుట్టుముట్టింది. ఈ సమయంలో హ్యూస్టన్‌లోని మిషన్ కంట్రోల్ రూమ్‌లో సూది పడినా వినపడేంత నిశ్శబ్దం నెలకొంది. ఆరు నిమిషాల కమ్యూనికేషన్ బ్లాక్‌అవుట్ తర్వాత, మిషన్ కమాండర్ రీడ్ వైస్‌మన్ గొంతు రేడియోలో "హలో హ్యూస్టన్, ఒరియన్ భూమికి తిరిగివచ్చింది అని వినిపించగానే, కంట్రోల్ రూమ్ మొత్తం హర్షధ్వానాలు, చప్పట్లతో దద్దరిల్లింది. తమ వారి కోసం ఎదురు చూస్తున్న వ్యోమగాముల కుటుంబ సభ్యులు ఆనందబాష్పాలతో ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. 1960-70ల నాటి అపోలో యాత్రల్లో కేవలం శ్వేతజాతి అమెరికన్ పురుషులు మాత్రమే పాల్గొనగా, ఆర్టెమిస్2 భిన్నత్వానికి ప్రతీకగా నిలిచింది. ఈ యాత్ర ద్వారా చంద్రుడి కక్ష్యలోకి వెళ్లిన తొలి మహిళగా క్రిస్టినా కోచ్, తొలి నల్ల జాతీయుడిగా విక్టర్ గ్లోవర్, తొలి అమెరికాయేతర వ్యోమగామిగా కెనడాకు చెందిన జెరెమీ హాన్సెన్ చరిత్ర పుటలకెక్కారు. కేవలం సాంకేతిక విజయం మాత్రమేకాదని మానవ సమానత్వపు ముందడుగు అని నాసా అభివర్ణించింది.1970 నాటి అపోలో13యాత్ర నెలకొల్పిన భూమికి 4,00,171కి.మీ. దూర ప్రయాణ రికార్డును బద్దలుకొట్టి, ఆర్టెమిస్2 సరికొత్త మైలురాయిని నెలకొల్పింది. ఈ యాత్ర కేవలం చంద్రుడిని చుట్టి రావడం మాత్రమేకాదు. భవిష్యత్తులో చంద్రుడిపై మనిషిని దించే ఆర్టెమిస్3 యాత్రకు అవసరమైన ఒరియన్ క్యాప్సూల్‌పనితీరు, లైఫ్‌సపోర్ట్ సిస్టమ్స్, నావిగేషన్ వంటి కీలక సాంకేతికతలను పరీక్షించడానికి ఇది ఒక ప్రయోగశాలగా ఉపయోగపడిందని, ఈ విజయం ఆర్టెమిస్ తరానికి ఆరంభం మాత్రమే. మనం కలిసికట్టుగా నక్షత్రాలకు ప్రయాణిస్తామని నాసా అడ్మినిస్ట్రేటర్ బిల్ నెల్సన్ ఉద్వేగంగా ప్రకటించారు. 2030 నాటికి చంద్రుడిపై స్థావరం ఏర్పాటుచేయాలని చైనా వంటి దేశాలు పోటీపడుతున్న తరుణంలో ఆర్టెమిస్2 విజయం అమెరికాకు వ్యూహాత్మకంగా ఎంతో కీలకం. ఈ గెలుపు, భవిష్యత్తులో చంద్రుడిపై శాశ్వతమానవ స్థావరాల ఏర్పాటుకు, అక్కడి నుంచి అంగారకుడిపైకి ప్రయాణించడానికి బలమైన పునాది వేసింది.





## చర్చల తరుణంలో హార్ముజ్‌ను దాటిన తొలి గ్యాస్ ట్యాంకర్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** అమెరికా, ఇరాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన తర్వాత హార్మూజ్ జలసంధిని దాటిన భారత తొలి ఎల్పీజీ ట్యాంకర్‌గా జగ్ విక్రమ్ నిలిచింది. ఎల్పీజీ ట్యాంకర్ జగ్ విక్రమ్ గల్ఫ్ నుంచి భారీ ఎల్పీజీ లోడ్‌తో భారత్‌కు బయల్దేరింది. సురక్షితంగా హార్మూజ్ జలసంధిని దాటింది. శుక్రవారం అర్ధరాత్రి తర్వాత జలసంధిని దాటిన ఈ నౌక మధ్యాహ్నానికి గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లోకి ప్రవేశించింది. ఈ గ్యాస్ ట్యాంకర్ 20 వేల టన్నుల ఎల్పీజీని తీసుకురానుంది. జలసంధిని దాటడానికి అనుమతి కోసం జగ్ విక్రమ్ వారం రోజులకుపైగా గల్ఫ్ జలాల్లో ఎదురుచూసినట్లు షిప్పింగ్ డేటా నివేదికలు వెల్లడించాయి. ఈ ట్యాంకర్ ముంబైలోని గ్రేట్ ఈస్టర్న్ షిప్పింగ్ కంపెనీ యాజమాన్యానికి చెందినదిగా తెలుస్తున్నది. మరో 15 భారత రిజిస్టర్డ్ నౌకలు పర్షియన్ గల్ఫ్‌లోనే ఉన్నాయని, త్వరలో అవి కూడా ఇదే మార్గం గుండా భారత్‌కు చేరుకునే అవకాశం ఉందని నివేదికలు పేర్కొన్నాయి. ఆ 15 నౌకల్లో ఒకటి ఎల్పీజీ గ్యాస్ ట్యాంకర్, నాలుగు ముడి చమురు ట్యాంకర్లు, ఒక ఎల్ఎన్‌జీ ట్యాంకర్, ఒక రసాయన ఉత్పత్తుల ట్యాంకర్, మూడు కంటైనర్ నౌకలు, రెండు బల్క్ క్యారియర్లు, మూడు ఇతర నౌకలు ఉన్నట్లు తెలుస్తున్నది.

## అమెరికా ఉపాధ్యక్షుడి విమానానికి ఎఫ్-16 విమానాల రక్షణ



**ఇస్లామాబాద్; ఏప్రిల్ 11:** ఇరాన్‌తో శాంతిచర్చల కోసం పాకిస్తాన్‌కు బయలుదేరిన అమెరికా ఉపాధ్యక్షుడు జెడివాన్స్ బృందానికి ఎఫ్ 16 యుద్ధవిమానాలు రక్షణగా నిలిచాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల దృష్ట్యా అమెరికా నుంచి వాన్స్ బృందానికి రక్షణగా పాక్ తమ ఎఫ్ 16 యుద్ధ విమానాలను పంపింది. పశ్చిమాసియాలో యుద్ధానికి రెండు వారాలు విరమణ ప్రకటించిన ఇరాన్, అమెరికా చర్చలకు సిద్ధమయ్యాయి. ఇరాన్ ప్రతినిధులతో దౌత్యపరమైన చర్చల కోసం యూఎస్ఏ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తో కూడిన బృందం శుక్రవారం రాత్రి అమెరికా యుద్ధ విమానం బోయింగ్ లో పాకిస్థాన్ బయల్దేరింది. వాన్స్ టీమ్ ప్రయాణిస్తున్న విమానానికి రక్షణగా పాక్ తమ ఎఫ్16 యుద్ధ విమానాలను పంపింది. ఏకంగా ఐదు విమనాలు ఎస్కార్ట్‌గా ఉండి బోయింగ్‌సి 32ఎను సురక్షితంగా ఇస్లామాబాద్‌కు తీసుకొచ్చాయి.

## ఇరాన్‌పై దాడిచేయాలని ఒత్తిడిచేసిన నెతన్యాహు

### అమెరికా మాజీ విదేశాంగ మంత్రి జాన్ కెర్రీ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16:** ఇరాన్‌పై దాడి చేయాలని అమెరికాపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యహూ అనేకసార్లు వత్తిడి చేసినట్లు అమెరికా మాజీ విదేశాంగ మంత్రి జాన్ కెర్రీ సంచలన వ్యాఖ్యలుచేసారు. అమెరికా మాజీ అధ్యక్షులపైన కూడా గతంలో ఒత్తిడి జరిగినట్లు ఆయన చెప్పారు. కానీ నెత న్యహూ ప్రెజర్‌కు ట్రంప్ ఒక్కరే ఒప్పుకున్నారని తెలిపారు. ద బ్రీఫింగ్ విత్ జెన్ సాకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్య లు చేశారు. నెతన్యహూతో అనేక సార్లు చర్చలు జరిపానని, ఆ సమయంలో ఇజ్రాయెల్ ప్రధాని అమెరికాపై వత్తిడి తెచ్చేవారని, ఇరాన్‌పై మిలిటరీ చర్యలు తీసుకోవాలని అమెరికాను కోరేవారన్నారు. ఇరాన్‌పై అమెరికా దాడి చేయాలన్న ఆకాంక్ష నెత న్యహూలో ఉన్నట్లు కెర్రీ పేర్కొన్నారు. ఇరాన్‌పై దాడి అంశం గురించి గతంలో మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామాతోనూ నెతన్యహూ నేరుగా చర్చించినట్లు చెప్పారు. కానీ ఆ ప్రతిపాదనను ఒబామా వ్యతిరేకించినట్లు కెర్రీ తెలిపారు. ఒబామా తిరస్కరించారు.. జో బైడెన్ తిరస్కరించారు ప్రెసిడెంట్ జార్జ్ బుష్ తిరస్కరించారు. పెసిడెంట్ ట్రంప్ మాత్రమే ఇరాన్‌పై దాడులకు అంగీకరించినట్లు కెర్రీ తెలిపారు. ఇరానీ ముఖ్య నేతలను హతమార్చి, అధికార మార్పిడిచేసి, ఇరాన్ మిలిటరీని ధ్వంసం చేయాలన్న ఆలోచన నెతన్యహూకు ఉన్నట్లు ఆయన చెప్పారు. గతంలో ఇజ్రాయెల్ , అమెరికా అధికారులతో జరిగిన చర్చల సమయంలో నెత న్యహూ ఇవే ప్రతిపాదనలు చేసినట్లు కెర్రీ పేర్కొన్నారు.



## పార్కింగ్ ప్రాంతంలో ల్యాండ్ అయిన మంత్రి హెలికాప్టర్

**ముంబై, ఏప్రిల్ 11:** ఒక మంత్రికి ప్రమాదం తప్పింది. ఆయన ప్రయాణించిన హెలికాప్టర్ నిర్దేశించిన హెలిప్యాడ్‌ను దాటి వెళ్లింది. సమీపంలోని వాహనాల పార్కింగ్ స్థలంలో అది ల్యాండ్ అయిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మహారాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ఛగన్ భుజ్‌బల్ శనివారం పూణే జిల్లాలో పర్యటించారు. ఖాన్వాడి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొనేందుకు హెలికాప్టర్‌లో చేరుకున్నారు. మంత్రి ఛగన్ భుజ్‌బల్ ప్రయాణించిన హెలికాప్టర్ హెలిప్యాడ్‌ను దాటి వెళ్లింది. హెలికాప్టర్ రోటర్ల వల్ల గాలిలోకి దుమ్ము ఎగజిమ్మింది. దీంతో పైలట్‌కు ఏమీ కనిపించకపోవడంతో ల్యాండింగ్ ప్రదేశాన్ని దాటించాడు. గోడ అవతల ఖాళీగా ఉన్న వాహనాల పార్కింగ్ స్థలంలో ఆ హెలికాప్టర్‌ను ల్యాండ్ చేశాడు. ఈ సంఘటన వల్ల ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరుగలేదు. మరోవైపు పోలీస్ అధికారులు వెంటనే ఆ హెలికాప్టర్ వద్దకు చేరుకున్నారు. తప్పుగా ల్యాండింగ్ చేసిన విషయాన్ని పైలట్‌కు తెలియజేశారు. ఈ నేపథ్యంలో ఆ హెలికాప్టర్‌ను నిర్దేశిత హెలి ప్యాడ్‌కు తరలించి ల్యాండ్ చేశారు. ఈ సంఘటన వల్ల ఏర్పడిన అంతరాయం తర్వాత మంత్రి ఛగన్ భుజ్‌బల్ తన కార్యక్రమాలను కొనసాగించారు.

## ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబాకు తీవ్రగాయాలు

### ముఖం, కాలిన గాయాలకు చికిత్స తీసుకుంటున్న ఖమేనీ



**దుబాయ్, ఏప్రిల్ 11:** అమెరికాఇజ్రాయెల్ దళాలు జరిపిన దాడిలో ఇరానీ కొత్త సుప్రీంనేత మొజ్తాబా ఖమేనీ గాయపడ్డ విషయం తెలిసిందే. అయితే అతనికి ముఖానికి, కాళ్లకు తీవ్ర గాయాలు అయినట్లు తెలుస్తోంది. మొజ్తాబా ముఖం పూర్తిగా దెబ్బతిన్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు చెబుతున్నాయి. ఫిబ్రవరి 28వ తేదీన టెహ్రాన్‌పై జరిగిన వైమానిక దాడిలో ఇరాన మాజీ సుప్రీం నేత అయుతుల్లా అలీ ఖమేనీ మృతిచెందగా అదే దాడిలో మొజ్తాబా ఖమేనీ గాయపడ్డారు. యుద్ధ పరిణామాల నేపథ్యంలో ఇరానీ సుప్రీంనేతగా బాధ్యతలు తీసుకున్న మొజ్తాబా ఖమేనీ ఇంకా గాయాలు నుంచి కోలుకుంటున్నట్లు అతనికి సన్నిహితంగా ఉన్న ముగ్గురు వ్యక్తులు తెలిపారు. దాడిలో మొజ్తాబా ముఖం చాలా వరకు దెబ్బతిన్నదని, అలాగే ఓ కాలుకు తీవ్ర గాయమైనట్లు ఆ ముగ్గురు వెల్లడించినట్లు తెలుస్తోంది. గాయాల నుంచి కోలుకుంటున్న 56 ఏళ్ల మొజ్తాబా ఆ వ్యక్తుల ప్రకారం మెంటల్‌గా చాలా షార్ప్‌గా ఉన్నట్లు తెలిసింది. సీనియర్ అధికారులతో మొజ్తాబా ఆడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతున్నట్లు తెలిసింది. నిర్ణయాత్మక అంశాల్లోనూ అతను తన అభిప్రాయాలను వెల్లడిస్తున్నట్లు తెలిపారు. ఇజ్రాయెల్అమెరికా దళాలతో జరుగుతున్న యుద్ధంతో పాటు వాషింగ్టన్ ప్రతినిధులతో జరుగుతున్న శాంతి చర్చలను కూడా మొజ్తాబా అడిగి తెలుసుకుంటున్నట్లు చెబుతున్నారు. సుప్రీంనేతగా ఎన్నికైన మొజ్తాబా ఆరోగ్యం కుదుటపడిన తర్వాత మళ్లీ పరిపాలన కొనసాగిస్తారా లేదా అన్న అంశం అస్పష్టంగానే ఉంది.

## మొజ్తబా ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్నారు..

### ఛాన్స్ వస్తే ట్రంప్‌ను హత్యచేయడానికి వెనుకాడరు: ఇయాన్ బ్రెమ్మర్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** అమెరికా, ఇరాన్ ఇరు దేశాల మధ్య అస్థిరంగా కొనసాగుతున్న కాల్పుల విరమణ అంత సులభం ఏమీ కాదని అనేక అంశాలు దీనికి అడ్డుతగిలే ప్రమాదం ఉందని ప్రముఖ అంతర్జాతీయ రిస్క్ అనలిస్ట్, యూరేషియా గ్రూప్ వ్యవస్థాపకుడు ఇయాన్ బ్రెమ్మర్ హెచ్చరించారు. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మోజ్తాబా ఖమేనీ ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్నారని, ఇదే శాంతి ప్రక్రియకు అతిపెద్ద సవాలుగా మారవచ్చని బ్రెమ్మర్ అభిప్రాయపడ్డారు. అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో తన తండ్రి అలీ ఖమేనీతో పాటు కుటుంబ సభ్యులను కోల్పోయిన మోజ్తాబా ప్రతీకారం తీర్చుకోవాలనే బలమైన ఆకాంక్షతో ఉన్నారని తెలిపారు. అవకాశం వస్తే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను హత్య చేయడానికి ఆయన ఒక్క క్షణం కూడా ఆలోచించరు. ఆయన కేవలం హేతుబద్ధంగా కాకుండా ప్రతీకారం, ఆగ్రహంతో నిర్ణయాలు తీసుకుంటున్నారని బ్రెమ్మర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ చర్చలు విఫలమవడానికి మరికొన్ని కారణాలను కూడా ఆయన వివరించారు. ఇరాన్ వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియం మొత్తాన్ని తొలగించాలని అమెరికా పట్టుబట్టడం, లెబనాన్‌లోని హెజ్బొల్లా వంటి తమ అనుకూల గ్రూపులకు ఇరాన్ మద్దతు ఆపాలని షరతు పెట్టడం వంటివి ప్రతిష్టంభనకు దారితీయవచ్చన్నారు.ఇరాన్‌లోని స్థానిక మిలిటరీ కమాండర్లపై కేంద్ర నాయకత్వానికి పూర్తి నియంత్రణ ఉందా అన్నది కూడా సందేహమేనని తెలిపారు.

# రజనీకాంత్, ధనుష్ ఇళ్లకు బాంబు బెదరింపులు

**చెన్నై, ఏప్రిల్ 11:** తమిళ సినీ పరిశ్రమకి చెందిన ఇద్దరు అగ్ర నటుల ఇళ్లలో బాంబులు పెట్టినట్లు వచ్చిన సందేశం చెన్నై నగరాన్ని ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది. తమిళనాడు డీజీపీ కార్యాలయానికి శనివారం వచ్చిన ఒక బెదిరింపు ఈమెయిల్ పోలీసులకు ముచ్చెమటలు పట్టించింది. పోయెస్ గార్డెన్‌లోని సూపర్ స్టార్ రజనీకాంత్ నివాసంలో, అల్వార్‌పేటలో ఉన్న హీరో ధనుష్ నివాసంలో బాంబులు అమర్చామని, ఏ క్షణమైనా పేలవచ్చని ఆ బెదిరింపు మెయిల్‌లో పేర్కొన్నారు. ఈ సమాచారం బయటకు రావడంతో ఒక్కసారిగా అభిమానుల్లో తీవ్ర ఆందోళన మొదలైంది. ఘటనను తీవ్రంగా పరిగణించిన పోలీసులు వెంటనే బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లతో కలిసి రంగంలోకి దిగారు.



ఇద్దరు నటుల నివాసాల వద్దకు చేరుకున్న భద్రతాదళాలు సుమారు గంటన్నరపాటు క్షుణ్ణంగా సోదాలు నిర్వహించాయి. ఇంటి లోపల, గార్డెన్ ప్రాంతం, పరిసరాల్లో అణువణువూ గాలించారు. కానీ ఎక్కడా ఎలాంటి పేలుడు పదార్థాలుకానీ, అనుమానాస్పద వస్తువు కానీ లభించలేదు. చివరకు అది ఒక ఫేక్ మెయిల్ అని అధికారులు నిర్ధారించడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కేవలం భయాందోళనలు సృష్టించేందుకే ఎవరో ఆకతాయిలు ఈ పనికి ఒడిగట్టినట్లు పోలీసులు భావిస్తున్నారు. గతంలోనూ విజయ్, అజిత్ వంటి ప్రముఖుల ఇళ్లకు ఇలాంటి బెదిరింపులు ఎదురైన సందర్భాలు ఉన్నప్పటికీ ఈసారి నేరుగా డీజీపీ కార్యాల యానికే మెయిల్ రావడం చర్చనీయాంశంగా మారింది. ఈమెయిల్ పంపిన వ్యక్తి ఎవరు ఏ ఐపీ అడ్రస్ ద్వారా ఈ మెయిల్ పంపారనే కోణంలో సైబర్ క్రైమ్ విభాగం ఆరా తీస్తోంది. తప్పుడు సమాచారంతో ప్రజలను, పోలీసు యంత్రాంగాన్ని ఇబ్బందులకు గురిచేసే వారిపై ఉక్కుపాదం మోపుతామని ఉన్నతాధికారులు హెచ్చరించారు. ముందుజాగ్రత్త చర్యగా రజనీ కాంత్, ధనుష్ నివాసాల వద్ద అదనపు భద్రతను ఏర్పాటుచేశారు.

# నిర్బంధపు నమాజ్ ఫిర్యాదుపై ఏడుగురు అరెస్టు

**నాసిక్, ఏప్రిల్ 11:** మహారాష్ట్రలోని నాసిక్‌లో ఓ మల్టీనేషనల్ ఐటీ కంపెనీలో అత్యంత దారుణమైన ఘటన వెలుగు చూసింది. ఉద్యోగినులపై లైంగిక వేధింపులు, మానసికంగా హింసించడం, బలవంతంగా నమాజ్ చేయించడం, బీఫ్ తినిపించడం, మత మార్పిడికి యత్నించడం వంటి తీవ్రమైన ఆరోపణలు ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.

ఈ కేసుకు సంబంధించి కంపెనీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (హెచ్‌ఆర్) సహా ఏడుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. 2022 నుంచి 2026 మధ్య కాలంలో ఈ దారుణాలు జరిగినట్లు 8 మంది మహిళా ఉద్యోగినులు ఫిర్యాదు చేశారు. ఉద్యోగ భద్రత పేరుతో మభ్యపెట్టి, తమ ఫోటోలు, వీడియోలు తీసి బ్లాక్‌మెయిల్ చేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. లైంగిక వేధింపులకు పాల్పడటమే కాకుండా, మతపరమైన మనోభావాలను దెబ్బతీసేలా ప్రవర్తించారని ఆరోపించారు. వీరితో పాటు మరో పురుష ఉద్యోగి కూడా తన మత విశ్వాసాలను కించపరిచారంటూ ఫిర్యాదు చేయడం గమనార్హం. బాధితుల ఫిర్యాదుల మేరకు 2026 మార్చి 26 నుంచి పోలీసులు మొత్తం 9 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. కేసు తీవ్రత దృష్ట్యా, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (క్రైమ్) సందీప్ మిట్కే నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేశారు.

అరెస్ట్ అయిన ఏడుగురిలో హెచ్‌ఆర్ మేనేజర్‌ను ఏప్రిల్ 13 వరకు పోలీస్ కస్టడీకి, మిగిలిన ఆరుగురిని 14 రోజుల జ్యూడీషియల్ కస్టడీకి కోర్టు పంపింది. మరో ఐదుగురిని ప్రొడక్షన్ వారంట్‌పై కస్టడీలోకి తీసుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటనపై మహారాష్ట్ర మంత్రి గిరీష్ మహాజన్ తీవ్రంగా స్పందించారు. బాధితులను బలవం తంగా నమాజ్ చేయించి, బీఫ్ తినిపించారని, ఈ ఫిర్యాదులపై సీనియర్ ఉద్యోగులు చర్యలు తీసుకోనందున వారిపైనా కేసులు నమోదు చేశామని తెలిపారు.

ఇది కేవలం ఒక్క కంపెనీకే పరిమితం కాదని, కార్పొరేట్ సంస్థల్లో ఇదో పెద్ద రాకెట్ అయ్యుండవచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఈ ఘటనను తీవ్రంగా ఖండించి, పోలీసుల తక్షణ చర్యను ప్రశంసించారు. జిల్లా కలెక్టర్ ఆయుష్ ప్రసాద్ ఆదేశాల మేరకు కంపె నీలో లైంగిక వేధింపుల నివారణ (పోష్) చట్టం అమలుపై విచారణ ప్రారంభమైంది.

సుమారు 300మంది ఉద్యోగులున్న ఈ కంపెనీలో మరిన్ని అరెస్టులుజరిగే అవకాశం ఉందని పోలీసులు భావి స్తున్నారు. సిట్ బృందం అన్ని కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేసింది.



12-4Pg6exHMNWJQE.qxd:12-4Pg6exHMNWJQE.qxd 1/1/02 5:59 AM Page 1



## తండ్రి మృతిని జగన్ రాజకీయాలకు వాడుకున్నారు : హోంమంత్రి అనిత

**విజయవాడ,ఏప్రిల్ 11, ప్రభాతవార్తప్రతినిధి:** విభజన వేళ సోనియాతో లాలూచీ పడి జగన్ బెయిల్ తెచ్చుకున్నారని హోంమంత్రి అనిత అన్నారు. ఈ మేరకు మంత్రి కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేసారు. తండ్రి మృతిని రాజకీయాలకు వాడుకున్నారని, డబ్బు సంపాదించారని ఆరోపించారు. తన కోసం పాదయాత్ర చేసిన షర్మిలనే జగన్ పక్కన పెట్టారన్నారు. రాజకీయాల కోసం తల్లిని, చెల్లిని కూడా జగన్ వాడుకున్నారని ధ్వజమెత్తారు. సినిమా చూపిస్తానన్న జగన్‌కు ప్రజలు పెద్ద సినిమా చూపించారని అన్నారు. విశాఖలో ఖాళీ స్థలం ఉంటే కబ్జా చేశారని, పెట్టుబడి దారులు వెనక్కి వెళ్లి పోయారన్నారు. జగన్ నైజం ప్రజలకు తెలియాలని ఆమె వ్యాఖ్యానించారు. పార్టీ పేరు "వి వి గన్" అని పెట్టుకుంటే మంచిదని ఎద్దేవా చేశారు. ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో మావిగన్ పేరు ఎందుకు పెట్టుకోలేదని ప్రశ్నించారు. నూడుల్స్ పాయింట్ ను పరిశ్రమ అనే వారు, గుడ్డు పొదిగితే పారిశ్రామిక వేత్తలు వస్తారు అని మాట్లాడిన మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ నాయకుడు మార్గంలో వెళ్తున్నారన్నారు.

గాజువాకలో హత్యకి గురైన మోనిక తల్లి తండ్రులు తనను కలిశారన్న మంత్రి ఆ కేసు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నామన్నారు. మోనిక హత్యపై అనుమానాలున్నాయని వారి కుటుంబ సభ్యులు చెప్పారని ఆ కోణంలో పరిశీలిస్తామన్నారు.



నూతన ఉపాధి హామీ చట్టాన్ని వ్యతిరేకిస్తూ పాదయాత్ర చేస్తున్న సిపిఐ నేతలు

# ఉపాధి హామీ నూతన చట్టాన్ని వ్యతిరేకిద్దాం

### సిపిఐ పాదయాత్రకు వైసిపి నేతల సంఘీభావం

**బత్తలపల్లి , ఏప్రిల్ 11 ప్రభాతవార్త** దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో కరువు న పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో కూలీల బాగోగుల కోసం 20 సంవత్సరాల క్రితం తీసుకువచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తున్నాయని, దానిని వ్యతిరేకిస్తూ ఉద్యమిద్దామని వైసిపి,సిపిఐ నేతలు అన్నారు. శనివారం శ్రీసత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలంలోని కాటి కోటేశ్వర క్షేత్రం నుండి పాదయాత్ర రెండవ రోజు లింగారెడ్డిపల్లి, అనంతసాగరం, మాల్యవంతం మీదుగా కొనసాగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టంను నిర్వీర్యం చేస్తుండడాన్ని వ్యతిరేకిస్తూ సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ చేపట్టిన పాదయాత్రకు అనంతపురం జిల్లా వైసీపీ అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, మాజీ మంత్రి సాకే శైలజనాథ్, ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపీ రంగయ్య, అనంతపురం తాజా మాజీ మేయర్ వసీం, తదితరులు సంఘీభావం తెలిపి పాదయాత్రలో పాల్గొన్నారు. పాదయాత్ర మార్గ మధ్యం లింగారెడ్డిపల్లి గ్రామంలో ప్రజలు కూలీలను ఉద్దేశించి కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, అనంత వెంకట్రామిరెడ్డి, సాకే శైలజ నాథ్, బికెఎంయు జాతీయ ప్రధాన కార్యదర్శి గుల్జార్ సింగ్ గురియ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య తదితరులు మాట్లాడుతూ కరువు పరిస్థితులను ఎదుర్కోవడానికి, వలసల నివారణకు తీసుకువచ్చిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తూట్లు పొడుస్తున్నాయని ధ్వజమెత్తారు. 20 ఏళ్ల క్రితం తీవ్ర కరువు దుర్భర పరిస్థితులలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం కూలీలకు ధైర్యం, భరోసా కలిపిస్తూ హక్కులతో కూడిన చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. నేడు ఆ చట్టాన్ని రద్దుచేసి కూలీల హక్కులను కాల రాస్తున్నారని విమర్శించారు. కూలీలు ఇతర రాష్ట్రాలకు వలసలు వెళుతూ, పనులు లేక భూగర్భజరాలు అడుగంటి, పంటల దిగుబడి దక్కక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితులలో ఉపాధి హామీ పథకం అన్ని వర్గాలలో భరోసా నింపిందన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా రైతులు పోరాడుతుంటే రైతులను కాల్చి చంపించిన చరిత్ర చంద్రబాబుది అన్నారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చిన రాష్ట్రంలో కరువు నెలకుంటుందని, చంద్రబాబు కరువు కవల పిల్లలని ఎద్దేవా చేశారు. రెండేళ్ల కాలంలోనే రాష్ట్ర ప్రభుత్వం లక్షల కోట్లు అప్పు చేసిందని ఉపాధి హామీ పథకంలో కూలీలకు 40 శాతం నిధులు చెల్లించకుండా ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు.

గతంలో ఉపాధి హామీ పథకానికి 90 శాతం నిధులను కేంద్రం అందిస్తుండగా నూతన చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 60 40 పద్ధతిని పలు రాష్ట్రాలు వ్యతిరేకించాయని ఏపీలో కూడా చంద్రబాబు నాయుడు వ్యతిరేకించాలని హితవు పలికారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారములోకి వచ్చిన తర్వాత వందరోజుల పని దినాలు కూడా కల్పించలేని పరిస్థితి నెలకొందన్నారు. గత ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా కేలం 2 లక్షల 15 వేల కుటుంబాలకు మాత్రమే వంద రోజులు పని దినాలు కల్పించారని అనంతపురం జిల్లాలో 12 వేల కుటుంబాలకు మాత్రమే వంద రోజులు పని దినాలు కల్పించారని పేర్కొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి:మంత్రి కొలుసు పార్థసారధి



**ఏలూరు, ఏప్రిల్ 11: ( ప్రభాత వార్త)** సామాజిక తత్వవేత్త, నవయుగ వైతాళికుడు మహత్మా జ్యోతిరావు పూలే అని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. స్థానిక వైయంహెచ్ఏ హాలులో శనివారం మహాత్మా జ్యోతిబాపూలే 200వ జయంతి వేడుకలు మరియు బిసి కులాల జెఏసి 6వ వార్షికోత్సవంలో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు మంత్రి కొలుసు పార్థసారధి ముఖ్యఅతిథిగా పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ సామాజిక కార్యకర్తగా, వర్ణవివక్షకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటాలను, చేసిన కృషిని కొనియాడారు. పూలే సమాజానికి చేసిన సేవలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు అడుగులు వెయ్యాలని అన్నారు. 200 సంవత్సరాలు అయినను ఈరోజుకి ఆయనను గుర్తుపెట్టుకుని జయంతిని ఇంత ఘనంగా జరుపుకుంటున్నామంటే ఆయన గొప్పతనం ఏమిటో అర్థం అవుతుందని అన్నారు. ఒక సామాన్యుడిగా ప్రస్థానాన్ని మొదలుపెట్టి వర్ణవివక్షపై ఉప్పెనలా పోరాడిన పూలే చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని నమ్మిన పూలే, నేటి ప్రభుత్వాలు విద్యావిధానాలకు పెద్దపీట వేశాయని అన్నారు. మహిళలు విద్యకోసం అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప విప్లవ కారుడని గుర్తుచేశారు. అసమానతలుపై పోరాడి సమాజంలో అణగారిన వర్గాలకు సామాజిక న్యాయం చేకూరాలని పరితపించిన ఆదర్శమూర్తి అని శ్లాఘించారు. ఆయన చూపిన బాటలో నడుస్తూ ఆయన ఆశయాలను నిజం చేయడమే మనం ఆ మహనీయునికి ఇచ్చే నిజమైన ఘననివాళి అని పిలుపునిచ్చారు. పూలే ఆశయాలను ఆచరణలో పెట్టి సమానత్వ సమాజ నిర్మాణానికి మనమంతా కలిసికట్టుగా కృషి చేద్దామని అన్నారు. వడ్డే ఓబన్న ఎంతో పోరాటం చేశారని కాని చరిత్రలో సరైన గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్వార్థం లేని నాయకులు సంఘానికి, సమాజానికి మంచి సేవలు అందించగలరని అన్నారు. బిసిలకు మంచి చెయ్యాలనే తపన ముఖ్యమంత్రికి ఉందని, అందుకు అనుగుణంగా బీసీ వర్గాలకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు. పారిశ్రామిక, వాణిజ్య రంగం, కాంట్రాక్టర్లులో ఎస్సీలు, బిసిలు లేరని వీటిల్లో కూడా అవకాశాలు పొందవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు, ఆస్తిలో సమాన హక్కులు కల్పించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసిందని, రిజర్వేషన్ తగ్గించడం వలన చట్టసభల్లో, స్థానిక సంస్థల్లో 17 వేలు మందికి అవకాశాలు లేకుండా పోయాయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు లక్షల కోట్లు రాష్ట్రానికి పెట్టుబడును తీసుకువస్తున్నారని వాటిలో ఎస్సీలకు, బీసీలకు విద్యా, ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో 50 శాతం తగ్గకుండా అమలు చేసేందుకు ప్రత్యేక దృష్టిపెట్టారని అన్నారు. బిసి కులాలు జెఏసి రాష్ట్ర నాయకత్వానికి అవసరమైన సహాయ, సహకారాలు అందించుటకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, వ్యక్తిగతంగా నా వంతు బాధ్యతను నెరవేర్చుతానని అన్నారు.

## స్వర్ణాంధ్ర ప్రదేశ్‌కి సిఎం చంద్రబాబు కృషి

### చిత్తూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి మునిభాస్కర్‌రాజు



**విజయపురం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధన కోసం ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని చిత్తూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి మునిభాస్కర్‌రాజు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన విజయపురంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధన కోసం ఏపీ సీఎం చంద్రబాబు తీసుకొస్తున్న సంస్కరణలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖ్యాతిని ఇనుమడింప చేస్తాయన్నారు. వైసీపీ అధినేత జగన్ మావిగన్ అనే అంశాన్ని తెరపైకి తెచ్చిన నేపథ్యంలో ఆయన స్పందించారు. ఎన్‌డీఏ సర్కార్ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రపంచ స్థాయి ప్రమాణాలతో రాజధానిని నిర్మించి, తెలుగు జాతి ఔన్నత్యాన్ని చాటి చెప్పాలనే ధృడ సంకల్పంతో ముందుకు సాగుతుంటే ఓర్వలేని ప్రతిపక్షాలు ఈ రకమైన విమర్శలు చేయడం తగదన్నారు. అమరావతి రాజధాని కావాలని, దీనికి సంబంధించి వేల ఎకరాలు అవసరమని చెప్పిన వారు ఇప్పుడు ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, తమరాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను మభ్యపెట్టడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. 2014లో జరిగిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన, తీవ్ర ప్రతికూలతలకు దారి తీసిన నేపథ్యంలో 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం విభజన చట్టంలో పొందుపరచిన హామీలను, ఎన్‌డీఏ సర్కార్ సహకారంతో సాధిస్తోందని ఆయన తెలిపారు. ఏపీ సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని రెండు కళ్లగా భావించి సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు చేరువ చేస్తూ ఓ ప్రణాళిక బద్ధంగాప్రజలకు సు పరిపాలన అందించడం తమ అందరికి గర్వకారణంగా ఉందన్నారు.

## కెజిబివి దరఖాస్తు గడువు పొడిగింపు

**విజయవాడ,ఏప్రిల్ 11,ప్రభాతవార్తప్రతినిధి:** కెజిబివి దరఖాస్తుల గడువును మరోసారి పొడిగిస్తున్నట్లు సమగ్రశిక్ష డైరెక్టరు బి శ్రీనివాసరావు వెల్లడించారు. 6, 11 తరగతుల్లో ప్రవేశాల కోసం, 7, 8, 9, 10, 12 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం బాలికల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను సమగ్రశిక్ష స్వీకరించిన విషయం తెలిసిందే. ఏప్రిల్ ఒకటితో ముగిసిన గడువును ఈ నెల 10వ తేదీ వరకు తొలుత పొడిగించగా, ఈ నెల 20వ తేదీ వరకు మరోసారి పొడిగిస్తున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇప్పటి వరకు దరఖాస్తు చేయనివాళ్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఆన్‌లైన్ ద్వారా వచ్చిన వాటిని మాత్రమే పరిగణిస్తామని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ ద్వారా సమాచారం అందుతుందని తెలిపారు. ఏవైనా సమస్యలు, సందేహాలకు 7993329115, 70750 39990 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

## స్వీపర్‌పై టిడిపి కార్యకర్త దాడి

### స్పృహతప్పడంతో ఆసుపత్రికి తరలింపు

**రాజాం (విజయనగరం జిల్లా), ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** మహిళపై రాజాం పట్టణానికి చెందిన టీడీపీ కార్యకర్త రెచ్చిపోయి అధికార పార్టీ నేతల అండదండలు తనకు దండిగా ఉన్నాయని విర్రవీగుతూ స్వీపర్‌పై విద్యార్థులు, టీచర్ల సమక్షంలోనే విచక్షణారహితంగా దాడి చేశాడు. కాలితో స్పృహ తప్పి పడిపోయే వరకు తన్నాడు. అక్కడి పాఠశాల టీచర్లు అడ్డుకుని 108లో ఆమెను ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఆమె పోలీసులను ఆశ్రయించడంతో వివరాలు వెలుగులోకి వచ్చాయి. విజయనగరం జిల్లా రాజాం సారధి రోడ్డులో ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో సారధి గ్రామానికి చెందిన నిర్మల స్వీపర్‌గా పని చేస్తోంది. అదే గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త అదపా శ్రీను పాఠశాల వద్దకు వచ్చి పాఠశాల హెచ్‌ఎం లీలా మాధురి సమక్షంలోనే స్వీపర్‌పై దాడికి పాల్పడ్డాడు. వీరిద్దరి మధ్య బ్యాంకు రుణానికి సంబంధించి వివాదం ఉండడంతో ఈ దాడి జరిగినట్లు బాధితురాలు రాజాం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గతంలో తన భర్త పేరుమీద బ్యాంకులో శ్రీను రుణంతీసుకున్నారని భర్త మృతి చెందారన్నారు.

## విజయవాడ కృష్ణలంక పబ్లిక్ టాయిలెట్‌లో పసిబిడ్డ

**విజయవాడ,ఏప్రిల్ 11, ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో ఓ అమానుష ఘటన తీవ్ర కలకలం రేపింది. కన్నపేగు బంధాన్ని మరిచిన ఓ మహిళ, ముక్కుపచ్చలారని పసిబిడ్డను పబ్లిక్ టాయిలెట్‌లో వదిలి వెళ్లిపోయింది. నగరంలోని కృష్ణలంక ప్రాంతంలో వెలుగు చూసిన ఈ సంఘటన స్థానికంగా అందరినీ కలిచివేసింది. కృష్ణలంకలోని పబ్లిక్ టాయిలెట్‌కు ఓ మహిళ తన బిడ్డతో వచ్చింది. లోపలికి వెళ్లాక, పాపను కింద పడుకోబెట్టి, ఎవరికీ కనిపించకుండా ఉండేందుకు ఓ బకెట్‌ను అడ్డుగా పెట్టి అక్కడి నుంచి పరారైంది. కాసేపటి తర్వాత టాయిలెట్‌ను శుభ్రం చేసేందుకు వెళ్లిన శానిటరీ సిబ్బంది పాప ఏడుపు విని చూడగా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న కృష్ణలంక పోలీసులు పసికందును వైద్యం కోసం పాత ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం పాప ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా మహిళ ప్రయాణించిన ఆటోను గుర్తించి, డ్రైవర్‌ను విచారించారు. ఆమె ఆటోలో వచ్చి, పాపను వదిలేశాక నేరుగా రైల్వేస్టేషన్‌కు వెళ్లి ఓ రైలు ఎక్కి పారిపోయినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు.

ఆ మహిళ ఎవరు? ఆమె సొంత బిడ్డేనా? లేక మరేదైనా కారణం ఉందా? అనే కోణాల్లో పోలీసులు గాలిస్తున్నారు. ఇలాంటి ఘటనలు ఎదురైనప్పుడు వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్ 1098కి సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.

# ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి : సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

**విజయవాడ,ఏప్రిల్ 11,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాసమస్యలు పరిష్కరించాలని, ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా పోరాడుతామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో మూడు రోజులపాటు జరిగిన సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు ముగిశాయి. ఈ సందర్భంగా మూడు రోజులపాటు చర్చించి తీసుకున్న నిర్ణయాలను మీడియాకు వి.శ్రీనివాసరావు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ రాబోయే రోజుల్లో ఉద్యమాలు చేపట్టాలని సమావేశాల్లో నిర్ణయించినట్టు తెలిపారు. మహిళలకు నెలకు రూ.1,500 ఇస్తామని, నిరుద్యోగులకు భృతి ఇస్తామని ఇచ్చిన హామీలు ఇంతవరకు అమలు కాలేదన్నారు. జాబ్ కేలండర్ అని చెప్పి ఇచ్చిన హామీ మేరకు అమలు జరగలేదన్న అసంతృప్తి నిరుద్యోగుల్లో ఉందని తెలిపారు. కెజి బేసిన్‌లో వెలికితీస్తోన్న గ్యాస్‌లో 50 వాటా శాతం రాష్ట్రానికి ఇవ్వాలనే డిమాండ్‌తో ఈ నెల 16న రాజమండ్రిలో జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దళిత క్రిస్టియన్లను ఎస్‌సి జాబితా నుంచి తొలగించాలన్న అంశాన్ని సిపిఎం వ్యతిరేకిస్తోందని తెలిపారు. పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలమిస్తామన్న హామీని ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీలను అమలు చేయకపోవడంపై, ప్రజాసమస్యలపై మొదటి దశలో స్థానికంగానూ, రెండో దశలో రాష్ట్ర స్థాయిలోనూ ఉద్యమాలు నిర్మించాలని నిర్ణయించినట్టు వి.శ్రీనివాసరావు తెలిపారు.

## ఎఆర్ కానిస్టేబుల్ మృతి

### - అపస్మారక స్థితిలో ఉన్న కానిస్టేబుల్ వద్ద పురుగు మందు డబ్బా స్వాధీనం - అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు

**విజయవాడ కార్పొరేషన్,ఏప్రిల్ 11,ప్రభాతవార్త** పాయకాపురంలో నివసిస్తూ, ఎఆర్ హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న శ్రీనివాసనాయక్ మృతి చెందిన ఘటనపై కృష్ణలంక పోలీసులు అనుమానాస్పద మృతి క్రింద కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 9వ తేదీ సాయంత్రం శ్రీనివాసనాయక్ డ్యూటీకని బయలుదేరి వెళ్ళాడు. రాత్రి 10 గంటలకు అతని భార్య అతనికి ఫోన్ చేయగా ఆలస్యం అవుతుందని పేర్కొన్నాడని, తిరిగి 12 గంటలకు ఆమె ఫోన్ చేస్తే ఫోన్ లిఫ్ట్ చేయలేదని, ఉదయం 10 గంటలకు పోలీస్ క్వార్టర్స్ లో ఉన్న స్టాఫ్ ఫోన్ చేసి శ్రీనివాసనాయక్ రామాలయం వద్ద అపస్మారక స్థితిలో పడి ఉన్నాడని చెప్పగా అక్కడకు వెళ్ళారు. అపస్మారక స్థితిలో ఉన్న అతని పక్కన పురుగుమందు డబ్బాను గమనించారు. అతను ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడని అతనిని తీసుకువెళ్ళి దగ్గరలో ఉన్న రమేష్ హాస్పటల్‌కు తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం అతనిని 5వ నెంబరు రూట్లో ఉన్న రమేష్ ఆస్పత్రిలో జాయిన్ చేశారు. చికిత్స పొందుతూ శ్రీనివాసనాయక్ శనివారం ఉదయం మృతి చెందాడు. అతని భార్య నాగమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కృష్ణలంక పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. అతను ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాల గురించి పోలీసులు లోతుగా దర్యాప్తు చేపట్టారు.

## మంత్రి టిజి భరత్ విడియోపై 'ఎక్స్'లో మంత్రి లోకేష్ సరదా పోస్టు

**విజయవాడ ఏప్రిల్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** మంత్రి టీజీ భరత్ వ్యాయామం చేస్తూ బల్లపైకి ఎగురుతున్న వీడియోపై మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించేందుకు పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అడ్డంకులు అధిగమిస్తున్నారంటూ లోకేశ్ ఎక్స్ లో సరదా పోస్టు పెట్టారు. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా పెట్టుబడిదారులకు వేగవంతమైన సేవలు అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు.

రాష్ట్రాన్ని దేశంలోనే ఉత్తమ పెట్టుబడి గమ్యస్థానంగా నిలపాలనేది ప్రభుత్వం లక్ష్యమని లోకేశ్ స్పష్టం చేశారు.

# తిరుమల సమాచారం

## టిటిడి ట్రస్ట్‌లకు రూ.30లక్షలు విరాళాలు



**తిరుమల,ఏప్రిల్ 11ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ టిటిడి నిర్వహిస్తున్న పలు పథకాలు, ట్రస్ట్‌లకు దాతలు భారీగా విరాళాలందిస్తున్నారు. శనివారం ఉదయం కదిరికి చెందిన సిద్ధిసాయి రైస్ మిల్ యజమాని కె.వెంకటేష్ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు 10 లక్షలు, గోసంరక్షణ ట్రస్టుకు మరో 10 లక్షలు రూపాయలు విరాళాలందించారు. తిరుమలలో టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడును కలసి ఈ విరాళాల డిడిలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి పాల్గొన్నారు. అలాగే తిరుపతికి చెందిన లక్కీ ఫర్ యూ ఎగ్జిమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు శనివారం శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు 10,01,116 లక్షలు విరాళంగా అందించింది. ఆ సంస్థ ప్రతినిధులు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ.వెంకయ్య చౌదరికి విరాళం డిడి అందజేశారు.

## విద్యాజ్యోతి వెలిగించిన జ్యోతిబా పూలే

### - టిటిడి అదనపు ఇఒ వెంకయ్య చౌదరి



**తిరుమల,ఏప్రిల్ 11ప్రభాతవార్తప్రతినిధి:** మానవ సమాజాన్ని సంస్కరణల వైపు నడిపించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే అని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. తిరుపతి మహతిలో శనివారం టిటిడి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ పురోగతికి సామాజిక సంస్కరణలు అవసరమని గ్రహించిన జ్యోతిబా పూలే అణగారిన వర్గాల అభ్యున్నతికి విద్య, జ్ఞానం, ఆత్మవిశ్వాసం, స్వయం నియంత్రణ వంటి విలువలను పెంపొందించే దిశగా కృషి చేశారని తెలిపారు. సమాజంలో అసమానతలను తొలగించడానికి విద్యనే ప్రధాన మార్గంగా భావించి, ఆయన సతీమణి నుంచే విద్యా ప్రబోధాన్ని ప్రారంభించారని వివరించారు. ప్రతి కుటుంబంలో విద్యాభివృద్ధి ఉంటే వైరుధ్యాలు తగ్గుతాయని ఆయన చైతన్యం కల్పించారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన అదనపు జిల్లా జడ్జి జస్టిస్ జి. అర్చన , రాష్ట్ర సచివాలయ గెజిటెడ్ ఆఫీసర్స్ అధ్యక్షుడు కె.వి. కృష్ణయ్య, టిటిడి డిప్యూటీ ఇఒ (సంక్షేమం) ఏ. ఆనందరాజు, డాక్టర్ ఎన్. భీమన్న, వైద్యాధికారిణి కుసుమ కుమారి , అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకు ముందు శ్రీవారి చిత్రపటానికి పూజలు నిర్వహించి, మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. టిటిడి ఉద్యోగులు జ్యోతిబా పూలే జీవిత చరిత్రను నాటక రూపంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా 60 మంది ఉద్యోగులను మహాత్మా జ్యోతిబా పూలే అవార్డులతో సత్కరించారు.

## డిమాండ్ ఉన్నా పెరగని ఉత్పత్తి

### - టిటిడి అగరబత్తీల కోసం భక్తుల బారులు



**తిరుమల,ఏప్రిల్ 11ప్రభాత వార్తప్రతి నిధి:** పవిత్ర మైన తిరుమల ఆలయంతోబాటు టిటిడి తిరుపతి అనుబంధ ఆలయాల్లో స్వామి, అమ్మవార్లకు ప్రతిరోజూ సమర్పించే పవిత్రమైన వాడి పోయిన పూలమాలలతో తయారుచేస్తున్న టిటిడి అగరబత్తీలకు విపరీతమైన డిమాండ్ ఉంది. ప్రతిరోజూ ఏడురకాల బ్రాండ్లతో టిటిడి 3.50లక్షల ఏడు రకాల అగరబత్తీలను తిరుపతిలోని ఎస్వీ గోశాలలో ప్రత్యేక యంత్రాలతో తయారుచేస్తోంది. 45రూపాయలు, 85రూపాయలు ఆయా బ్రాండ్లను బట్టి ధరలు నిర్ణయించింది. 2021 సెప్టెంబర్‌లో తొలిసారిగా టిటిడి వాడిన పూలతో ప్రత్యేక అగరబత్తీలను తయారు చేసింది. చామంతి, గులాబీ, తామర పూల సుగంధాలతో ఈ అగరబత్తీలు పర్యావరణ అనుకూలమైనవి ,భక్తుల నుండి విపరీతమైన డిమాండ్ కలిగి ఉన్నాయి. ఏడుకొండలకు గుర్తుగా ఏడు వేర్వేరు సుగంధ ద్రవ్యాలతో దివ్యపాద, తంనానా, అభయహస్త, దివ్యసృష్టి,దివ్యదృష్టి, తుష్టి, ఏకంటి రకాలుగా ఈ అగరబత్తీలు లభిస్తున్నాయి. తిరుమల, తిరుపతిలోని టిటిడి కేంద్రాలు, విష్ణు నివాసం, పద్మావతి పరిణయ వేదిక ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో లభిస్తాయి. ఆన్‌లైన్‌లో కొనుగోలు చేయడానికి కూడా అందుబాటులో ఉన్నాయి. ఇప్పటికే భారీగా డిమాండ్ ఉండటంతో భక్తులు తిరుమలకు వస్తే అగరబత్తీలను కొనుగోలుచేసుకుని వెళుతున్నారు. శనివారం అందునా భక్తుల రద్దీ వేళ తిరుమల,తిరుపతిలో టిటిడి అగరబత్తీలు స్టాక్ లేకపోవడంతో భక్తులు మధ్యాహ్నం వరకు నిరీక్షించి తిరుగుముఖం పట్టారు. ఇటీవల టిటిడి జెఇఒ డాక్టర్ ఎ.శరత్ తిరుపతిలో ఎస్వీగోశాలలో అగరబత్తీల తయారీ ప్రక్రియ, నాణ్యత ప్రమాణాలు, ముడిసరుకు వినియోగం, ప్యాకేజింగ్ విధానం తదితర అంశాలను పరిశీలించారు. ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింత పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## యేడాదిలోనే తిరుమలలో అదనంగా 1.76 కోట్ల లడ్డూల అమ్మకాలు

### - నాణ్యతతో లడ్డూకు పెరిగిన డిమాండ్

**తిరుమల,ఏప్రిల్ 11ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల దేవుడు భోజనప్రియుడుగా కూడా భక్తులు పేర్కొంటారు. స్వామివారికి ముప్పూటలా నివేదించే పలు రకాల ప్రసాదాల్లో లడ్డూలంటేనే శ్రీవారికి ఎంతో ఇష్టమని అర్చకుల మాట. ఇష్టదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత భక్తులు అంతటిపవిత్రంగా భావించే లడ్డూల అమ్మకాలకు డిమాండ్ పెరిగింది. ఇప్పుడు ఎంతో నాణ్యతతో,రుచిగా లడ్డూలు తయారవడమే ఇందుకు నిదర్శనం. ప్రసాదంగా లడ్డూలను తమవెంట పవిత్రంగా భక్తులు తీసుకెళతారు. గత రెండు సంవత్సరాలలో లడ్డూల నాణ్యత పెరగడంతో రోజుకు 4లక్షల లడ్డూలు తయారవుతున్నాయి.. ఐదులక్షల లడ్డూల తయారీకి 185 కిలోల ఆవునెయ్యి, 200కిలోల శనగపిండి, 400కిలోలు చక్కెర, 35కిలోల జీడిపప్పు, 17.50కిలోల ఎండుద్రాక్ష, 10కిలోల కలకండ, 5కిలోల యాలకులు వినియోగిస్తున్నారు. దీంతో లడ్డూ ప్రసాదం విక్రయాల్లో టిటిడి సరికొత్త రికార్డు నమోదైంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో టిటిడి లడ్డూలను విక్రయించి భారీగా ఆదాయాన్ని ఆర్జించింది.గత ఏడాది ఏప్రిల్ నుండి 2026 మార్చి వరకే 13,95,43,231 లడ్డూలను భక్తులకు విక్రయించారు. అంతకుముందు 2024-25లో 12,18,53,535లడ్డూలు విక్రయించింది. ఒక్క ఏడాదిలోనే అదనంగా 1.76 కోట్ల లడ్డూల అమ్మకాలు పెరిగాయి. ఈ అమ్మకాల ద్వారా గత ఆర్థిక సంవత్సరంలో టిటిడికి సుమారు 567 కోట్ల రూనాయలు ఆదాయం సమకూరడం ప్రత్యేకత.

## మాడవీధులకు భక్తాగ్రేసరుల పేర్లేవీ? మూడునెలలు కావస్తున్నా కమిటీ కాలయాపన!

**తిరుమల,ఏప్రిల్ 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన ఆలయ మాఢవీధులకు భక్తాగ్రేసరుల పేర్లు పెట్టాలని టిటిడి బోర్డు నిర్ణయించి మూడునెలలు కావస్తున్నా ఏర్పాటైన కమిటీ కాలయాపన చేస్తున్నట్లు సమాచారం. తిరుమల పవిత్రతను,పుణ్యక్షేత్రం విశిష్టతను తెలియజేసేలా మాఢవీధులకు ఆ స్వామివారి సేవలో తరించిన భక్తాగ్రేసరుల పేర్లు పెట్టాలని భక్తుల నుండి వచ్చిన విజ్ఞప్తులతో టిటిడి బోర్డు ఛైర్మన్ బిఆర్‌నాయుడు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ,ఆగమ కమిటీ ఆ దిశగా ఆలోచన చేసింది. ఇందుకు ఓ కమిటీని ఏర్పాటుచేసి ఆ కమిటీ సభ్యులు పేర్లు సూచించాలని బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. అయితే ఇప్పటి వరకు ఆ దిశగా కార్యాచరణ సాగలేదనేది తెలుస్తోంది. టిటిడి ఏ పథకం, కార్యక్రమం చేపట్టినా తక్కువ రోజుల్లోనే అమలుచేసే దిశగా చూస్తుంది. అయితే కొండపై మాఢవీధులకు పేర్లు పెట్టడంలో కాలయాపన మాత్రం భక్తుల్లో అసంతృప్తులు వెల్లువెత్తుతూన్నాయి. ఆలయం చుట్టూ ఉన్న మాఢవీధులకు ఎంతో ప్రాశస్త్యం ఉంది. ఆలయానికి చుట్టూ గతంలో అధికంగా అర్చకులు నివసించే ఇళ్ళున్న వీధులు కావున తమిళంలో "మాడాం"అని పిలుస్తారు. అది మాఢవీధులుగా మారింది. శ్రీరామానుజులు దేవాలయం చుట్టూ వీధులను ఏర్పాటుచేయించారనేది ఆధారాలు. నాలుగుమాఢవీధులు నాలుగు వేదాలకు ప్రతీకలుగా భావిస్తారు. మాఢవీధుల్లో భక్తులు ,టిటిడి అధికారులు ,సిబ్బంది ఒక్కరేమిటీ అందరూ పూర్తిగా పాదరక్షలు లేకుండా నడుస్తుండటమే ప్రత్యేకత.

-7_-7.qxd 4/12/2026 12:17 AM Page 1



## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



**గాజువాక,ఏప్రిల్ 11,ప్రభాతవార్త**

విశాఖ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ముత్తింబాకు అభిషిక్త్ కిశోర్‌ను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం కలెక్టరేట్‌లో ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, పెండింగ్ లో ఉన్న ప్రజా సమస్యలు, మౌలిక వసతుల కల్పనపై వారు చర్చించారు. జిల్లా యంత్రాంగం ప్రజలకు మరింత చేరువయ్యేలా, పారదర్శకమైన పాలన అందించాలని ఈ సందర్భంగా పల్లా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా న్యూ కోర్టు కాంప్లెక్స్ సమీపంలోని పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆయనతో పాటు రాష్ట్ర సమాచార కమిషనర్ పి.ఎస్. నాయుడు కూడా పాల్గొని నివాళులర్పించారు.







విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త

## ములకలాపల్లి వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

**ఎలమంచిలి ఏప్రిల్ 11, ప్రభాతవార్త:**



మండలంలోని ములకలాపల్లి గ్రామంలో గల సిమెంట్ ఫ్యాక్టరీ ఆవరణలో శ్రీ వ్యూహ లక్ష్మీ సమేత వెంకటేశ్వర స్వామి 14వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ వ్యవస్థాపకులు రామేశ్వరరావు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ వేద పండితులు వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజాన శేషు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు ఆనం బాబ్జి, జనసేన నాయకులు లాలం సోమనాయుడు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్ తోడై.. అక్రమంగా చెట్ల నరికివేత

- *కబ్జా యత్నాన్ని అడ్డుకున్న పోలీసులు*
- *తనతప్పును కప్పిపుచ్చుకునేందుకు దీనిని కుటుంబ గొడవగా చిత్రీకరిస్తున్న చింతకాయల సన్యాసి పాత్రుడు*

**నర్సీపట్నం, ప్రభాతవార్త**



నర్సీపట్నం మండలం గబ్బడ రెవెన్యూ పరిధిలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. సర్వే నంబర్ 191/10లో వివాదంలో ఉన్న భూమిని, అందులోని తోటను కబ్జా చేసే ఉద్దేశంతో రౌడీషీటర్ లాలం స్వామి, చింతకాయల వరుణ్ (దొర) దొంగతనంగా చెట్లను నరికించే ప్రయత్నం చేశారు. చింతకాయల సన్యాసి పాత్రుడు (జమీల్), ఆయన కుమారుడు వరుణ్ కలిసి రౌడీ షీటర్ లాలం స్వామి నేతృత్వంలో కూలీలను రప్పించి ఈ అక్రమాలకు పాల్పడ్డారు. అయితే, సదరు భూమి వివాదంలో ఉందని, తాము అక్రమంగా చెట్లు నరుకుతున్నామని గ్రహించిన కూలీలు పని చేయడానికి నిరాకరించారు. ఆ సమయంలో జమీల్ వారిపై ఒత్తిడి తెస్తూ, ఇది తన పొలమేనని, ఎవరొస్తారో చూస్తానని బలవంతం చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని అక్రమంగా తరలిస్తున్న దొంగ సరుకును సీజ్ చేశారు. ఈ ఘటనపై గబ్బడ వీఆర్వో సతీష్ స్పందిస్తూ సన్యాసి పాత్రుడు చెబుతున్నవన్నీ అబద్ధాలని, ఆ భూమి ప్రస్తుతం లిటిగేషన్‌లో ఉందని స్పష్టం చేశారు. రెవెన్యూ, పోలీసు శాఖలు సంయుక్తంగా సర్వే పూర్తి చేసేవరకు ఎవరూ ఆ తోటలోకి ప్రవేశించకూడదని ఆయన హెచ్చరించారు. అధికారుల విచారణలో మరియు కూలీల వాంగ్మూలంతో అసలు నిజాలు బయటపడినప్పటికీ, చింతకాయల సన్యాసి పాత్రుడు తన తప్పును కప్పిపుచ్చుకోవడానికి ఈ నేరాన్ని కేవలం ఖికుటుంబ గొడవఖిగా చిత్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు.

## చందనోత్సవం నిర్వహణకు ఎస్‌ఓపీ ప్రకారం పక్కా ప్రణాళిక..

- *ఆన్లైన్ టికెట్లకు ప్రాధాన్యం ఇస్తూ..క్యూ లైన్లు, భద్రత, వసతులపై ప్రత్యేక దృష్టి సారించాం..*
- *ఇన్చార్జి మంత్రి డీబీవీ స్వామితో కలిసి వివరాలు వెల్లడించిన ఆనం రామనారాయణరెడ్డి*

**విశాఖపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**



ఈ నెల 20వ తేదీన జరగనున్న చందనోత్సవ వేడుక నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ఎస్‌ఓపీ ప్రకారం ప్రణాళికలు రూపొందించి, పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. ఏర్పాట్లపై శనివారం విశాఖపట్టణం కలెక్టరేట్లో సమీక్షించిన అనంతరం విలేకరుల సమావేశంలో లక్ష్మీ నరసింహ స్వామి చందనోత్సవం నిర్వహణపై పలు కీలక అంశాలను ఇన్చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామితో కలిసి ఆయన వివరించారు. చందనోత్సవాన్ని సజావుగా నిర్వహించేందుకు ఇప్పటికే జిల్లా కలెక్టర్, సీపీ, ఇన్‌చార్జి మంత్రి సహా అధికారులు పలుమార్లు సమీక్షలు నిర్వహించి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ముగ్గురు మంత్రులతో కూడిన సబ్ కమిటీని ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ప్రధాన ఉత్సవాలపై నిరంతర పర్యవేక్షణ చేస్తున్నట్లు వివరించారు.అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఇన్‌చార్జ్ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, హోం మంత్రి వంగలపూడి అనితతో కలిసి ఏర్పాట్లపై సమగ్రంగా చర్చించినట్లు తెలిపారు. దాదాపు 7580 శాతం ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయని, ఈ నెల 15వ తేదీ నాటికి ఎస్‌ఓపీ ప్రకారం అన్ని పనులు పూర్తి చేసి, 19వ తేదీ కల్లా తుది ఏర్పాట్లు సిద్ధం చేస్తామని వెల్లడించారు.

## చందనోత్సవ ఏర్పాట్లపై మంత్రులు పరిశీలన

- **కళ్యాణమండపాల ప్రారంభించిన దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**

**సింహాచలం, ప్రభాతవార్త**



శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి వార్షిక చందనోత్సవ (ఏప్రిల్ 20న) ఏర్పాట్లపై శనివారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ రామనారాయణ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా బాల వీరాంజనేయులు, ఎండోమెంట్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, కమిషనర్, జిల్లా మరియు రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు క్యూలైన్లు పరిశీలించారు. కొండపైన భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను మంత్రుల బృందము. ముఖ్యంగా ఎండ తీవ్రత దృష్ట్యా క్యూలైన్లలో భక్తులకు ఇబ్బంది కలగకుండా తీసుకుంటున్న జాగ్రత్తలు, స్కానింగ్

మిగతా 8..లో

## సమన్వయం.. సమిష్టికృషితో
# చందనోత్సవ వేడుకను విజయవంతం చేద్దాం..

- **విశాఖలో సమీక్ష నిర్వహించిన మంత్రులు రామనారాయణరెడ్డి, డీబీవీ స్వామి, అనిత..**
- **టిక్కెట్ల ఆన్లైన్ పోర్టల్‌ను ప్రారంభించి తొలి టిక్కెట్ కొనుగోలు చేసిన దేవాదాయ శాఖ మంత్రి**
- **సలహాలు, సూచనలు అందజేసిన ఎమ్మెల్యేలు గణబాబు, పల్లా, పంచకర్ల, వంశీకృష్ణ, విష్ణుకుమార్ రాజు జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు హరిజవహర్ లాల్, రామచంద్రమోహన్**



**విశాఖపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**

శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం చందనోత్సవ వేడుకలను సమన్వయం, సమష్టి కృషితో విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర మంత్రులు అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలని, ప్రభుత్వం నిర్దేశించిన ఎస్‌ఓపీ ప్రకారం అన్ని చర్యలు తీసుకోవాలని, అమలు చేయాలని సూచించారు. ఈ నెల 20వ తేదీన జరగనున్న చందనోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లపై శనివారం విశాఖపట్నం కలెక్టరేట్‌లో మంత్రుల బృందం సమీక్ష నిర్వహించింది. రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పాల్గొని అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ముందుగా దేవాదాయ శాఖ మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

మిగతా 8..లో

## ప్రజాస్వామ్య పటిష్టతకు..
# న్యాయ,పోలీసు వ్యవస్థలే కీలకం

- **పబ్లిక్ ప్రాసిక్యూటర్ల వర్క్ షాపులో రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత వెల్లడి**





**విశాఖపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**

న్యాయ, పోలీసు వ్యవస్థలు సక్రమంగా వుంటేనే ప్రజాస్వామ్యం పటిష్టంగా ఉంటుందని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అని తఅభిప్రాయం పడ్డారు. ఆంధ్రప్రదేశ్ ప్రాసిక్యూషన్ విభాగం ఆధ్వర్యంలో శనివారం సిరిపురం సమీపంలోని ఓ హోటల్లో జరిగిన "మానవ అక్రమ రవాణా, బానిస కార్మిక వ్యవస్థ (రద్దు) చట్టం, 1976" అంశంపై జరిగిన వర్క్‌షాప్ నకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వర్క్ షాపునకు శ్రీకాకుళం నుంచి గుంటూరు వరకు, రెండు తెలుగు రాష్ట్రాల పీపీలు విచ్చేశారన్నారు. ఇటువంటి కార్యక్రమం చేపడుతున్న ఐజెఎంకు ఆమె అభినందనలు తెలిపారు. బాధితులకు అన్యాయం జరిగినప్పుడు పోలీస్ స్టేషన్ ను ఆశ్రయిస్తూ ఉంటారని, అయితే అక్కడ న్యాయం జరగలేకపోతే.. తమ దగ్గరికి వస్తూ ఉంటారన్నారు. న్యాయం చేయాలంటే ఒక ప్రాసెస్ ఉంటుందని, బాధితులు గ్రహించాలని సూచించారు. టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్నా.. నిందితులు కూడా అదే విధంగా నేరాలు చేస్తున్నారని తెలిపారు. బాండెడ్ లేబర్ లో కూడా చిన్నారులు, మహిళలు ఉంటున్నారని,

మిగతా 8..లో

## సమానత్వానికి శాశ్వత వెలుగు .. జ్యోతిరావు పూలే ఆశయాలు

- నేటి సమాజానికి పూలే మార్గదర్శకం: ఏ పియి పి డీసీల్

**విశాఖపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**

విశాఖ సర్కిల్ కార్యాలయంలో 199 వ పూలె జయంతి కార్యక్రమం లో పోలాకి శ్రీనివాసరావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ జోన్ 1 విశాఖపట్నం. ఈ కార్యక్రమం లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్. ధర్మరాజు, అకౌంట్స్ ఆఫీసర్ మధు తో పాటు ఇతర విద్యుత్ ఉద్యోగులు పాల్గొని నివాళులు అర్పించారు భారతదేశ చరిత్రలో సామాజిక సంస్కరణల పంథాను మార్చిన మహనీయులలో జ్యోతిరావు పూలే ఒక విశిష్ట స్థానాన్ని సంపాదించారు. ఏప్రిల్ 11న జరుపుకునే ఆయన జయంతి కేవలం ఒక జ్ఞాపక దినం మాత్రమే కాదు; అది సమాజాన్ని సమానత్వ దిశగా నడిపించే ఆలోచనల పునర్జన్మ. అణగారిన వర్గాలు, మహిళలు, బడుగు బలహీన

మిగతా 8..లో



## వైసీపీకి అధికారం పోయిన
# అహంకారం తగ్గలేదు

- *గత పాలనలో అన్ని వర్గాలను భయపెట్టారు*
- *జగన్ అధికారం లేనప్పుడు అమరావతి రాజధాని అన్నాడు*
- *అధికారంలోకి వచ్చాక మూడు రాజధానులు అన్నాడు*
- *అమరావతి రైతులను అన్ని విధాలుగా ఇబ్బంది పెట్టారు*
- *జగన్ మానసిక పరిస్థితి ఇప్పటికైనా ప్రజలు అర్థం చేసుకోవాలి*
- *2019-2024 వరకు విధ్వంసం జరిగింది*
- *ఎన్ డి ఏ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం.. హోం మంత్రి అనిత*

**విశాఖపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**



వైసీపీకి అధికారం పోయిన అహంకారం తగ్గలేదని,గత పాలనలో అన్ని వర్గాలను భయపెట్టారని హోం మంత్రి అనిత అన్నారు. జగన్ అధికారం లేనప్పుడు అమరావతి రాజధాని అన్నారని, అధికారంలోకి వచ్చాక మూడు రాజధానులు అని చెప్పి, ఇప్పుడు మావిగన్ అనడం విడ్డూరంగా ఉందన్నారు. విశాఖపట్నంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత శనివారం పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనత మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా రాజకీయ పార్టీలు ఏర్పడతాయని, అయితే వైసీపీ విధానాలు పూర్తిగా భిన్నంగా ఉన్నాయని అనిత అన్నారు. ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి కంటే విధ్వంసమే ఎక్కువ జరిగిందన్నారు. అధికారంలోకి వస్తే వినాశనం చేస్తామని చెప్పడం బాధాకరమని పేర్కొన్నారు.జగన్ అధికారంలోకి రావడానికి అనేక అడ్డదారులు తొక్కారని ఆరోపించారు. కుటుంబ సభ్యులను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకున్నారని వ్యాఖ్యానించారు. వివేకానంద రెడ్డి హత్య కేసు, ఇతర సంఘటనలను ప్రస్తావిస్తూ అప్పట్లో ప్రజలను తప్పుదోవ పట్టించారని, కానీ ప్రస్తుతం ప్రజలు నిజాన్ని గ్రహించారని అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తగిన తీర్పు ఇచ్చారని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో జరిగిన కొన్ని వివాదాస్పద ఘటనలను ప్రస్తావిస్తూ, చట్టం మరియు శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభుత్వం కట్టుదిట్టంగా వ్యవహరిస్తోందని తెలిపారు. పోలీసు వ్యవస్థ చట్టపరంగా పనిచేస్తుందని, ఎలాంటి అరాచకాలకు అవకాశం ఉండదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వస్తున్న అభ్యంతరకర వ్యాఖ్యలను నియంత్రించేందుకు కొత్త చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు హోంమంత్రి తెలిపారు. జర్నలిజం బాధ్యతాయుతంగా ఉండాలని, అసత్య ప్రచారాలను అరికట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాజకీయ కక్షతో కాకుండా చట్టం ప్రకారం మాత్రమే ప్రభుత్వం ముందుకు సాగుతుందని, అభివృద్ధి దిశగా చర్యలు కొనసాగుతాయని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు.

# ఉత్తరాంధ్ర హక్కుల కోసం జైలుకెళ్లడానికైనా సిద్ధం

- **విశాఖ రైల్వే జోన్ విషయంలో చంద్రబాబు ద్రోహం**
- **మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ధ్వజం**

**విశాఖపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**



విశాఖపట్నం రైల్వే జోన్ సాధన కోసం తాను చేసిన ప్రజా పోరాటంలో 6 నెలల జైలు శిక్ష పడటం ఉత్తరాంధ్ర ప్రజల పట్ల తనకున్న నిబద్ధతకు నిదర్శనమని, దీనిని తాను గర్వకారణంగా భావిస్తున్నానని వైయస్సార్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేశారు. 2016లో రైల్వే జోన్ కోసం తాను చేసిన దీక్షపై కోర్టు తీర్పును గౌరవిస్తూనే, ప్రజాక్షేత్రంలో పోరాటం కొనసాగిస్తానని ఆయన వెల్లడించారు. వాల్తేరు డివిజన్‌లో అత్యధిక ఆదాయాన్నిచ్చే కేకే లైన్‌ను ఒడిశాలోని రాయఘడ డివిజన్‌లో కలుపుతుంటే, కేంద్రంలో భాగస్వాములుగా ఉన్న కూటమి మంత్రులు, ఎంపీలు నోరు మెదపక పోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. చంద్రబాబుకు అమరావతి రియల్ ఎస్టేట్ వ్యాపారంపై ఉన్న శ్రద్ధ, విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ మీద, భోగాపురం ఎయిర్‌పోర్టు కనెక్టివిటీ రోడ్డు మీద ఎందుకు లేదని నిలదీశారు. జగన్‌గారు ప్రతిపాదించిన మావిగన్ కు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకనే చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని.. ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఉత్తరాంధ్ర హక్కుల కోసం వైయస్సార్‌సీపీ పోరాటం ఆగదని విశాఖలో

మిగతా 8..లో

## మొదటిపేజీ తరువాయిలు

## ప్రజాస్వామ్యం పటిష్టతకు.. న్యాయ, పోలీసు వ్యవస్థలే కీలకం




హ్యూమన్ ట్రాఫికింగ్ లో కూడ అధికంగా వారే ఉన్నారని తెలిపారు. లీగల్ టీం, ప్రాస్క్యూటర్స్ టీం సంయుక్తంగా పనిచేసి నిందితులకు శిక్ష పడేలా చూడాలని కోరారు. నిందితుల తరుపున నిలబడే న్యాయవాదుల కన్నా దీటుగా పీపీలు ఉండాలని పిలుపునిచ్చారు. నేరం జరిగిన గోల్డెన్ అవర్ లో పోలీసులు సద్వినియోగం చేసుకుని దర్యాప్తు చేయడం ఎంత ముఖ్యమో, పీపీలు కూడా అందులో భాగస్వామ్యం కావడం అవసరమన్నారు. పోక్సో కేసుల్లో బెయిల్ రాకుండానే నిందితులకు ఆరేడు నెలలలోనే శిక్షలు పడుతున్నాయని, ఇందులో పోలీసుల, పీపీల కృషి మరువలేనిదన్నారు. పదో తరగతి ఫెయిల్ అయినవారు విదేశా లలో ఉద్యోగాలని మలేషియా, థాయిలాండ్ వంటి దేశాలకు వెళ్లి సైబర్ నేరాల పనులు చేస్తున్నారని, ఇటీవల వారిని గుర్తించి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సహాయంతో 180 మందిని విముక్తి చూసి అక్కడ నుండి స్వదేశానికి తీసుకువచ్చామన్నారు. గత ఐదు, ఆరు సంవత్సరాలుగా మాయమైన 900మంది పిల్లలను గుర్తించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందన్నారు. విశిష్ట అతిథి పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ మాట్లాడుతూ బాండెడ్ లేబర్, హ్యూమన్ ట్రాఫికింగ్ అనేది ఎంత పెద్ద సమస్యలు అన్నవి చాలామందికి తెలియదని, అవి సామాన్య విషయాలుగా చూస్తున్నారన్నారు. సుప్రీం కోర్టు ఒక కేసులో ఒక ప్రశ్న వేసిందని, మినిమం వెజ్ కన్నా తక్కువగా చెల్లిస్తే, అది అన్యాయమే అని పేర్కొందని, అటువంటి ఎలిగేషన్ వచ్చినప్పుడు, అందులో కాంట్రాక్టు లేబర్ ఇష్యూ ఉందా లేదా చూడాలని సూచించిందని గుర్తు చేశారు. భయం వలన, మరి దేని వలనో బాధితులు పై సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లడం లేదన్నారు. బాండెడ్ లేబర్ బాధితులు ఆడియో ద్వారా గాని, మొబైల్ ద్వారా గాని ఫిర్యాదు చేయవచ్చన్నారు. హ్యూమన్ ట్రాఫికింగ్ కేసుల్లో కూడా పై విధంగా ఫిర్యాదు చేయవచ్చుని, ఇన్ కెమెరా పెట్టకూడదని సుప్రీంకోర్టు పేర్కొందన్నారు. న్యాయ పరంగా బాధితులకు నష్టపరిహారం అందేలా చూడాలన్నారు. ఏ అధికారులైనా బాధితులను కాపాడి న్యాయం చేస్తున్నామా లేదా అన్నది చూడాలన్నారు. బాండెడ్ లేబర్, హ్యూమన్ ట్రాఫికింగ్ అన్నవి ఆర్గనైజింగ్ నేరాలని అని అభిప్రాయపడ్డారు. మీడియా కూడా ఇటువంటి విషయాలు అధికారులకు, పోలీసులకు గైడ్ చేసే విధంగా ఇన్వెస్టిగేషన్ వార్తలు రాయలని సూచించారు. పోలీసులు, లాయర్స్, మీడియా కలిసి 3 పిల్లర్స్ గా పని చేయాలన్నారు. సుప్రీం కోర్టు గైడ్ లైన్స్ ను సిపి వివరించారు. వర్క్ షాప్ ను పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వినియోగించుకోవాలని సూచించారు. వర్క్ షాప్ లో ఐజేఎం స్టేట్ డైరెక్టర్ క్లైమెంట్ డేవిడ్, ఏపీ ప్రాసిక్యూషన్స్ డైరెక్టర్ రామకోటేశ్వరరావు, తదితరులు ప్రసంగించగా, అధిక సంఖ్యలో పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ పాల్గొన్నారు.

## సమానత్వానికి శాశ్వత వెలుగు - జ్యోతిరావు పూలే ఆశయాలు



వర్గాల కోసం ఆయన చేసిన కృషి నేటి సమాజానికి కూడా అత్యంత ప్రాసంగికంగా నిలుస్తోంది. ఆనాటి సమాజంలో పరిస్థితులుపూలే జీవించిన 19వ శతాబ్దంలో భారతీయ సమాజం కులవ్యవస్థలో బలంగా బంధించబడి ఉండేది. విద్య, ఆర్థిక వనరులు, సామాజిక గౌరవం కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమై ఉండేవి.శూద్రులు, అతిశూద్రులకు విద్య నిషేధంమహిళలకు చదువు హక్కు లేకపోవడంమూఢనమ్మకాలు, కఠిన సంప్రదాయాలు విస్తరించడంఈ పరిస్థితుల్లో పూలే ఒక ప్రశ్న వేశారు:"మనిషిని కులం నిర్ణయిస్తుందా? లేక అతని ప్రతిభా?"ఇదే ప్రశ్న ఆయన జీవిత పోరాటానికి మూలం అయింది. బాలికల విద్య – ఒక విప్లవాత్మక ఆరంభంపూలే చేసిన అత్యంత గొప్ప సేవల్లో ఒకటి బాలికల విద్య. ఆయన తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి భారతదేశంలో మొదటి బాలికల పాఠశాలను ప్రారంభించారు.ఆ కాలంలో ఇది ఒక సాహసోపేతమైన చర్యసమాజం వ్యతిరేకించిందిఅవమానాలు ఎదురయ్యాయికానీ పూలే వెనక్కి తగ్గలేదు. హైలైట్:"విద్యే సమానత్వానికి మొదటి అడుగు"పూలే దృష్టిలో విద్య అనేది కేవలం చదువు కాదు; అది స్వేచ్ఛ, స్వాభిమానం, ఆత్మగౌరవం పొందే సాధనం. బడుగు బలహీన వర్గాల కోసం కృషిపూలే తన జీవితాన్ని అణగారిన వర్గాల ఉద్ధరణ కోసం అంకితం చేశారు. శూద్రులు, అతిశూద్రులు ఎదుర్కొంటున్న అన్యాయాలను ప్రశ్నిస్తూ, వారి హక్కుల కోసం పోరాడారు.ఆయన స్థాపించిన సత్యశోధక సమాజ్ ద్వారా:కులవ్యవస్థపై ప్రశ్నలు వేశారుసమానత్వాన్ని ప్రోత్సహించారుసామాజిక చైతన్యాన్ని పెంపొందించారు హైలైట్:"ప్రతి మనిషి సమానుడే – కులం కాదు, గుణమే గొప్పది"ఈ భావన నేటి భారత రాజ్యాంగ విలువలకు కూడా పునాది అయింది. సామాజిక సంస్కరణల దిశగా పూలేపూలే కేవలం విద్యావాది మాత్రమే కాదు; ఆయన ఒక గొప్ప సామాజిక విప్లవకారుడు.ఆయన వ్యతిరేకించిన అంశాలు:బాల్యవివాహాలుకుల వంటి దుష్ట సంప్రదాయాలువితంతువులపై ఉన్న అన్యాయాలుఆయన మద్దతు ఇచ్చిన అంశాలు:విధవ వివాహాలుమహిళల హక్కులుసమాన అవకాశాలుఈ సంస్కరణలు ఆయన కాలంలో ఎంత అవసరమో, నేటికీ అంతే అవసరం. నేటి పరిస్థితుల్లో పూలే ఆశయాల ప్రాసంగికతనేటి ప్రపంచం అభివృద్ధి చెందుతున్నప్పటికీ, అసమానతలు ఇంకా పూర్తిగా తొలగిపోలేదు.ప్రస్తుతం కూడాగ్రామీణ ప్రాంతాల్లో విద్య లోపంబాలికల విద్యలో వెనుకబాటుసామాజిక, ఆర్థిక అసమానతలు ఈ నేపథ్యంలో పూలే ఆశయాలు మరింత అవసరం. హైలైట్:"సమాన అవకాశాలే నిజమైన అభివృద్ధి"పూలే చూపిన మార్గం నేటి సమాజానికి దిశానిర్దేశం. నేటి యువతకు పూలే మార్గదర్శకంనేటి యువత దేశ భవిష్యత్తు. పూలే జీవితం యువతకు ఒక గొప్ప పాఠం.యువత నేర్చుకోవాల్సిన అంశాలు:1. అన్యాయాన్ని ప్రశ్నించే ధైర్యం2. సమాజం కోసం పనిచేసే బాధ్యత3. సమానత్వం కోసం పోరాడే నిబద్ధ హైలైట్:"యువత మారితే దేశం మారుతుంది"ఇప్పటి యువత తమ విద్యను కేవలం ఉద్యోగం కోసం కాకుండా, సమాజ ఉద్ధరణ కోసం ఉపయోగిస్తేనే నిజమైన మార్పు సాధ్యం. పూలే ఆశయాలను నేటి సమాజంలో ఎలా అమలు చేయాలి?పూలే ఆలోచనలు నేటి పరిస్థితులకు అన్వయించుకోవడం అత్యంత అవసరం.అమలు మార్గాలు:1. విద్య అందరికీ అందుబాటులోకి తేవాలి ప్రభుత్వం, ప్రైవేట్ రంగం కలిసి గ్రామీణ ప్రాంతాల్లో విద్యను విస్తరించాలి.2. బాలికల విద్యకు ప్రాధాన్య తపూలే చూపిన మార్గంలో మహిళా విద్యను మరింత బలపరచాలి.3. సామాజిక అవగాహన పెంపొందించాలి మూఢనమ్మకాలు, వివక్షను తొలగించేందుకు అవగాహన కార్యక్రమాలు అవసరం.4. సమాన అవకాశాలు కల్పించాలి ఉపాధి, విద్య, సామాజిక రంగాల్లో సమానత్వాన్ని అమలు చేయాలి. పూలే ఆశయాలు – భారత భవిష్యత్తుపూలే ఆశయాలు కేవలం చరిత్రలోని పాఠాలు కాదు; అవి భారత భవిష్యత్తుకు మార్గదర్శక సూత్రాలు.సమానత్వం లేకుండా అభివృద్ధి అసాధ్యంవిద్య లేకుండా స్వేచ్ఛ అసంపూర్ణంన్యాయం లేకుండా ప్రజాస్వామ్యం బలహీనంగా మారుతుందిఈ మూడు అంశాలను పూలే తన జీవితంతో నిరూపించారు.జ్యోతిరావు పూలే ఒక వ్యక్తి మాత్రమే కాదు; ఒక ఆలోచన, ఒక ఉద్యమం, ఒక మార్గం.ఆయన చేసిన కృషి నేటికీ మనకు స్ఫూర్తి. ఆయన ఆశయాలను అనుసరించడం ద్వారా మాత్రమే సమానత్వ సమాజాన్ని నిర్మించగలం.

## చందనోత్సవ ఏర్పాట్లపై మంత్రులు పరిశీలన

పాయింట్ల వద్ద సిబ్బంది కేటాయింపు, ఎంట్రన్స్ పాయింట్ల వద్ద రద్దీ నియంత్రణ చర్యలను సమీక్షించారు. అనంతరము సింహాచలం దేవస్థానం వారిచే కొండ దిగువన శ్రీనివాసనగర్‌లో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపాలను దావాదాయ కమిషనర్ అనం రామనారాయణరెడ్డి ప్రారంభించారు . ముందుగా శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఈవో వెంకట్రావు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి కి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి ప్రసాదములు, స్వామి వారి చిత్రపటం అందజేసి, అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమం లో విజయనగరం ఎమ్మెల్యే అతిథి గజపతి, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, బీజేపీ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు ఆలయ అధికారులు పాల్గొన్నారు.



## ఉత్తరాంధ్ర హక్కుల కోసం జైలుకెళ్లడానికైనా సిద్ధం



ఇది ఈ ప్రాంత నిరుద్యోగ యువత కోసం, విశాఖ భవిష్యత్తు కోసం చేసిన పోరాటం. అవసరమైతే రైలు పట్టాలపై తల పెట్టి అయినా రైల్వే జోన్ సాధిస్తానని ఆ రోజే చెప్పాను. కోర్టు తీర్పుపై ఉన్నత న్యాయస్థానంలో అప్పీల్ చేస్తాం, కానీ విశాఖ హక్కుల కోసం పోరాటం మాత్రం ఆపేది లేదు. వాల్తేరు డివిజన్ విభజన. కూటమి ప్రభుత్వం చేతగానితనం: దేశంలోనే అత్యధిక గూడ్స్ రెవెన్యూ ఇచ్చే వాల్తేరు డివిజన్‌లోని కేకే లైన్ (కొత్తవలస-కిరండోల్) ను కొత్తగా ఏర్పడే సౌత్ కోస్ట్ జోన్ నుంచి తొలగించి, ఒడిశాలోని రాయఘడ డివిజన్‌లో కలపడం ఉత్తరాంధ్రకు తీరని ద్రోహం. కేంద్రంలో భాగస్వాములుగా ఉన్న కూటమి మంత్రులు, ఎంపీలు దద్దమ్మల్లా ఎందుకు కూర్చున్నారు? ఈ జోన్ పరిధిలోకి ఏడు రైల్వే స్టేషన్లు తెచ్చామని గర్వంగా కేంద్ర మంత్రి చెప్పుకోవడం కాదు సిగ్గుచేటు. దమ్ముంటే అధిక ఆదాయాన్నిచ్చే కేకే లైన్ విశాఖ జోన్‌లోనే ఉండేలా సాధించండి. అమరావతి గెజిట్ కోసం కాళ్ల పట్టుకునే చంద్రబాబుకు ఉత్తరాంధ్ర ప్రయోజనాలు పట్టవా? ఇప్పటికైనా విశాఖ డివిజన్‌లోనే కేకే లైన్ ఉంచేలా కేంద్రంపై ఒత్తిడి చేసి సాధించాలని డిమాండ్ చేస్తున్నాం.అమరావతి మీద ప్రేమ.. మిగిలిన ప్రాంతాలపై కక్ష: చంద్రబాబు మనస్తత్వం కేవలం 29 గ్రామాలకే పరిమితమైంది. ఎంతసేపూ ఆయన దృష్టంతా అక్కడి రియల్ ఎస్టేట్ వ్యాపారంపైనే. ఆ పనుల్లో దోపిడిపైనే. "పిడుగు పడినా అమరావతిలోనే పడాలన్నట్టు బాబు వైఖరి తయారైంది. అందుకే ప్లాన్-బీగా జగన్‌గారు సూచించిన మచిలీపట్నం-విజయవాడ-గుంటూరుతో కూడిన మావిగన్‌ను ప్రజలు స్వాగతిస్తుంటే చంద్రబాబు తట్టుకోలేకపోతున్నారు. అందుకే లేనిపోని విమర్శలు చేస్తున్నారు. మచిలీపట్నం విజయవాడ గుంటూరు అంటే అమరావతి కూడా అందులో భాగమే. అమరావతి వద్దు అన్న మాటను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏనాడూ చెప్పలేరు. ఈ మూడింటిని కలిపి ఆలోచన చేయమని అడిగితే, తమకు అమరావతి మాత్రమే కావాలని చెబుతున్నారు. మావిగన్ మీద ప్రజల్లో పెద్ద ఎత్తున చర్చ మొదలయ్యే సరికి చంద్రబాబు మాట మార్చారు. ఇప్పుడు కారిడార్ లంటూ కొత్త పల్లవి అందుకున్నారు. అయినా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై నోరు మెదపరు. 7 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల తొలగింపుపై స్పందించరు.భోగాపురం ఎయిర్‌పోర్టుకు దారేది? ఇంకా ఏ పనులూ లేవు: జగన్‌గారి హయాంలో శరవేగంగా జరిగిన అభివృద్ధి పనులను ఆ తర్వాత కూటమి ప్రభుత్వం అటకెక్కించింది. మరో 3 నెలల్లో భోగాపురం ఎయిర్‌పోర్టు సిద్ధం కాబోతోంది. కానీ దానికి కనెక్టివిటీ ఇచ్చే కోస్టల్ కారిడార్‌ను మీరు సముద్రంలో కలిపేశారు. ఇంకా మచిలీపట్నం పోర్టు పనులను నిలిపివేశారు. పోలవరం ఎత్తును 45 మీటర్ల నుంచి 41 మీటర్లకు కుదిస్తుంటే చేతులు కట్టుకుని చూస్తున్నారు. మరోవైపు రాజధాని విషయంలో మీ తీరు వల్ల అమరావతి భవిష్యత్తులో మలేషియాలోని పుత్రజయ లాగా ఘోస్ట్ సిటీ గా మారడం ఖాయం. గతంలో సింగపూర్, మలేషియా అని చంద్రబాబు చెప్పేవాడు. ఆ మలేషియా రాజధాని కౌలాలంపూర్. దానికి పుత్రజయ అనే కొత్త రాజధాని కడితే అది ఘోస్ట్ క్యాపిటల్ గా మిగిలింది. రేపు అమరావతికి అదే పరిస్థితి వస్తుందన్న భయం రాష్ట్ర ప్రజలందరికీ ఉంది.

కాగా, మీడియా ప్రశ్నలకు బదులిస్తూ.. షర్మిల తీరు చూస్తుంటే కాంగ్రెస్ భావజాలం కంటే బాబు సారూప్యత భావజాలంతోనే పని చేస్తున్నట్లు కనిపిస్తోందని చెప్పారు. చంద్రబాబు రాసిచ్చిన స్క్రిప్ట్ ప్రకారమే ఆమె మాట్లాడుతున్నారని, ఆయనకు రాజకీయంగా ఇబ్బంది కలిగినప్పుడల్లా ఆమె బయటకు వచ్చి విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని గుడివాడ అమర్‌నాథ్ ఆక్షేపించారు.ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యురాలు వరుదు కల్యాణి , సమన్వయకర్తలు మొల్లి అప్పారావు , మాజీ శాసనసభ్యులు తైనాల విజయకుమార్ , చింతలపూడి వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు

## చందనోత్సవం నిర్వహణకు ఎస్ఓపీ ప్రకారం పక్కా ప్రణాళిక..

చందనోత్సవం సందర్భంగా 19వ తేదీ సాయంత్రం 7 గంటల నుంచి సాధారణ దర్శనాలను నిలిపివేసి, ఆలయ శుద్ధి కార్యక్రమాలకు సమయం కేటాయిస్తామన్నారు. రాత్రి 1 గంట తర్వాత ఆలయ అనువంశిక ధర్మకర్త కుటుంబ సభ్యులు, పూసపాటి అశోక్ గజపతి రాజు కుటుంబానికి మొదటి దర్శనం కల్పించి, అనంతరం ప్రభుత్వ లాంఛనాలతో పట్టు వస్త్రాల సమర్పణ జరుగుతుందని వివరించారు. భక్తుల సౌలభ్యం కోసం ఈసారి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. వికలాంగులు, వృద్ధులకు ప్రత్యేక దర్శన స్లాట్లు కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. అన్ని దర్శన టికెట్లను స్లాట్ విధానంలో జారీ చేసి, సమయానికి అనుగుణంగా భక్తులు రావాలని సూచించారు.టికెట్లు, వాహన పాస్‌లపై క్యూఆర్ కోడ్‌లను అమలు చేస్తూ.. పార్కింగ్, మార్గదర్శక సమాచారం సులభంగా అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు చెప్పారు. ప్రొటోకాల్, వీఐపీ టికెట్లు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జారీ చేయనున్నట్లు వెల్లడించారు.



ఆన్లైన్ టికెటింగ్‌కు ప్రాధాన్యం పెంచుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు 7080 శాతం టికెట్లు ఆన్లైన్‌లోనే జారీ చేయనున్నట్లు తెలిపారు. క్యూ లైన్లను ఐదు విభాగాలుగా ఏర్పాటు చేసి, ఒక్కో క్యూ లైన్‌లో సుమారు 21 వేల మంది వరకు భక్తులు దర్శనం చేసుకునేలా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. హోల్డింగ్ ఏరియాల ద్వారా రద్దీ నియంత్రణ చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. భక్తులకు తాగునీరు, మజ్జిగ, పాలు, బిస్కెట్లు వంటి సౌకర్యాలను ఆలయ యంత్రాంగంతో పాటు వాలంటరీ సంస్థల సహకారంతో అందించనున్నట్లు చెప్పారు. "స్వామి వారి సేవకులు" పేరుతో శిక్షణ పొందిన వాలంటీర్లను వినియోగించనున్నట్లు వెల్లడించారు. భద్రతా పరంగా సీసీ కెమెరాలతో పాటు ఆధునిక కృత్రిమ మేధస్సు సాంకేతికతను వినియోగించి భక్తుల రాకపోకలను పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. ప్రతి గంటకు భక్తుల సంఖ్యపై నివేదికలను ప్రభుత్వానికి అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. విభాగాల మధ్య సమన్వయం అత్యంత కీలకమని, కలెక్టర్, పోలీస్, దేవాదాయ శాఖలు కలిసి పనిచేస్తేనే ఉత్సవం విజయవంతమవుతుందని మంత్రి స్పష్టం చేశారు. ఉత్తరాంధ్రలో అత్యంత వైభవంగా జరిగే ఈ చందనోత్సవాన్ని విజయవంతం చేయడానికి ప్రజలు, మీడియా సహకారం అందించాలని కోరారు.విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్, పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు హరిజవహర్ లాల్, రామచంద్రమోహన్, దేవస్థానం ఈవో వెంకటరావు పాల్గొన్నారు.

## సమన్వయం.. సమష్టికృషితో చందనోత్సవ వేడుకను విజయవంతం చేద్దాం..

భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, చందనోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడం అందరి బాధ్యతా అని పేర్కొన్నారు.చందనోత్సవానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు : ఇన్చార్జి మంత్రిజిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ చందనోత్సవం నిర్వహణకు సంబంధించి పలుమార్లు నిర్వహించిన సమీక్షల్లోని అంశాలను అధికారులు దృష్టిలో పెట్టుకోవాలన్నారు. కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు, మెరుగుదలపై దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. చందనోత్సవం రోజున స్వామివారి నిజరూప దర్శనం ఉండటంతో భారీగా భక్తులు తరలివస్తారని, ఉత్తరాంధ్రతో పాటు ఒడిశా వంటి ప్రాంతాల నుంచి కూడా భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. దాదాపు 2 లక్షల మందికి పైగా భక్తులు వచ్చినా సజావుగా దర్శనాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాలంటీర్లు క్యూ లైన్లలో భక్తులను నియంత్రితంగా ముందుకు పంపాలని, తొక్కిసలాటలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తాగునీరు, మరుగుదొడ్లు వంటి సదుపాయాలు విస్తృతంగా ఏర్పాటు చేయాలన్నారు. చందనోత్సవం అనంతరం 24 గంటల్లోపు శుభ్రత పనులు పూర్తి చేయాలని గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని పేర్కొన్నారు.సమన్వయం కీలకం.. నిర్లక్ష్యానికి తావులేదు : హోం మంత్రిహోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరిగే ఉత్సవం అయినప్పటికీ నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ఎస్ఓపీ ప్రకారం పనిచేస్తూ, గత అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుని మెరుగైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. 20 గంటల పాటు జరిగే కార్యక్రమంలో పోలీస్, రెవెన్యూ, ఎండోమెంట్స్ శాఖలు షిఫ్ట్ విధానంలో పని చేయాలని, ప్రతి ఉద్యోగి బాధ్యతతో వ్యవహరించాలన్నారు. అకాల వర్షాలు వంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని షెల్టర్లు, పండాల్స్, జర్మన్ షెడ్స్ బలంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విభాగాల మధ్య సమన్వయం లేకపోతే ఇబ్బందులు తలెత్తుతాయని, "ఇది మా శాఖ కాదు" అనే భావనను వదిలి అందరూ సేవా భావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. చందనోత్సవంలో సామాన్య భక్తుల దర్శనానికే ప్రాధాన్యత ఇవ్వాలని, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అందరూ సమష్టిగా కృషి చేయాలని సూచించారు.ఆన్లైన్ టిక్కెట్ విక్రయ పోర్టల్ ప్రారంభంభక్తుల సౌకర్యార్థం దర్శనాల టిక్కెట్ల విక్రయాల ప్రక్రియకు సంబంధించిన ఆన్లైన్ పోర్టల్ ను మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, ఇన్చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి మీట నొక్కి ప్రారంభించారు. తొలి టిక్కెట్టును దేవాదాయ శాఖ మంత్రి కొనుగోలు చేశారు. సోమవారం నుంచి ఆన్లైన్లో టిక్కెట్లను విక్రయించనున్నట్లు దేవస్థానం ఈవో వెంకటరావు తెలిపారు. చాలా సులభమైన పద్ధతిలో టిక్కెట్ కొనుగులు చేసుకునేలా ఏపీటీఎస్ సాయంతో ఈ పోర్టల్ ను దేవస్థానం అధికారులు రూపొందించారు.సమీక్ష సమావేశంలో భాగస్వామ్యమైన ఎమ్మెల్యేలు గణబాబు, పల్లా శ్రీనివాసరావు, వంశీకృష్ణ శ్రీనివాస్, పంచకర్ల రమేష్ బాబు, విష్ణుకుమార్ రాజు పలు అంశాలపై సలహాలు, సూచనలు అందజేశారు. గందరగోళ పరిస్థితులు లేకుండా వ్యూహాత్మకంగా వ్యవహరించాలని సూచించారు. ఎండోమెంట్ ఎక్స్అఫిసియో సెక్రటరీ హరిజవహర్ లాల్, జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, ఎండోమెంట్ కమిషనర్ రామచంద్ర మోహన్, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, డీసీపీలు మణికంఠ, మేరీ ప్రశాంతి, దేవస్థానం ఈవో వెంకటరావు, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు ఛైర్పర్సన్ సీతంరాజు సుధాకర్, ఏపీ ఆయిల్స్ గ్రోవర్ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ గండి బాబ్జీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ పంచకర్ల సందీప్, డీఆర్వో ఎం. విశ్వేశ్వర నాయుడు, భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్, విశాఖ ఇంచార్జి ఆర్డీవో శేషశైలజ, దేవస్థానం, రెవెన్యూ, పోలీస్, వివిధ విభాగాల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## బడుగు జీవుల ఆశాజ్యోతి పూలే: గంటా

**అనకాపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**



బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబా పూలే ద్వి శతాబ్ది సందర్భంగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. శనివారం అనకాపల్లి జిల్లా కశింకోట మండలం పెరంటలపాలెంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేడి దేశానికి ఆయన అందించిన సేవలను మననం చేసుకున్నారు. అణగారిన వర్గాల అణచివేతకు వ్యతిరేకంగా జీవితాన్ని అంకితం చేసిన సంఘ సంస్కర్తగా పూలేను అభివర్ణించారు. బాలికల కోసం ప్రత్యేక పాఠశాలను ప్రారంభించి మహిళా వికాసానికి పాటుపడిన పూలే అంతరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనకు కృషి చేశారన్నారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొంతిన శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి యు.రమణమూర్తి, సిద్ధిరెడ్డి శ్రీనివాసరావు, గొంతిన చిరంజీవి, కలిగట్ల సింహాద్రి, బి.గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీలో మహాత్మా జ్యోతిభా పూలేకు ఘన నివాళి

**విశాఖపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**



అణగారిన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పనిచేసిన మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతిభా పూలే అని జీవీఎంసీ అదనపు కమిషనర్ పి ఎమ్.సత్యవేణి పేర్కొన్నారు. శనివారం ఆమె జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిభా పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి.రమణమూర్తి, ఎస్ఎస్ వర్మ, ప్రాజెక్ట్ డైరెక్టర్ (యు సి డి), కార్యదర్శి బి.వి. రమణ, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు తదితరులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలను వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ పి ఎమ్. సత్యవేణి మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన మహాత్మా జ్యోతిభా పూలే సేవలు ఎనలేనివని, ఈ దేశ ప్రజలు ఎప్పటికీ ఆయనను గుర్తుంచుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఆఫీసు ఇంచార్జ్ ఆనంద్, పర్యవేక్షకులు రియాజ్, ఇతర అధికారులు, జీవీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పూలే సేవలు మరువలేనివి

### :రాష్ట్ర ఎస్.సి కమిషన్ సభ్యులు రావాడ సీతారాం

**విశాఖపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**

సామాజిక సంస్కర్త, విద్యావేత్త జ్యోతీరావ్ పూలే 199 వ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆంధ్ర యూనివర్సిటీ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కమిషన్ సభ్యుడు రావాడ సీతారాం పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ పూలే తన జీవితమంతా మహిళలు, దళితులు, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం, విద్యాభివృద్ధి




కోసం పోరాడారని కొనియాడారు. 1873లో కులరహిత సమాజం కోసం, సత్యశోధక సమాజ్ స్థాపించారని గుర్తు చేసారు. పూలే సేవలు అనుసరణీయమన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను చెల్లింపుదారులకు గొప్ప సదవకాశం

- 50 శాతం వడ్డీ మాఫీను వినియోగించుకోండి
- ఈ నెల 30వ తేదీ వరకు ఏక మొత్తంలో చెల్లించుకునే సదవకాశం
- జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్

**విశాఖపట్నం ,ఏప్రిల్ 11, ప్రభాతవార్త:**



ఆస్తి పన్ను చెల్లింపుదారులకు, గృహ యజమానులకు రాష్ట్ర ప్రభుత్వం గొప్ప సదవకాశాలను కల్పించిందని, 2026 మార్చి 31 వరకు ఉన్న ఆస్తిపన్ను బకాయిలు పై 50 శాతం వడ్డీ మాఫీ ను పొడిగిస్తూ 2026 ఏప్రిల్ 30వ తేదీలోగా ఏక మొత్తంలో ఒకేసారి చెల్లించుకునే మరొక అవకాశాన్ని కల్పించిందని, అలాగే 202627 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులను 2026 ఏప్రిల్ 30 లోగా చెల్లించిన వారికి 5 శాతం రిబేటు ను కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసిందని, ఈ సదవకాశాలను మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో గల ఆస్తిపన్ను దారులు, గృహ యజమానులు తప్పకుండా వినియోగించుకోవాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ వివరిస్తూ..,మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని గృహ యజమానులకు / ఆస్తిపన్ను చెల్లింపుదారులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు తేది 31.03.2026 లోగా ఆస్తిపన్ను బకాయిలు ఏక మొత్తము ఒకేసారి చెల్లించిన వారికి 50 శాతం వడ్డీను మాఫీ చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన విషయం నగర ప్రజలకు విదితమేనని , ఈ సదవకాశం వినియోగించుకొన లేకపోయిన ఆస్తిపన్ను చెల్లింపుదారులకు మరొకసారి ఈ అవకాశం కల్పిస్తూ, సదరు గడువు తేది 30.04.2026 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం మెమో నెం. 3161714/సి2/2026 యం.ఎ. యు.డి. (సి2) డిపార్టుమెంటు, తేది 01.04.2026 ద్వారా ఉత్తర్వులు జారీచేసియున్నారన్నారు.. కావున, ఆస్తిపన్ను బకాయిదారులు అందరూ ఈ సదవకాశం వినియోగించుకొని జి.వి.యం.సి.కి చెల్లించవలసిన ఇంటిపన్ను , ఖాళీ స్థలాల పన్ను బకాయిలు తేది 30.04.2026 లోగా చెల్లించి 50 శాతం వడ్డీ రాయితీ లబ్ధిని పొందవలసినదిగా కోరడమైనదన్నారు .అలాగే ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ కార్పొరేషన్ల చట్టం 1955, సెక్షన్ 264 (3) అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం 202627 ప్రస్తుత ఆర్థిక సంవత్సరము నకు సంబంధించిన ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులను 2026 ఏప్రిల్ 30 లోగా చెల్లించిన వారికి 5 శాతం రిబేటు ను రాష్ట్ర ప్రభుత్వం కల్పించినదని, కావున ఆస్తిపన్ను చెల్లింపుదారులు, గృహ యజమానులు 202627 ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అనగా తేది 01.04.2026 నుండి తేది 31.03.2027 వరకు గల సంవత్సర కాలమునకు చెల్లించవలసిన ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులను 2026 ఏప్రిల్ 30వ తేదీలోగా చెల్లించి తమ ఆస్తిపన్ను డిమాండ్ పై 5 శాతం రిబేటు ను పొందవలసినదిగా కోరడమైనదన్నారు.కావున విశాఖ నగర పరిధిలోని గృహ యజమానులు / ఆస్తిపన్ను చెల్లింపుదారులు ప్రభుత్వం వారు కల్పించిన ఈ సదావకాశములు వినియోగించుకొని జి.వి.యం.సి.కి చెల్లించవలసిన ఇంటిపన్నులు, ఖాళీ జాగా పన్నుల బకాయిలు వెంటనే చెల్లించి 50 శాతం వడ్డీ మినహాయింపును అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఆస్తి , ఖాళీ స్థలాల పన్నుపై 5 శాతం రిబేటును పొంది నగర అభివృద్ధిలో భాగస్వాములు కావలసినదిగా కోరడమైనదన్నారు.

## అరుదైన శస్త్ర చికిత్సతో వ్యక్తి ప్రాణాలు కాపాడిన అపోలో వైద్యులు



**ఆరిలోవ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**

ఆరిలోవ అపోలో ఆసుపత్రిలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తికి అరుదైన శస్త్ర చికిత్స చేసి అపోలో వైద్యులు ప్రాణాలు కాపాడారు. వివరాల్లోకి వెళ్తే... ఒక వ్యక్తి రోడ్డు పక్కన వేసిన ఇనుప కంచె గుచ్చుకోవడం వలన తీవ్రమైన శ్వాసకోశ సమస్యలు, మెడపై లోతైన గాయాలతో ఎమర్జెన్సీ విభాగంలో చేరాడు. లారింక్స్ ట్రాకియా పూర్తిగా వేరుపడటం, థైరాయిడ్ , క్రికాయిడ్ కార్టిలేజ్ల పగుళ్ళు, ముందు క్రికాయిడ్ లేమినా పూర్తిగా దెబ్బతినడం తోడు ఊపిరితిత్తులు దెబ్బతినడం వలన రొమ్ము భాగం ఉబ్బిపోయి పక్కటెముక పగుళ్ళు, కాలేయం దెబ్బతినడం కూడా జరిగింది. అపోలో అనెస్థీసియా బృందం రోగి వచ్చిన వెంటనే తీవ్రంగా దెబ్బతిన్న శ్వాసనాళాన్ని కాపాడి నిర్మాణ విచ్ఛేదన స్థాయిని దృష్టిలో పెట్టుకుంటే సాంకేతికంగా చాలా కష్టమైన మొదటి అడుగు. స్థిరమైన శ్వాసమార్గాన్ని ఏర్పరచడానికి అత్యవసర ట్రాకియోస్టమీ నిర్వహించబడింది. అదే సమయంలో థొరాసిక్ బృందం చెస్ట్ డ్రెయినేజ్ ద్వారా న్యూమోథోరాక్స్ను నిర్వహించి అబ్డామినల్ బృందం కాలేయం దెబ్బపై దృష్టి పెట్టింది. తర్వాత రోగిని మానిటరింగ్ కోసం క్రిటికల్ కేర్ యూనిట్కు తరలించి తదుపరి అంతిమ పునర్నిర్మాణ శస్త్రచికిత్సకు డాక్టర్ కె. ధీరజ్, అపోలో క్యాన్సర్ సెంటర్, హెడ్ నెక్ సర్జికల్ ఆంకాలజిస్ట్ నేతృత్వం వహించి థైరోట్రాచియల్ అనాస్టమోసిస్ నిర్వహించారు. వేరుపడిన శ్వాసనాళ నిర్మాణాలను శస్త్రచికిత్స ద్వారా తిరిగి కలపడం అలాగే కార్టిలేజ్ పగుళ్ళ రిడక్షన్, సబ్గ్లాటిక్ స్టెనోసిస్ నుండి కూడా విముక్తి చేశారు. శస్త్రచికిత్స సమయంలో నూతన ఆవిష్కరణగా, డాక్టర్ ధీరజ్ రోగి స్ట్రాప్ మాంసపేశిని ఉపయోగించి పోయిన పోస్టీరియర్ లేమినాను పునర్నిర్మించారు. నయమవుతున్న సమయంలో శ్వాసనాళ పేటెన్సీని కాపాడటానికి సబ్గ్లాటిక్ స్టెంట్గా మాంట్గోమెరీ టిట్యూబ్ అమర్చారు. ఈ విధానం ద్వారా శస్త్రచికిత్స టేబుల్పైనే రోగి వెంటిలేటర్ సహాయం నుండి విముక్తి పొందాడు, మాట్లాడే సామర్థ్యాన్ని తిరిగి పొందాడు. శస్త్రచికిత్స ముగిసే సమయానికి స్వతంత్రంగా ముక్కు ద్వారా శ్వాస తీసుకోగలిగాడని డా. ధీరజ్ గారు అన్నారు. అత్యంత ఛాలెంజ్ గా తీసుకున్న ఈ కేసు విజయవంతమవడానికి కృషి చేసిన అనస్తేషియా, థొరాసిక్, అబ్డమినల్, క్రిటికల్ కేర్ మరియు సర్జరీ యూనిట్లను అపోలో సి ఓ ఓ డా. కృష్ణ ప్రసాద్ గారు ప్రత్యేకంగా అభినందించారు.

## ఇరానీ మహిళలకు రూ.1,50,000 ఆర్థిక సహాయం

**విశాఖపట్నం, ప్రభాతవార్త**



పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా విశాఖలో చిక్కుకున్న ఇరానీ మహిళలకు వక్ఫ బోర్డ్ ఆధ్వర్యంలో 1,50,000 రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేశారు. జిల్లా కలెక్టరేట్లో వక్ఫ బోర్డ్ కార్యాలయంలో ఇద్దరు ఇరాన్ మహిళలు కష్టాలు పడుతున్నారని తెలుసుకొని, వారికీ అండగా తమవంతు సహాయాన్ని అందజేశారు. ఫార్మసీ చదవడానికి వచ్చిన ఇద్దరు మహిళలు జీనాబ్ మహమ్మది, సాల్మన్ మహమ్మదీ యుద్ధం కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిసి వారికీ ముస్లిం వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఆర్థిక సహాయాన్ని అందజేశామని పేర్కొన్నారు. సొసైటీ సభ్యులు హార్థిక సహాయం అందించడంతో ఇరానీ మహిళలు భావోద్వేగానికి లోనై ఆనందం వ్యక్తం చేశారు. పది రోజుల క్రితం వరకు తమ కుటుంబసభ్యులు టచ్ లో ఉన్నారని.. ఆ తర్వాత నుంచి వారిని సంప్రదించడానికి ప్రయత్నిస్తే ఆచూకీ తెలియలేదన్నారు. డబ్బులు లేక ఇబ్బందిపడుతున్నామని వారి ఆవేదనను వెళ్ళబుచ్చారు. ఈ కార్యక్రమంలో మక్కా మసీద్ ప్రెసిడెంట్ ఎస్.కె అబ్దుల్ మునీర్, సెక్రెటరీ సయ్యద్ అమీర్ జాన్, హాజీ ఇక్రం అలీ, చిరాగ్ అలీ, షకీల్, అహ్మద్ అలీ, ఇనియతుల్లా బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరిలోవలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**ఆరిలోవ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**



భారత సామాజిక తత్త్వవేత్త, ఉద్యమ కారుడు, సంఘసేవకుడు మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి సందర్భంగా 13వ వార్డు, సెక్టర్ 5, కనకమహాలక్ష్మినగర్ లో జ్యోతిరావు పూలే సేవాసమితి అధ్యక్షులు చిట్టూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వార్డు టీడీపీ అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు పాల్గొని జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులు అర్పించి ఆయన చేసిన త్యాగాలు, పోరాటాలు, సేవలు గురించి కొనియాడారు.ఈ కార్యక్రమంలో వార్డు జనసేన అధ్యక్షులు నీలి పైడిరాజు, వార్డు టీడీపీ ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి, ఉపాధ్యక్షులు కిల్లంశెట్టి శ్రీనివాస్, పి.ఐ బాలరాజు, తూర్పు ఎస్సి సెల్ అధ్యక్షులు పట్టా నూకరాజు తదితరులు పాల్గున్నారు.

## భారతీయ సంస్కృతి మహోన్నతమైనది : సిద్ధాంత శిరోమణి రమేష్ శర్మ

**విశాఖపట్నం, ప్రభాతవార్త**



ద్వారకానగర్ పబ్లిక్ లైబ్రరీలో భారత్ వికాస్ పరిషత్ విశాఖపట్నం శాఖ 2026 -2 కి గాను నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అమ్మవారి ఉపాసకులు పంచాంగ కర్త సిద్ధాంత శిరోమణి బ్రహ్మశ్రీ అక్కా జోస్యుల రమేష్ శర్మ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. అనంతరం ఆయన నూతన కార్యవర్గాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ భారతీయ సంస్కృతి మహోన్నతమైనదని భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను ఆచరించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. వేద భూమిగా కర్మభూమిగా ప్రకాశిస్తున్న ఈ భారతదేశం దైవభక్తికి దేశభక్తికి నిదర్శనంగా నిలిచిందని పేర్కొన్నారు .భారత్ వికాస్ పరిషత్ విశాఖపట్నం శాఖ జాతీయస్థాయిలో అత్యున్నతమైన శాఖగా విరాజిల్లాలని తెలిపి నూతన కార్యవర్గానికి వారి ఆశీస్సులను అందజేసి సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను ప్రశంసించారు. నూతన కార్యవర్గం : భారత్ వికాస్ పరిషత్ విశాఖపట్నం శాఖ అధ్యక్షులుగా సిహెచ్ వి సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా ఎస్ నారాయణస్వామి, కార్యదర్శిగా వి జవహర్, కోశాధికారిగా డి వెంకటరావు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా ఎస్ గోపాలరావు వ్యవహరించగా అతిథులుగా పి నిర్మల, వి సన్యాసిరాజు, రమేష్ చంద్ జైన్, యం వి వి సత్యనారాయణ, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం వి రాజశేఖర్ తదితరులు పాల్గొని ప్రసంగించి నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. సభానంతరం పంచాంగ కర్త రమేష్ శర్మని ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. బివిపి సభ్యులు, పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే,బాక్సింగ్ వంటి క్రీడలను ప్రోత్సహించాలి

- *క్రీడాకారులకు హైవే సంస్థ తరుపున,తనవంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తాం*
- *ఉత్తరాంధ్ర కిక్ బాక్సింగ్ చాంపియన్ షిప్2026 పోటీల ట్రోఫీ,*
- *బ్రోచర్ను ఆవిష్కరించిన హైవే వెంచర్స్ అధినేత,సినీ నిర్మాత డాక్టర్ హేమరావు చింతాడ*

**మాధవధార, ప్రభాతవార్త**



స్వీయ ఆత్మరక్షణ కోసం కరాటే,బాక్సింగ్ వంటి క్రీడలలో శిక్షణ తీసుకోవాలని ప్రముఖ రియల్ వ్యాపార సంస్థ హై వే వెంచర్స్ అధినేత,సినీ నిర్మాత డాక్టర్ హేమరావు చింతాడ సూచించారు.విశాఖ వేదికగా స్థానిక బీచ్ రోడ్డులోని గోకుల్ పార్కు వద్ద విశాఖ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ (వీ కె ఏ),ఫౌండర్ కె సింగ్, ప్రెసిడెంట్ నీలాపు శ్రీను, జనరల్ సెక్రటరీ గనగళ్ల రాజేష్ ఆధ్వర్యంలో అఫిలేటెడ్ (ఏపీ అమెచ్యూర్ కిక్ బాక్సింగ్,ఇండియన్ కిక్ బాక్సింగ్,స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) మే నెల 9,10 తేదీలలో జరగనున్నా ఉత్తరాంధ్ర కిక్ బాక్సింగ్ చాంపియన్ షిప్2026 పోటీల ట్రోఫీ, బ్రోచర్ ను హై వే వెంచర్స్ ముఖ్య కార్యాలయంలో డాక్టర్ హేమరావు చింతాడ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రత్యేక ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు.ఇటువంటి క్రీడలకు తనవంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా వుంటాయని హేమరావు హామీఇచ్చారు. వి కె ఏ జనరల్ సెక్రటరీ గనగళ్ల రాజేష్ మాట్లాడుతూ సమాజ సేవాలో ముందువుండే హై వే వెంచర్స్ అధినేత చేతులమీదుగా ట్రోఫీ ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్స్ చింతాడ ఢిల్లీశ్వరరావు, సనపల చిన్నబాబు,అరవింద్ స్వామి,పోటీల నిర్వాహకులు సుధాకర్,సంతోష్,సురేంద్ర,యల్లరావు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితురాలికి మాజీ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి ఆర్థిక సాయం

**గాజువాక, ఏప్రిల్ 11,ప్రభాతవార్త**



జీవీఎంసీ 69వ వార్డ్ తుంగ్లా గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన పెట్లి కుంచమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న వార్డ్మాజీకార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి శనివారం ఆమెకు అండగా నిలిచారు. మానవతా దృక్పథంతో బాధితురాలి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 10,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నప్పుడు వారికి తోచిన సాయం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెట్లి అర్జున్, ఈతల పాక మంగరాజు, పెట్లి సుమన్, పెట్లి వరహాలు, ఏవీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

**గాజువాక,ఏప్రిల్ 11,ప్రభాతవార్త**



మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతిని పురస్కరించుకుని శనివారం స్టీల్ ప్లాంట్ ఆర్చ్ వద్ద ఆయన విగ్రహానికి టీడీపీ రాష్ట్ర పరిశీలకులు పప్పు రాజారావు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సమానత్వం, మహిళా విద్య కోసం పూలే చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కేబీఆర్ అంబేద్కర్, బత్తుల శ్రీనివాస్, బాల జగజ్జీవన్ తదితర కార్మిక నాయకులు, స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా పూలే జయంతి..

**గాజువాక, ఏప్రిల్ 11,ప్రభాతవార్త**



మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని శనివారం గాజువాకలోని బీసీవై పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు అల్లు రమణ యాదవ్ మాట్లాడుతూ.. బీసీల హక్కుల సాధన కోసం తమ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ చేపట్టిన అమర నిరాహార దీక్షకు మద్దతు ప్రకటించారు. కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించి బీసీవై పార్టీ డిమాండ్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూలే ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి

- ఏపీటీడీపి అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

**గాజువాక,ఏప్రిల్ 11,ప్రభాతవార్త**



అణగారిన వర్గాల అభివృద్ధి, మహిళోద్ధరణకు మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన సేవలు మరువలేనివని ఏపీటీడీపి అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. శనివారం గాజువాక పార్టీ కార్యాలయంలో పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం పల్లా మాట్లాడుతూ.. పూలే జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని యువత ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు గుర్రం నూకరాజు, అంగ కృష్ణ, తమ్మిరెడ్డి శివప్రసాద్, కనక భవాని, అంజిబాబు, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య ఘర్ పథకాన్ని వినియోగించుకోవాలి

- ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

**గాజువాక,ఏప్రిల్ 11,ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఖీప్రధానమంత్రి సూర్య ఘర్ఖీ పథకం పేదలకు ఎంతో మేలు చేస్తుందని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం చిన కోరాడ ఎస్సీ కాలనీలో ఈ పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ.. జిల్లాలోనే మొదటిగా గాజువాకలో ఈ కార్యక్రమం ప్రారంభం కావడం సంతోషకరమన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ లభిస్తుందని, మండలంలోని 350 మంది అర్హులందరికీ దీనిని వర్తింపజేయాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు, మొల్లి పెంటిరాజు, పులి లక్ష్మీబాయి రమణ, ఏపీఈపీడీసీఎల్ అధికారులు స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రేడియో కేంద్రం వద్ద రైతు బజారు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే పల్లాకు వినతి

**గాజువాక,ఏప్రిల్ 11,ప్రభాతవార్త**



రేడియో కేంద్రం సమీపంలోని కాలనీ ప్రజల సౌకర్యార్థం స్థానికంగా రైతు బజారును ఏర్పాటు చేయాలని చదరం తులసిరామ్ ఎమ్మెల్యే పల్లా శ్రీని వాస రావును కోరారు. శనివారం ఆయనకు వినతి పత్రం అందజేస్తూ కూరగాయల కోసం అగనంపూడి లేదా కూర్మన్నపాలెం వరకు 2కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తోందని వివరించారు. దీనిపై ఎమ్మెల్యే సాను కూలంగా స్పందిస్తూ త్వరలోనే స్థల పరిశీలన చేసి రైతు బజారు ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## అపార్ట్మెంట్ పైనుంచి పడి హైదరాబాద్ యువకుడి మృతి

**గాజువాక,ఏప్రిల్ 11,ప్రభాతవార్త:**

గాజువాక పరిధిలోని సెలిస్ట్ అపార్ట్మెంట్ పైనుంచి పడి ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. శనివారం ఉదయం జరిగిన ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్కు చెందిన వంతల పూర్ణ నాగతేజ శుక్రవారం రాత్రి గాజువాకలోని సెలిస్ట్ అపార్ట్మెంట్కు చేరుకున్నాడు. అక్కడ ఉంటున్న తన తమ్ముడు, స్నేహితులతో కలిసి రాత్రి గడిపాడు.



కాగా, శనివారం ఉదయం అపార్ట్మెంట్ పైనుంచి కింద పడిపోవడంతో నాగతేజ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న గాజువాక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదవశాత్తూ కాలుజారి పడ్డాడా లేక మరేదైనా కారణం ఉందా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## అణగారిన బతుకుల్లో ఆశాజ్యోతి జ్యోతిరావ్ పూలేజ్యోతిరావ్

- పూలేకు నివాళులర్పించిన బీజేపీ జనతా వారధి కో కన్వీనర్ మూల వెంకటరావు

**మాధవధార, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**



సామాజిక సంస్కర్త, ఉద్యమకారుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అంటరానితనాన్ని రూపుమాపడానికి కృషి చేసిన సామాజిక సంస్కర్త, మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి, నిత్య స్ఫూర్తి ప్రదాత, మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి సందర్భంగా విశాఖపట్నం లోని జిల్లా కోర్టు ఎదురుగా ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి బీజేపీ జనతా వారధి కో కన్వీనర్ మూల వెంకటరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వివక్ష పై జ్యోతిరావు పూలే చాలా పోరాటం సాగించారని, జ్ఞానం అనేది ఏ ఒక్కరి సొత్తు కాదని అన్నారని ఆయన తెలిపారు. జ్ఞానాన్ని కొన్ని కులాల వాళ్లు మాత్రమే సంపాదించాలనే ఛాందస సిద్ధాంతాన్ని పూలే తీవ్రంగా వ్యతిరేకించే వారని, సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలు చదువుకోకపోతే సమాజం అభివృద్ధి చెందదని పూలే భావించారని ఆయన అన్నారు. 1848 ఆగస్టులో తొలిసారిగా బాలికల కోసం స్వయంగా ప్రత్యేక పాఠశాలను స్థాపించి, అన్ని కులాల వారికి ప్రవేశం కల్పించి, పూలే భార్య సావిత్రిబాయిని పాఠాలు చెప్పడానికి పంపించారన్నారు. 1855లో శ్రామికుల కోసం రాత్రి బడి స్థాపించారని, వితంతు వివాహాల గురించి పూలే ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారన్నారు. 1873 డిసెంబర్ 25న తొలి వితంతు వివాహం జరిపించి, వితంతువులైన గర్భిణీ స్త్రీలకు ఆశ్రయం కల్పించారన్నారు. 1853లో వితంతు మహిళల అనాధ శిశువుల కోసం "సేవా సదనం" అనే సంస్థను ఒక భారతీయుడు స్థాపించడం ఇదే తొలిసారి అని గుర్తుకు చేసుకున్నారు. 1888లో మద్యం దుకాణాలు మూయించవలసినదిగా అప్పటి అధికారులకు లేఖలు రాశారని, కుల వ్యవస్థ సమూలంగా నిర్మూలన కావాలని ఆయన ఎంతగానో కోరుకున్నారన్నారు. చిన్న వయసులోనే విద్యా గంధాన్ని వెదజల్లడానికి అంకితమైన జ్యోతిబాసావిత్రిబాయి పూలే దంపతులను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కోరుకుంటున్నట్లు మూల వెంకటరావు తెలిపారు.

## ఘనంగా బిజెపి జెండా పండుగ

**గాజువాక,ఏప్రిల్ 11,ప్రభాతవార్త**




బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా చేపట్టిన ఖీమన ఊరు మన జెండాఖీ కార్యక్రమం శనివారం కొత్తగాజువాకలో ఉత్సాహంగా సాగింది. మండల పరిధిలోని కణితి రోడ్డు వంటిల్లు కూడలి వద్ద నూతన జెండాను ఆవిష్కరించారు. నియోజకవర్గ ఇంచార్జి, రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ.. ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని ప్రతి వార్డులోనూ నూతన జెండాలను ఎగురవేస్తున్నట్లు తెలిపారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. మండల అధ్యక్షుడు ఒమ్మి రంగనాయకులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు గూటూరు శంకరరావు, బాటా శ్రీనివాసరావు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి

**గాజువాక, ఏప్రిల్ 11,ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని బిజెపి రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ డా.కరణంరెడ్డి నరసింగరావు (కేఎన్ఆర్) పిలుపునిచ్చారు. పాత గాజువాకలో నిర్వహించిన ఖీపండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ఖీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన పీఎం ఆవాస్ యోజన, ఉజ్వల, ఆయుష్మాన్ భారత్, పీఎం విశ్వకర్మ, ముద్ర లోన్ వంటి పథకాల ద్వారా సామాన్యులకు కలిగే ప్రయోజనాలను కార్యకర్తలు క్షేత్రస్థాయిలో వివరించాలన్నారు. జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు ముఖ్య అతిథిగా హాజరైన ఈ సమావేశంలో మండల అధ్యక్షురాలు పావని, రాష్ట్ర నాయకులు నాగేంద్ర, కేశవ్ కాంత్, విజయానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీసీల డిమాండ్లు నెరవేర్చాలి: బీసీవై పార్టీ

**గాజువాక,ఏప్రిల్ 11,ప్రభాతవార్త**



బీసీల హక్కుల సాధనకై తమ పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ చేపట్టిన దీక్షకు మద్దతుగా శనివారం విశాఖలో బీసీవై పార్టీ నిరసన వ్యక్తం చేసింది. జిల్లా కోర్టు ఎదురుగా ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అల్లు రమణారావు యాదవ్ మాట్లాడారు. బీసీ రక్షణ చట్టం తీసుకురావాలని, అమరావతిలో కుల భవనాలకు వెయ్యి ఎకరాలు కేటాయించాలని, స్థానిక సంస్థల్లో 44 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కూటమి ప్రభుత్వానికి తగిన మూల్యం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నేతలు పల్ల వెంకట అప్పారావు, సి.ఎం. బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ మహాసభల గోడపత్రిక విడుదల

**గాజువాక,ఏప్రిల్ 11,ప్రభాతవార్త**



తిరుపతిలో ఈనెల 26 నుంచి 28 వరకు జరగనున్న ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర నేత కాండ్రేగుల సత్యాంజనేయ కోరారు. శనివారం కాకరలోవలో మహాసభల గోడపత్రికను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంట్రాక్టు కార్మికులకు రూ. 26 వేల కనీస వేతనం అమలు చేయాలని, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పారిశ్రామిక ప్రాంత కన్వీనర్ గుడాల రాంబాబు మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల కోసం పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు కామేశ్వరరావు, వెంకటేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య నివారణకు సిపిఎం బైక్ యాత్ర

**గాజువాక,ఏప్రిల్ 11,ప్రభాతవార్త**



పరిశ్రమల కాలుష్యం నుంచి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మల్కాపురం జోన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం భారీ బైక్ యాత్ర నిర్వహించారు. కాకర్లలోవలో ప్రారంభమైన ఈ యాత్ర పలు కాలనీల మీదుగా మల్కాపురం వరకు సాగింది. ఈ సందర్భంగా జోన్ కార్యదర్శి పి.పైడిరాజు మాట్లాడుతూ.. గంగవరం పోర్టు బొగ్గు ధూళి, రసాయన వాయువుల వల్ల ప్రజలు క్యాన్సర్, శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాలుష్య నివారణ కోరుతూ ఆదివారం సాయంత్రం 4 గంటలకు గాజువాక జగ్గు జంక్షన్ వద్ద జరిగే బహిరంగ సభకు రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు హాజరవుతారని, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పెంటారావు, లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వడ్లపూడిలో భాజపా జెండా పండుగ

**గాజువాక,ఏప్రిల్ 11,ప్రభాతవార్త**

భాజపా 47వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని వడ్లపూడి పరిధిలోని కూర్మన్నపాలెం, దువ్వాడ ప్రాంతాల్లో శనివారం పార్టీ జెండాలను ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నియోజకవర్గ ఇంచార్జి కరణంరెడ్డి నరసింగరావు, మండల అధ్యక్షుడు అశోక్ చేబ్రోలు, జిల్లా ప్రధాన కార్యదర్శి నూకరాజు పాల్గొన్నారు.



vsp10:vsp10.qxd 11-04-2026 22:19 Page 1






## ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ



కశింకోట ఏప్రిల్ 11, ప్రభాత వార్త; స్థానిక రాజీవ్ గాంధీ ఆర్.ఇ.సి.ఎస్ పాలిటెక్నిక్లో పాలీసెట్ శిక్షణా తరగతులకు హాజరవుతున్న సుమారు 120 మంది విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణి చేశామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. ఉమాశంకర్ తెలిపారు. విద్యార్థులు చక్కగా పాలీసెట్ ఎంట్రన్స్ పరీక్షకు ప్రిపేర్ అయ్యి, మంచి ర్యాంకులు సాధించాలని విద్యార్థులకు సూచన చేసారు. ఆర్.ఇ.సి.ఎస్ వినియోగదారులు అయిన అనకాపల్లి, కశింకోట, మునగాపాక, సబ్బవరం, పరవాడ మండలాలకు చెందిన విద్యార్థులకు కళాశాలలో 50 శాతం అడ్మిషన్లు కేటాయించారని, వినియోగదారుల కోటాలో కూడా అడ్మిషన్ పొందే అవకాశం ఉంటుంది అని విద్యార్థులకు తెలియచేసారు. అసోసియేట్ ప్రిన్సిపాల్ కె. శివ, జనరల్ సెక్షన్ విభాగాధిపతి శరగడం గణేష్, ఆఫీస్ సూపరింటెండెంట్ కె. శివరాం, అధ్యాపకులు పాల్గొన్నారు.

## విసన్నపేటలో చోరీ.. 69 వేలు నగదు అపహరణ

కసింకోట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త; మండలంలోని విస్సన్నపేట గ్రామంలో ఒక కిరాణా షాప్ లో గుర్తుతెలియని దండగలు తలుపులు పగలగొట్టి లోపలికి ప్రవేశించి డ్వాక్రాకి సంబంధించిన నగదు 69,000 అపహరించినట్లు బాధితురాలు నడిశెట్టి గౌరీ పార్వతి కసంకోట పోలీసులకు ఫిర్యాదు చేశారు. కసింకోట సిఐ అల్లు స్వామి నాయుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 9న నడిశెట్టి గౌరీ పార్వతి ఒంపోలు గ్రామంలో జరిగిన ఒక వివాహ కార్యక్రమానికి హాజరయ్యారు. అదే రోజు రాత్రి 11 గంటలకు తన స్వగ్రామైన విసన్నపేటకు తిరిగివచ్చారు. అనంతరం పదో తారీఖున మధ్యాహ్నం 12 గంటలకు దుకాణం తెరుచుటకు గౌరీ పార్వతి వెళ్ళగా తలుపులు పగలగొట్టి ఉండడం గమనించింది. లోపలికి వెళ్లి చూడగా దివాకర గ్రూపులకు సంబంధించిన 69,000 నగదు అపహరణకు గురైనట్లు గుర్తించింది. వెనివెంటనే కసింకోట ఎస్సై మనోజ్ కుమార్ కు ఫిర్యాదు అందజేశారు. ఎస్సై పి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో క్లూస్ టీమ్స్ క్లూస్ టీమ్లును పిలిపించి, సీసీ ఫుటేజ్లను పరిశీలించి దొంగలను గుర్తించుటకు దర్యాప్తు కొనసాగిస్తున్నారని సీఐ స్వామి నాయుడు తెలిపారు.

## చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్లో తల్లికి వందనం కార్యక్రమం



ఎలమంచిలి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా తల్లికి వందనం కార్యక్రమాన్ని శనివారం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. కార్యక్రమానికి ఆరో తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు ఉన్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల పాదములను కడిగి పూజ చేసి వారికి వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ తల్లితండ్రులే మనకి ప్రత్యక్ష దైవాలని తల్లిదండ్రులను పూజిస్తే ప్రతి ఒక్కరూ ఎంతో ఉన్నతమైన జీవితాన్ని పొంది అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తారని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఏ. జి. ఎం సురేష్, ఆర్. ఐ గోపీనాథ్, డీన్ దత్తు, సి బ్యాచ్ ఇంచార్జ్ లోవేశ్వరరావు, అసిస్టెంట్ డీన్ శ్రీను, ఏ.వో ప్రకాష్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## గురజాడ డిగ్రీ కళాశాల ఆవరణలో రేపు జాబ్మేళా

ఎలమంచిలి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీ గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో సోమవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రేమ్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ జాబ్ మేళాలో మ్యాజిక్ బస్, ఇండియా ఫౌండేషన్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళాలో ఫాక్సికాన్, అపోలో టైర్స్, టాటా జాస్మిన్, సౌత్ వంటి ఎనిమిది ప్రఖ్యాత సంస్థలు పాల్గొంటున్నాయని, దీనికి సంబంధించిన రిజిస్ట్రేషన్ ఫీజు అదే రోజు ఉదయం 10 గంటలకు జరుగుతాయని ప్రిన్సిపాల్ తెలిపారు. కాబట్టి నిరుద్యోగులు మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జ్యోతిరావ్ పూలే విగ్రహావిష్కరణ



అనకాపల్లి,ఏప్రిల్ 11,( ప్రభాత వార్త): మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా స్థానిక భీముని గుమ్మం హైస్కూల్లో అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ జ్యోతిరావుపూలే విగ్రహా న్ని ఆవిష్కరించారు. ఏపియుఫిఇడిసి ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ , హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ బత్తుల తాతయ్య బాబు పాల్గొన్నారు. రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సబ్బవరపు గణేష్ ఆధ్వ ర్యంలో పూలే విగ్రహా ఆవిష్కరణలో భాగంగా పూలే గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు. అనంతరం జయంతి కేకును కట్ చేసి పిల్లలకి అందించారు. రామకృష్ణ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే భారతదేశంలో మహిళా విద్య, కుల నిర్మూలన, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త. మహారాష్ట్రకు చెందిన ఆయన, భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలను స్థాపించారు. సత్యశోధక్ సమాజ్ ఏర్పాటు చేసి, కుల వివక్షకు వ్యతిరేకంగా, సమ సమాజం కోసం నిరంతరం శ్రమించారు. స్త్రీలకు విద్య అవసరమని బలంగా నమ్మి, దంపతులిద్దరూ కలిసి బాలికల పాఠశాలలు, రాత్రి బడులను ఏర్పాటు చేశారు. అంటరానితనం, కుల సోపానక్రమాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఖిసత్యశోధక్ సమాజ్ఖి సత్య శోధకుల సమాజం ద్వారా దిగువ కులాల ప్రజల హక్కుల కోసం కృషి చేశారు. వితంతు పునర్వివాహాలను ప్రోత్సహిం చారు, బాల్య వివాహాలను వ్యతిరేకించారు. సామాజిక సేవకు గుర్తింపుగా ఆయనకు మహాత్మా బిరుదు లభించింది అని అన్నారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ చక్రవర్తి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సామాజిక తత్వవేత్త జ్యోతిరావ్ పూలే : గంటా



కసింకోట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త; సామాజిక తత్వ వేత్త జ్యోతిరావు పూలే అని విశాఖపట్నం ఉత్తర ఎమ్మెల్యే మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు.కశింకోట మండలం పెరంటలపాలెం గ్రామంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సామాజిక తత్వవేత్త నవయుగ వైతాళికుడు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఘ్నన గా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ..మాజీ మంత్రివర్యులు భీమిలి నియోజకవర్గం శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు. రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫోస్ట్రక్చర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనకాపల్లి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ విచ్చేసి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు గంటా మాట్లాడుతూ 19 వ శతాబ్దపు భారతదేశం అణచివేత సామాజిక నిర్మాణానికి సవాల్ చేయటానికి తన జీవితాన్ని అంకితం చేసిన సంఘసంస్కర్త గొప్ప ఆలోచనపరుడు ఆ రోజుల్లో భారతదేశ బాలికల కోసం ప్రత్యేకించి ఒక పాఠశాలను ప్రారంభించడం భారతదేశంలోని మొట్టమొదటి వ్యక్తి విద్య యొక్క విస్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా ఈయనే అని అన్నారు. అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిలోద్ధారణకు కృషి చేశాడు ..పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ జాతి వివక్ష లేని సమసమాజ స్థాపన కోసం జీవితం మొత్తాన్ని అంకితం చేసిన మహానుభావులు తెలియజేశారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొంతిని శ్రీనివాసరావు జిల్లా తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి ఉగ్గిని రమణమూర్తి సిద్దిరెడ్డి శ్రీనివాసరావు గొంతినీ చిరంజీవి కలిగట్ల సింహాద్రి బుదిరెడ్డి గంగయ్య, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పట్టణాభివృద్ధిపై కొణతాల సమీక్ష



అనకాపల్లి / రూరల్, ఏప్రిల్ 11,( ప్రభాత వార్త): పట్టణ అభివృద్ధి పై జివిఎంసి అదికారులతో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ శనివారం సమీక్ష నిర్వహించారు. జీవీఎంసీ సంబంధిత అధికారులతో నియోజకవర్గ అభివృద్ధి కొరకు సమీక్ష చేసి వివరాలు అడిగి తెలుసుకుని తగు సూచనలు చేశారు. జీవీఎంసీ జోనల్ కమిషనర్ చక్రవర్తి, డిఈలు, ఏఈలు, అధికారులు పాల్గొన్నారు.

## అచ్చుతాపురంలో జ్యోతిరావ్ పూలే జయంతి





అచ్చుతాపురం, ఏప్రిల్ 11,ప్రభాతవార్త : అచ్చుతాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రముఖ సామాజిక సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ పుష్పాంజలి ఘటించి వినమ్ర నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే దళితుల అభ్యున్నతి, అంటరాని తనం నిర్మూలన, కులవ్యవస్థ వ్యతిరేక పోరాటంలో జీవితాంతం అహర్నిశలు శ్రమించిన మహానుభా వుడని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన మార్గం నేటి తరానికి ప్రేరణగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరూ ఆయన ఆలోచనలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం నిర్వహించిన ప్రజా దర్బార్లో ప్రజల సమస్యలను స్వయంగా వినిపించి, పరిష్కారానికి కట్టుబడి ఉంటామని నాయకులు హామీ ఇచ్చారు. మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ దొక్కా నాగభూషణం, యలమంచిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూనిశెట్టి రమణ, మాజీ ఎంపీపీ వడిశల శ్రీనివాసరావు, ఎంపీటీసీ నీరుకొండ నర్సింగరావు, పుర్రె శ్రీనివాసరావు, కర్రి వెంకట రమణ, కె.కె. రమేష్ రాజు, కె.కె. బాబుజి, కుండ్రపు వెంకు నాయుడు, లాలం రాజు, యాండ్ర అప్పలనాయుడు, దేశంశెట్టి అప్పలనాయుడు, కట్టుమూరి చిట్టేశ్వరావు, లాలం రమణ, రాజాన రాము నాయుడు, పిల్లా వరలక్ష్మి, లాలం సత్తిబాబు, ధర్మిరెడ్డి నాయుడు బాబు, కొలగాని శేషు, పిన్నమరాజు శైలేష్ రాజు, రాయి శ్రీను, కోలా నాగేశ్వరరావు, పెయ్యాల గిరి, గుర్రం గోవింద, కుందిరి అప్పలరాజు, శనివాడ ఆనందరావు, సుంకర శ్రీను, బద్ది తాతాజీ పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావ్ పూలే జయంతి



నక్కపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు జ్యోతిరావు పూలే అని పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. జ్యోతిరావు పూలేజయంతి సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గంలోని నక్కపల్లి మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశి నాయుడు, నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్య విస్తరణకు పూలే చేసిన సేవలు అమూల్యమని కొనియాడారు. సమాజంలో సమానత్వం, న్యాయం నెలకొల్పేందుకు ఆయన చూపిన మార్గం నేటికీ ప్రాసంగికమని పేర్కొన్నారు. యువత ఆయన సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకుని సమాజ నిర్మాణంలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, పైలా లింగ నాయుడు ,చించలపు పద్దు, నానేపల్లి రాఘవులు,టిడిపి నాయకులు వినోద్ రాజు,విలియంకేరి, పెద్దిరెడ్డిచిట్టిబాబు ,ఎళ్ల వరహాలు, పిఎసిఎస్ అధ్యక్షులుకొప్పిశెట్టి బుజ్జి, గుర్రం రామకృష్ణ,మజ్జూరి నారాయణరావు, కాశీవిశ్వనాథ్, పెద్దిరెడ్డి పండు, రమాకుమారి, తదితరులు ఉన్నారు.

## బుచ్చయ్యపేటలో పోలీసుల అవగాహన శిబిరం



బుచ్చయ్య పేట, ఏప్రిల్ 11, ప్రభాత వార్త : బుచ్చయ్య పేటలో పోలీసులు కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బుచ్చయ్యపేట గ్రామ శివారులో ఉపాధి హామీ పనులకు వెళ్లిన కార్మికులను కలిసి పలు కీలక అంశాలపై వారికి చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా కొత్త చట్టాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, పొక్సో చట్టం, మైనర్ డ్రైవింగ్ ప్రమాదాలు, సైబర్ నేరాల గురించి పోలీసులు వివరించారు. ఇటీవలి కాలంలో పగలు, రాత్రి సమయాల్లో ఇళ్లలో జరుగుతున్న దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ద్విచక్ర వాహనాలు దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో వాహనాలను తప్పనిసరిగా లాక్ చేసి, సురక్షిత ప్రదేశాల్లో పార్క్ చేయాలని బ్యానర్లు ప్రదర్శిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బుచ్చయ్యపేట పోలీస్ సిబ్బంది పాల్గొని కార్మికులతో ప్రత్యక్షంగా మాట్లాడి భద్రతా సూచనలు అందించారు.

## కూలీల కష్టానికి న్యాయం చేయండి ... బకాయిలు వెంటనే చెల్లించండి



(రాంబిల్లి ఏప్రిల్ 11 ప్రభాతవార్త) : కట్టుబోలు గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ )లో పనిచేసే ఉపాధి కూలీలకు బకాయిలు చెల్లించాలని శ్రామికులు ఆందోళన చేశారు. ఈ ఆందోళనలో ఐద్వా అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పి. మాణిక్యం పాల్గొన్నారు, ఆమె మాట్లాడుతూ మండుటెండలో పనిచేస్తున్న కూలీలకు పది వారాలుగా డబ్బులు చెల్లించలేదని, తక్షణమే బకాయిలన్నీ చెల్లించాలని, కనీస వేతనం రూ.600 కు పెంచాలని, ఈ ఎండాకాలంలో మజ్జిగలు పంపిణీ చేయాలని, తట్టలు, పారలు, గుణపాలు కూలీలకు అందజేయాలని, పనిచేసే ప్రాంతంలో మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని, కూలి పని డబ్బులు ప్రతివారం చెల్లించాలని, కూలీలు వలసలు పోకుండా నిరంతరం వారికి పని ఇవ్వాలని డిమాండ్ చేశారు, లేనియెడల కార్మికులందర్నీ సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన ఉదృతం చేస్తామన్నారు, కార్యక్రమంలో దాడి రత్నం, ఉప్పులూరు రత్నాలు, దాడి సత్యవతి, సావిత్రి, కర్ణ వరాలమ్మ, లక్ష్మి ,గంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## నూకాంబిక ఆలయ హుండీ లెక్కింపు



అనకాపల్లి ఏప్రిల్ 11: (ప్రభాత వార్త) : ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవం అనకాపల్లి గవరపాలెం లో వెలసిన నూకాంబిక అమ్మవారి హుండీ ఆదాయం శుక్రవారం రాత్రి లెక్కించారు. గత నెల 11 తేదీ నుండి ఏప్రిల్ 10 తేదీ వరకు మొత్తం 31రోజులలో భక్తులు అమ్మవారికి సమర్పించిన ముడుపులు, మొక్కుబడులను ద్వారా వచ్చిన ఆదాయం నగదుగా రూపంలో రూ 80, 17,580/లు, బంగారం 9 గ్రాముల 100 మిల్లీగ్రాములు, వెండి 710 గ్రాములు వచ్చినట్లుగా దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఉప కమిషనర్ ఎన్ సుజాత, ఆలయ సహా కమిషనర్ యళ్ళశ్రీధర్, జిల్లా సహాయ కమిషనర్ కేఎల్ సుధారాణి, దేవదాస్ ఇన్స్పెక్టర్ వసంతరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్ పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వద్దాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడ్రాజు, యర్రవరపు సంతోషి కుమారి నాగేష్, హుండీల లెక్కింపునకు దేవస్థానము సిబ్బంది, పూజారులు, శ్రీవారిసేవ సభ్యులతోను, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, గవరపాలెం బ్రాంచ్ సిబ్బంది, అనకాపల్లి టౌన్ పోలీసులు భక్తులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యాలయంలో పూలే జయంతి వేడుకలు



ఎలమంచిలి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సంఘసంస్కర్త స్వర్గీయ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీ సీనియర్ తెలుగుదేశం నాయకులు పప్పల చలపతిరావు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, సీనియర్ నాయకులు ఆర్ఎస్ నాగేశ్వరరావు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దాడి రమేష్, క్లస్టర్ ఇంచార్జ్ బొద్దపు రమణ, కరణం రవికుమార్, యూత్ అధ్యక్షులు నమ్మి రమణ, టిడిపి టౌన్ ఉపాధ్యక్షులు దంట్ల వెంకటస్వామి, విసం కోటి బాబు, శివ, ఎస్ రమణబాబు, అర్జున్ మూర్తి, నాగేంద్ర పాల్గొన్నారు.

## అసంపూర్తిగా తురకలపూడి రహదారి పనులు



బుచ్చయ్యపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : తురకలపూడి నుంచి రాజాం వరకు సాగుతున్న తారు రహదారి పనులు నెలలు గడుస్తున్నా పూర్తి కాకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా అత్యవసర వైద్య సేవలకు సంబంధించిన అంబులెన్సులు ఈ మార్గంలో సరిగా రాకపోవడం ప్రజల్లో ఆందోళనకు దారితీస్తోంది. అత్యవసర పరిస్థితుల్లో అనారోగ్యంతో బాధపడుతున్న వారిని ఆసుపత్రులకు తరలించాల్సిన సమయంలో అంబులెన్సులు ఈ దారిలో వెళ్లలేకపోవడం వల్ల పరిస్థితి మరింత క్లిష్టంగా మారుతోంది.ప్రజల ప్రాణాలకు ముప్పు తలెత్తే పరిస్థితులు నెలకొంటున్నాయని, వెంటనే పనులు వేగవంతం చేసి తాత్కాలికంగా అయినా వాహన రాకపోకలకు అనుకూలంగా మార్గం కల్పించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని ప్రజలు ఆశిస్తున్నారు.

## కొనసాగుతున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలు



ఎలమంచిలి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: మండలంలోని ములకలాపల్లిలో మైహోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (సిమెంట్ ప్యాక్టరీ) శ్రీనగర్ కాలనీ వద్ద శ్రీశ్రీశ్రీ వ్యూహ లక్ష్మీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో ఈనెల 10వ తేదీ నుండి 13వ తేదీ వరకు జరుగుతున్న శ్రీవారి బ్రహ్మోత్సవములలో భాగంగా శనివారం రెండవ రోజు ఉ. 8 గంటలకు యాగశాలలో ద్వారతోరణ ధ్వజకుంభ ఆరాధన, చతుస్థానార్చన, మహాకుంభస్థాపన, అగ్నిప్ర తిష్ఠ, మూలమంత్ర హవన పారాయణాదులు. మ. 12 గంటలకు తీర ప్రసాదగోష్టి నిర్వహించడం జరిగినదని ఫ్యాక్టరీ యూనిట్ హెడ్ బి.రామస్వామి తెలిపారు. సాయంత్రం 5 గంటల నుండి యాగశాలలో నిత్యారాధన, చతుస్థానార్చన, మూలమంత్ర హవన పారాయణాదులు. రా. 7 గంటలకు శ్రీ శ్రీనివాస కళ్యాణోత్సవము సందర్భముగా ఎదుర్కోలు ఉత్సవము. నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 12వ తేదీ ఆదివారం స్వామి వారి కళ్యాణం అనంతరం అన్నసమారాధన నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కార్యాక్రమములో మైహోమ్ గ్రూప్ అధినేత జూపల్లి రామేశ్వరరావు శ్రీకుమారి దంపతులు చేతులు మీదుగా శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామివారి మంగళాశాసనములతో నిర్వహించడం జరుగుతుందన్నారు.

## హోంమంత్రి చేతులమీదుగా గోడపత్రిక ఆవిష్కరణ



ఎస్.రాయవరం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : ఎస్. రాయవరం గ్రామంలో నూతనంగా నిర్మాణం చేసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంను ఈనెల 26 తేదీన ప్రారంభ కార్యక్రమం భాగంగా గోడపత్రికను శనివారం రాష్ట్ర హోం, విపత్తుల శాఖా మంత్రివర్యులు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అనకాపల్లి జిల్లా ఎస్. రాయవరం గ్రామంలో అయ్యప్ప స్వామి ఆలయం నిర్మించడం, ఏకశిలా 18 మెట్లను ఏర్పాటు చేయడం గ్రామస్తులు చేసుకున్న పుణ్యం అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొనాలని ఆమెకు కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో బొలిశెట్టి గోవిందరావు, సోమిరెడ్డి రాజు, కొణతాల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## అచ్చుతాపురం సెజ్ పరిధిలో కార్డెన్సెర్చ్



అచ్చుతాపురం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా ఆదేశాల మేరకు పరవాడ డి.ఎస్.పి మోహన్రావు ఆధ్వర్యంలో అచ్చుతాపురం సేజ్ పరిధిలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. నాయనమ్మ పాలెం, గురుజాపాలెం ప్రాంతాల్లో ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఎటువంటి మాదక ద్రవ్యాలు లభ్యం కాలేదు.అయితే రికార్డులు లేని 16 మోటార్సైకిళ్లు, ఒక ఆటోను గుర్తించి పోలీస్ స్టేషన్కు తరలించారు. విద్యాసంస్థల సమీపంలోని ఉన్న పాన్షాపులను తనిఖీ చేయగా గుట్కా, కైని విక్రయాలు బయటపడటంతో సంబంధిత షాప్ యజమానిపై కేసు నమోదు చేశారు. ఎలమంచిలి, అచ్చుతాపురం సీఐలు,ఎస్సైలు,ఎలమంచిలి ట్రాఫిక్ఎస్సై,పరవాడమహిళాఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు.

## అచ్చుతాపురంలో ఘనంగా పూలే జయంతి



ఎస్.రాయవరం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: మండలంలో ధర్మవరం అగ్రహారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అచ్యుత్ ఆధ్వర్యంలో శనివారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి సందర్భంగా పాఠశాలలో పూలే విగ్రహ దాత అప్పలనాయుడు మాస్టర్ ని శాలువాతో సత్కరించారు. విద్యార్థులందరికీ చాక్లెట్స్, బిస్కెట్స్ అందజేశారు. పూలే వివరించడం జరిగింది. అదే విధంగా పూలే జయంతి సందర్భంగామైచెర్ల అప్పారావుఉపాధిహామీ పథకం కార్మికులకు వేసవి కాలం దాహార్తి తీర్చడానికి టాటా గ్లూకోజ్ ప్యాకెట్లు అందజేశారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎంఎంఎస్ ప్రశాంతి,గ్రామ తాజా మాజీ వైస్ ప్రెసిడెంట్ కె.మాణిక్యం, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు సుంకర శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు బండి నాగేశ్వరరావు, నగిరెడ్డి అప్పారావు జనసేన మండల నాయకులు లంకా సంతోష్, గజివెళ్ల గణేష్,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ కంటి ఆసుపత్రి ద్వారా మంచి సేవలు అందించాలి



అనకాపల్లి , ఏప్రిల్ 11, ప్రభాత వార్త : రోటరీ కంటి ఆసుపత్రి ద్వారా ప్రజలకు మంచి వైద్య సేవలు అందించాలని అనకాపల్లి వర్తక సంఘం కార్యదర్శి కొణతాల లక్ష్మీనారాయణ( పెదబాబు) ఆకాంక్షించారు. రోటరీ ఆధ్వర్యంలో శనివారం పునః ప్రారంభమైన కంటి ఆసుపత్రిని వర్తక సంఘం కార్యదర్శి కొణతాల లక్ష్మీనారాయణ ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రి నూతన చైర్మన్ బుద్ధ రమణజి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి నిర్వహణ మరలా ఆగకుండా నిధులు సమకూర్చుకొని ప్రజలకు మంచి వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రోటరీ జిల్లా గవర్నర్ కళ్యాణ్ చక్రవర్తి, రోటరీ పాస్ట్ గవర్నర్లు ఎం వెంకటేశ్వరరావు, కిషోర్ కుమార్, విశ్వనాథం, అధ్యక్షులు తమ్మన రఘుబాబు, ఏ ఎం ఏ వి హాస్పిటల్ అధ్యక్షులు సుంకర వెంకట రంగారావు, కార్యదర్శి బొడ్డేడ రామ అప్పలనాయుడు, ఐ ఆపరేషన్ డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి , రోటరీ క్లబ్ అధ్యక్షులు బుద్ధ శ్రీనివాసరావు హాస్పిటల్ కో చైర్మన్ కడిమి శెట్టి సతీష్, రాజేశ్వర్ ప్రసాద్, అచ్యుతరామయ్య,కే ఎల్ ఎం కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



కసింకోట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త; ఏప్రిల 1 న అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రిలో కశింకోట కు చెందిన వేగి శ్రీను భార్య తులసికి ఒక బాబు పుట్టాడు. రెండు రోజులు బాబు బాగానే ఉన్నాడు ఆరోగ్యం గానే ఉన్నాడు అని చెప్పిన డాక్టర్లు ఏప్రిల్ 3న బాబుకు కొంచెం నలతగా ఉండడంతో ఇంటివోటర్ బాక్స్లో పెట్టారు. ఐతే ఆసుపత్రికి ఒక సెక్షన్ కరెంట్ లేకపోవడంతో బాబు మృతి చెందాడు. ఆరోగ్యంగా ఉన్నాడు అన్న బాబు చనిపోవడంతో ఆందోళనతో తులసికి పిట్స్ వచ్చి అక్కడే పడిపోయింది. డాక్టర్లు వెంటనే ఆమెను కేజీ హెచ్కు తరలించారు. అప్పటినుండి తులసి ఈ వారం రోజులు కోమాలోనే ఉంది శనివారం మధ్యాహ్నం 12:30 సమయంలో తులసి మరణించింది. బాబు మీద బెంగతో. బాధతో చనిపోయిన తులసి మృతదేహాన్ని కశింకోట తీసుకువచ్చి అంత్యక్రియలు జరిపించారు. తులసి చెల్లెలు మాధురి మాట్లాడుతూ తన అక్క మరణానికి హాస్పిటల్ సిబ్బంది నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. తులసి మృతదేహానికి వైసిపి అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత కుమార్ వచ్చి నివాళులర్పించారు. ఈ సంఘటనతో కసింకోటలో విషాదఛాయలు అలుముకున్నాయి. కేవలం 8 రోజుల్లో కళ్ల ముందు పుట్టిన బిడ్డ. భార్య దూరమవ్వడంతో భర్త శ్రీను జీర్ణించుకోలేకపోతున్నాడు. బాధిత కుటుంబ సభ్యులను అనకాపల్లి వైసిపి మలసాల భరత్ కుమార్ పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## రాంబిల్లిలో ఘనంగా జ్యోతిరావ్ పూలే జయంతి



(రాంబిల్లి ఏప్రిల్ 11 ప్రభాతవార్త) మండల కేంద్రంలో టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు లాలం భరత్ అధ్యక్షతన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వివక్ష అనచివేతకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప సామాజిక సంస్కర్త అయిన పూలే జయంతి వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈయన 1827 ఏప్రిల్ 11 న గోవిందరావు పూలే, చిమ్నాభాయ్ దంపతులకు జన్మించారన్నారు. ఇతని భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి తొలి బాలికల పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించి,విద్యను ప్రోత్సహించడం, బాల్యవివాహానికి వ్యతిరేకంగా పోరాడడం, అనాధలకు ఆశ్రమం ఏర్పాటు చేయడం, విధవ పునర్వివాహానికి మద్దతు పలకడం, 1873 లో సత్య శోధక సమాజ్ ను స్థాపించి సమానత్వం, న్యాయం, అనగారిన వారికి విద్య హక్కులు అందించడానికి ఎంతో కృషి చేశారన్నారు. జ్యోతిరావు పూలే ఆశయాలను మనమంతా ఆచరించాలని కోరుకుంటున్నానని భరత్ అన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఎరిపల్లి చిట్టిబాబు, క్లస్టర్ ఇంచార్జ్ జెల్లీ ఆది రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ లు అందుకూరి ప్రసాద్, కిల్లాడి రాము, బాబురావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చీడిగుమ్మలలో జడ్పీ నిధులతో కమ్యూనిటీ భవన నిర్మాణం



గొలుగొండ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : జిల్లా పరిషత్ నిధులు నుండి జడ్పిటిసి గ్రాంట్ గా చీడిగుమ్మల గ్రామంలో నిర్మాణం జరుగుతున్న కమ్యూనిటీ భవన పనులను జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు పరిశీలించారు. స్థానిక ఎస్సీ కాలనీలో నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. కాలనీవాసుల కోరిక మేరకు నిర్మాణ పనులకు నిధులు కేటాయించామని జడ్పిటిసి అన్నారు. మాజీ సర్పంచ్ చిన్నబ్బాయి, కాలనీవాసులు హాజరయ్యారు.

12-4Pg7exHMNWJQE.qxd OK:12-4Pg7exHMNWJQE.qxd 1/1/02 6:37 AM Page 1



# రాజకీయ కక్షతో ఇళ్ల పట్టాలు నిలిపివేసిన వైసిపి నేతలపై గ్రీవెన్స్ లో ఫిర్యాదు

**- రీసర్వేలో రికార్డులు తారుమారు.. పట్టా భూమి కాస్తా అసైన్డ్ భూమిగా మార్పు..**

**విజయవాడ,ఏప్రిల్ 11,ప్రభాతవార్తప్రతినిధి:** కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం పరమాణు దొడ్డి తాండ గ్రామానికి చెందిన గంగనాయక్ నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తమ గ్రామంలో పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసినప్పటికీ తమ మూడు కుటుంబాలకు మాత్రం పట్టాలు రాకుండా స్థానిక వైసీపీ నాయకులు అడ్డుకున్నారు. తాను నిఖార్సైన టిడిపి కార్యకర్తగా ఉండటమే వారు తమకు అన్యాయం చేశారు. జాబితాలో తమ పేర్లు ఉన్నప్పటికీ, కేవలం రాజకీయ కక్షతో తమకు దక్కాల్సిన ఇళ్ల స్థలాలను నిలిపివేసి, మమ్మల్ని ఇబ్బందులకు గురిచేశారు. కావున తమయందు దయవుంచి తమకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని నేతలు పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా, ఎమ్మెల్సీ కావలి గ్రీష్మలకు అర్జీ ఇచ్చి అభ్యర్ధించారు. ప్రకాశం జిల్లా బల్లికురవ మండలం వైదన గ్రామానికి చెందిన రామకృష్ణ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలోని సర్వే నెంబర్ 436/1, 2, 3 లలో తనకు తమ పూర్వీకుల నుండి వచ్చిన వ్యవసాయ భూమి ఉంది. తరతరాలుగా ఈ భూమిని సాగు చేసుకుంటున్నాం. అయితే ఇటీవల జరిగిన రీ సర్వేలో తమ భూమిని పొరపాటున వేరొకరి పేరు మీద నమోదు చేశారు. అంతటితో ఆగకుండా, పట్టా భూమిని కాస్తా ఖిఅసైన్డ్ఖి భూమిగా రికార్డుల్లో చూపించారు. ఈ తప్పును సరిదిద్ది, భూమిని తిరిగి తన పేరు మీద ఆన్‌లైన్ చేయాలని కోరుతూ ఇప్పటికే తహశీల్దారు గారిని సంప్రదించి అర్జీ అందజేశాను. మీసేవ ద్వారా కూడా దరఖాస్తు చేసుకున్నప్పటికీ, అధికారుల నుండి నేటి వరకు ఎటువంటి స్పందన లేదు. కేవలం తన భూమి మాత్రమే కాకుండా, పక్కన ఉన్న రైతుల భూములు కూడా ఒకరివి ఒకరికి తారుమారయ్యాయి. కావున వారిపై చర్యలు తీసుకోని ఈ విషయంపై విచారణ జరిపించి రికార్డులను సరిచేసి తనకు కొత్త పట్టాదారు పాసు పుస్తకం మంజూరు చేయాలని కోరాడు. అన్నమయ్య జిల్లా పెద్దతిప్పసముద్రం మండలం నవాబుకోట గ్రామానికి చెందిన మంజునాథ్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. 14వ ఆర్థిక సంఘం నిధులతో పాటు గ్రామ పంచాయతీకి చెందిన ఇతర నిధులను గ్రామ అభివృద్ధి పనులకు వాడకుండా, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి కుమ్మక్కై నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా పంచాయతీ నిధులను వారి స్వంత బ్యాంక్ ఖాతాలకు జమ చేసుకున్నారు. ఇది ప్రభుత్వ ధనాన్ని పక్కదారి పట్టించడమే కాకుండా, గ్రామ అభివృద్ధిని కుంటుపరిచే చర్య. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనను గాలికి వదిలేసి, కేవలం స్వలాభం కోసమే అధికారులు, ప్రజా ప్రతినిధులు పని చేస్తున్నారు. కావున వారిపై చర్యలు తీసుకోని ఆ నిధులను రికవరీ చేయాలని కోరాడు.

మార్కాపురం జిల్లా గిద్దలూరు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన భాస్కర్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో జలాకుంట్ల సుబ్బయ్య, జుజుంట్ల శ్రీనివాసులు అనే వ్యక్తులు నిల్వ చేసిన పసుపును తగలబెట్టి, బోర్ పైపులను, స్టార్టర్ పెట్టెలను జేసీబీతో పగులగొట్టి తీవ్ర నష్టం కలిగించారు. తనకున్న ఒక ఎకరం అసైన్‌మెంట్ భూమిని (సర్వే నంబర్ 143923) అక్రమంగా ఆక్రమించుకున్నారు. దీనిపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా, స్థానిక విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, సర్వేయర్ ఆక్రమణదారులకే సహకరిస్తూ తనకు అన్యాయం చేస్తున్నారు. గొడ్డళ్లు, కొడవళ్లతో తనపై దాడికి దిగి, చంపేస్తామని బెదిరించారు. వారి నుండి ప్రాణాలు కాపాడుకోవడానికి పోలీసులను ఆశ్రయించినా అక్కడ కూడా నాకు సరైన సహకారం అందలేదు.



దాతలకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

# దుర్గమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** రెండవ శనివారం సెలవు దినం కావడంతో ఇంద్రకీలాద్రిపై భక్తుల రద్దీ సాధారణం కంటే అధికంగా ఉంది. సెలవు రోజు కావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, దర్శనం కోసం వేచి ఉండే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టారు. భక్తుల సౌకర్యార్థం క్యూ లైన్లలో మంచినీరు, చలువ పందిళ్లు మరియు ఇతర కనీస వసతులను ఏర్పాటు చేశారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు అంతరాలయ దర్శనాలను తాత్కాలికంగా నిలిపివేశారు.



భక్తులందించిన బంగారు లక్ష్మీహారం

**- దుర్గమ్మవారికి లక్ష్మీ హారం:** అమ్మలగన్నమ్మ దుర్గమ్మవారికి హైదరా బాద్‌కు చెందిన కే శ్రీనివాసు మూర్తి తమ కుటుంబ సభ్యులతో కలిసి 33 గ్రాముల బరువైన సుమారు 5 లక్షల విలువైన బంగారు హారమును కానుకగా శనివారం అందించారు.

**- నిత్యాన్నదాన పథకానికి విరాళం:** గుంటూరుకు చెందిన ఉప్పలపాటి శేఖర్ మాధవి దంపతులు దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి రూ.1,00,001 విరాళంగా అందించారు. మరో దాత ఆకివీడుకు చెందిన ఎం శ్రీనివాస్ తమ కుటుంబసభ్యులతో కలిసి తమ తండ్రి ఎం లక్ష్మీనారాయణ పేరిట రూ.1,00,116/ విరాళముగా అందించారు. ఆయా దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు అనంతరం వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# సాగునీటి ప్రాజెక్టులపై బహిరంగ చర్చకు సిద్ధమా?

## వైసిపి నేతలకు టిటిడి బోర్డు సభ్యులు, మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు సవాల్

### మావిగన్ పేరుతో వైయస్ జగన్ కొత్త నాటకం



**అనంతపురం , ఏప్రిల్ 11, (ప్రభాతవార్త బ్యూరో)** గతంలో రాష్ట్రానికి రూ.12 లక్షల కోట్ల బడ్జెట్ పెట్టిన వైసీపీ కనీసం రూ.2 వేల కోట్లు కూడా సీమ సాగునీటి ప్రాజెక్టులకు ఖర్చు చేయలేదని మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు మండిపడ్డారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో తామేదో చేసామని గొప్పలు చెప్పుకుంటున్నారని , రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల విషయంలో బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ ఆయన వైసీపీ నేతలకు సవాల్ చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు ఎంతో కష్టపడి రాష్ట్ర రాజధానిగా అమరావతి కి చట్టబద్ధత కల్పిస్తే వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రము మావిగన్ పేరుతో కొత్త నాటకానికి తెరదీశాడని, ప్రజల్ని మభ్యపెట్టి ఎందుకు ప్రయత్నిస్తున్నాడని ఆయన ధ్వజమెత్తారు. శనివారం రహదారులు భవనాల శాఖ అతిథి గృహంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వైసిపి నేతలు సీమ అభివృద్ధికి ఏమీ చేయకున్నా ఇప్పుడు సిగ్గులేకుండా తమ పార్టీ పై,తమ నేతలు పై విమర్శలు చేస్తున్నారన్నారు. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి మీరు చేశారో మేము చేసామో తేల్చుకునేందుకు దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను మేము ఆపేశామని ఎలా అంటారని ఆయన ప్రశ్నించారు. గత టీడీపీ హయాంలో హంద్రీనీవా కోసం ఏకంగా రూ. 12,500 కోట్లు ఖర్చు చేశామన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆగిపోయిన హంద్రీ నీవా పనులకు వేగం పెంచారన్నారు. 190 రోజుల్లోనే సీమకు 40 టీఎంసీల కృష్ణా జలాలను అందించామన్నారు. మడకశిర నియోజకవర్గం అంతా సాగునీరందేలా హంద్రీ నీవా పనులు వేగం పుంజుకున్నాయన్నారు. సాగు నీటి ప్రాజెక్టులపై శ్రద్ధ వహించి, నిధులు కేటాయించిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అమరావతి నిర్మాణం, పారిశ్రామిక అభివృద్ధిపై వైసీపీ ఆడుతున్న డ్రామాలను ఎమ్మెస్ రాజు ఎండగట్టారు. కడప మాజీ ఎంపీ వైఎస్ వివేకానంద రెడ్డిని దారుణంగా చంపి టీడీపీపై నెట్టేసిన నీచమైన చరిత్ర వైసీపీదన్నారు. అమరావతిలో ఇల్లు కట్టుకుంటానని నమ్మించిన వైయస్ జగన్ తీరా సీఎం అయ్యాక మూడు రాజధానుల పేరుతో ప్రజలను మోసం చేశారన్నారు. ఇప్పుడు ఖిమావిగాన్ఖి అంటూ కొత్త డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. ఆంధ్రుల ఆత్మగౌరవం మన అమరావతి అని, రాజధానిగా కాకుండా ప్రపంచం గర్వించదగ్గ విశ్వనగరంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. సీఎం చంద్రబాబు విజన్ వల్ల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో పారిశ్రామికవేత్తలు రాష్ట్రానికి క్యూ కడుతున్నారన్నారు. అదానీ, అంబానీ లాంటి దిగ్గజ సంస్థలతో దాదాపు రూ.4 లక్షల కోట్ల రూపాయల పారిశ్రామిక పనులకు ఎంఓయులు చేసుకున్నామన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా లో మడకశిరను ఇండస్ట్రియల్ హబ్‌గా మారుస్తామని, డ్రోన్ సిటీ ద్వారా లక్షలాది మందికి ఉద్యోగాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. వెనుకబడిన మడకశిర నియోజకవర్గం రూపురేఖల్ని మారుస్తామని, సీఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టితో చేస్తున్న కార్యక్రమాలు మంచి ఫలితాలు రానున్నాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# బిఆర్ఎస్ వలలో చిక్కుకున్న జీవన్‌రెడ్డి

## సంక్షేమం, అభివృద్ధిని చూసి ఓర్వలేకే మాపై విమర్శలు : ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** రాజ్యసభకు వెళ్లే అవకాశం రాలేదని బిఆర్ఎస్ వలలో జీవన్ రెడ్డి చిక్కుకున్నారని నాగర్ కర్నూల్ ఎంపి డా.మల్లు రవి ఆరోపించారు.న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో మల్లు రవి శనివారం విలేఖరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని విడిచి రాజకీయ శత్రువైన బిఆర్ఎస్‌లోకి జీవన్‌రెడ్డి వెళ్లడం బాధగా ఉందనీ అన్నారు. తెలంగాణలో మళ్లీ కెసిఆర్ ఎందుకు రావాలో జీవన్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. సంక్షేమం, అభివృద్ధిని చూసి ఓర్వలేకే కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్, హరీశ్ రావు విమర్శలు చేస్తున్నారని అన్నారు. దాదాపు నాలుగు దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీలో కీలక భూమిక పోషించిన నాయకుడు జీవన్ రెడ్డి ఇటీవల కెసిఆర్‌ను కలిశారనీ,త్వరలోనే జగిత్యాలలో సభ పెట్టి ఆయన సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరతారని వార్తలు వస్తున్నాయి. రాజకీయాల్లో పార్టీ మారడం అత్యంత సహజమైన విషయం. కెసిఆర్‌పై ఉప ఎన్నికల లో ఎంపిగా పోటీ చేసినప్పుడు ఆయనకు ప్రత్యర్థిగా కాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డిని బరిలో నిలిపింది. కేవలం 10 వేల ఓట్ల తేడాతోనే జీవన్ రెడ్డి ఓడిపోయారు. ఆ విషయాన్ని ఆయన మర్చిపోయారు. కానీ కరీంనగర్ ప్రజలు అసలే మర్చిపోలేదని అన్నారు., ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీ గా, మంత్రిగా నిబద్ధతతో పని చేశారు. పెత్తందారి వ్యవస్థకు దొరల వ్యవస్థకు వ్యతిరేకంగా పనిచేశారు. మీ నాన్న కూడా దొరల గడీలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో ఉన్నారని చెబుతుంటారు. అత్యంత సాధారణంగా మీరు జీవించారు.

కాంగ్రెస్ విధానం కూడా సెక్యులరిజం, సోషలిజం, ఇంక్లూజివ్ గ్రోత్, సోషల్ జస్టిస్. ఇది కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతం. ఈ మూల సిద్ధాంతాలకు అనుకూలంగా మీరు ఒక వ్యక్తిగా పెరిగి కాంగ్రెస్ పార్టీకి మీకు ఒక గుర్తింపును తీసుకొచ్చారనీ అన్నారు.కాంగ్రెస్ పార్టీలో చాలా ఏళ్లు పనిచేసిన సీనియర్ నాయకుడు డి.శ్రీనివాస్ కూడా బిఆర్ఎస్ పార్టీలో చేరారు.రాజ్యసభ ఎంపి ఇచ్చినప్పటికి ఎలాంటి గుర్తింపు లేకుండా రాజకీయ జీవితాన్ని ఎలా గడిపారో ప్రజలందరికీ తెలుసు. టిడిపి నుంచి వెళ్లిన నాగం జనార్దన్ రెడ్డి ఇంకా చాలామంది నాయకులు బిఆర్ఎస్ లో చేరారనీ గుర్తుచేశారు. కేవలం చేరిన ఒక్కరోజే పండగ రోజు.. ఆ తర్వాత అన్ని దండగ రోజులే ఈ విషయాన్ని జీవన్ రెడ్డి గుర్తుంచుకొని మాట్లాడితే మంచిదనీ హితవుచెప్పారు. ఇప్పటివరకు మీరు ప్రజల మనిషి అని, ప్రజల కోసం పోరాటం చేసిన నాయకుడని మేమందరం భావించామనీ అన్నారు.. కానీ నియంతృత్వ పార్టీలోకి వెళ్లే మీరు కరీంనగర్ జిల్లాలోని ఎస్‌సిబిసి,ఎస్‌టిలు, కార్మికులు, రైతులు, సామాన్య ప్రజలకు ఏం మెసేజ్ ఇస్తున్నారు.

**రైల్వే బోర్డు చైర్మన్‌తో భేటీ..**

శనివారం ఉదయం రైల్వే బోర్డు చైర్మన్‌తో భేటీ అయినట్టు ఎంపి మల్లు రవి చెప్పారు. డోర్నకల్-గద్వాల నూతన రైల్వే లైన్ గురించి చర్చించినట్టు వెల్లడించారు. ఈ లైన్‌కు సంబంధించిన ఎలైన్‌మెంట్ డిపిఆర్ గురించి చర్చించినట్టు వివరించారు.

ఈ కొత్త లైన్ గురించి రైల్వే బోర్డు మీటింగ్ పెట్టి, రిపోర్టు తయారుచేసి క్యాబినెట్‌కు పంపాలని మల్లు రవి చైర్మన్‌ను కోరారు.అలాగే.. ఇదే ఆర్థిక సంవత్సరంలో ఈ రైల్వే లైన్ మంజూరు అయ్యేలా చూడాలని చైర్మన్‌ని కోరినట్టు మల్లు రవి వివరించారు.

# సమసమాజ దార్శనికుడు మహాత్మా జ్యోతిరావుపూలే: కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్11:** వర్ణ వివక్షకు వ్యతిరేకంగా తన జీవిత కాలం పోరాడిన భారతదేశ సామాజిక విప్లవకారుడు, సమసమాజ స్థాపన మార్గదర్శి, మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వారు జాతికి చేసిన సేవలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు.భారత సమాజంలో వర్ణ, కుల లింగ వివక్షతను రూపుమాపి, సామాజిక న్యాయం దక్కాలని పోరాడిన దార్శనికుడు మహాత్మా పూలే అని కొనియాడారు.సబ్బండ వర్ణాలు సామాజిక ఆర్థిక రంగాల్లో ముందడుగు వేయాలంటే విద్య ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని చెప్పిన జ్యోతిరావు పూలే ఆశయాలు ఎల్లకాలం ఆచరణీయమైనవని కేసీఆర్ తెలిపారు.

తన భార్య సావిత్రి బాయి పూలేకు చదువు నేర్పించి మరీ, చదువు నిరాకరించబడిన భారత మహిళకు విద్య నేర్పాలనే ధృఢ సంకల్పాన్ని అనేక కష్ట నష్టాల నడుమ అమలు చేసిన, మహిళాభ్యుదయ మార్గదర్శి మహాత్మా పూలే అని కొనియాడారు. పూలే ఆశయాలను నిజం చేస్తూ, తన పదేండ్ల ప్రగతి పాలనలో, నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం సబ్బండ కులాల అభ్యున్నతి కోసం అమలు చేసి ఫలితాలను సాధించిన పలు రకాల పథకాలను కార్యాచరణను కేసీఆర్ గుర్తు చేసుకున్నారు.

సాగునీరు, విద్యుత్, రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలు అమలు చేసి వ్యవసాయ రంగాన్ని పటిష్టపరిచామని తెలిపారు. పలు వృత్తికులాలను ప్రోత్సహిస్తూ గొర్రెల పెంపకం, చేపల పంపిణీ, నేతన్నకు చేయూత వంటి పథకాలను అమలు చేయడం ద్వారా నూటికి తొంభైశాతంగా ఉన్న దళిత బహుజన కులాలు ఆర్థికంగా నిలదొక్కుకున్నాయని తెలిపారు. తద్వారా, తెలంగాణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవనం జరిగిందని అన్నారు.

# ఔట్‌సోర్సింగ్ జీతాల్లో కోతల్లేవ్

## మంత్రి అజహరుద్దీన్

**హైదరాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని మైనారిటీ గురుకులాల్లో పనిచేస్తున్న 5 వేల మంది అవుట్ సోర్సింగ్ సిబ్బంది జీతాల్లో ఎలాంటి కోతలు ఉండబోవని రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటనలో మైనారిటీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు యాకుబ్ పాషా మైనా రిటీ విద్యా సంస్థల్లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చేసిన ప్రకటనను పరిగణనలోకి తీసుకుంటున్నట్టు తెలి పారు. ఆ సిబ్బంది పూర్తికాలం జీతం చెల్లించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి, శాఖ కార్యదర్శి షఫిఉల్లాను ఆదేశించారు. సంబంధిత శాఖలు, సంస్థలతో సమన్వయం చేసుకుని పూర్తికాలం వేతనంతో పాటు అవుట్ సోర్సింగ్ సిబ్బందికి ఈపీఎఫ్, ఈఎస్ఐ లబ్ది పునరుద్ధరణ చేస్తూ వారి ఆర్థిక స్థిరత్వాన్ని, గౌరవాన్ని కాపా డాలని ఆదేశించారు. మైనారిటీల జీవనోపాధిపై ప్రతికూల ప్రభావం చూపించే ఎలాంటి విధానాలను, కార్యచరణను ప్రభుత్వం అనుస రించబోదని ఆయన స్పష్టం చేశారు.

# మహిళలకు రాజకీయాల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించడం చరిత్రాత్మక నిర్ణయం

## బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపి డికె అరుణ

**హైదరాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న మహిళా 33శాతం రిజర్వేషన్ బిల్లును ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంట్‌లో తీసుకువచ్చి మహిళల ప్రాధాన్యాన్ని మరింతగా చాటిచెప్పారని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపి డికె అరుణ అన్నారు. శనివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో డికె అరుణ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న పిల్లల నుండి పెద్దల వరకు మహిళలకు గౌరవం కల్పించే అనేక కార్యక్రమాలను మోడీ ప్రభుత్వం అమలు చేస్తుందని, నారీ శక్తి వందన్ అధినియమ్ ద్వారా మహిళలకు రాజకీయాల్లో 33శాతం రిజర్వేషన్ కల్పించడం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. 2029 ఎన్నికల్లో ఈ రిజర్వేషన్ అమలు చేయాలనే ఉద్దేశంతో ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు నిర్వహించడం జరుగుతున్నాయని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా మహిళా రిజర్వేషన్ గురించి మాట్లాడినా, గత ప్రభుత్వాలు చిత్తశుద్ధి చూపలేదు. కానీ ప్రధాని నరేంద్ర మోడీ అన్ని పార్టీలను సమన్వయం చేసి ఈ బిల్లును తీసుకురావడం గొప్ప విషయం అన్నారు. ఈ బిల్లు అమలు అయితేనే దాని సార్థకత ఉంటుందని, అందుకే అన్ని పార్టీల ఎంపిలు పార్టీలు అతీతంగా ఈ బిల్లుకు మద్దతు ఇవ్వాలని నేను విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఇది కేవలం ఒక చట్టం కాదు, కోట్లాది మహిళల ఆశలు, ఆకాంక్షలకు ప్రతీక. దేశ రాజకీయాల్లో కొత్త యుగానికి నాంది పలికే బిల్లు ఇది అన్నారు. మరోవైపు మన తెలంగాణ రాష్ట్రంలోనే మహిళల ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉందన్నారు. ఈ బిల్లు అమలైతే, డిలిమిటేషన్ తర్వాత తెలంగాణలో పార్లమెంట్ స్థానాలు పెరిగి, దాదాపు 9 మంది మహిళలు పార్లమెంట్‌కు వెళ్లే అవకాశం ఉంటుందన్నారు. దేశవ్యాప్తంగా సుమారు 273 మంది మహిళలకు అవకాశం లభిస్తుందన్నారు.

# జ్యోతిరావుపూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 11:** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని ఢిల్లీలోని తన నివాసంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. ఎంపీ శ్రీ మల్లు రవి కూడా పాల్గొని పూలే చిత్రపటానికి అంజలి ఘటించారు. అణగారిన వర్గాల సామాజిక న్యాయం, మహిళా విద్య కోసం జ్యోతిరావు పూలే చేసిన విశేష కృషి అందరికీ మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.సామాజిక సాధికారత కోసం పూలే స్ఫూర్తితో తెలంగాణలో సమగ్ర కుల గణన, ఎస్సీ ఉపకులాల వర్గీకరణ వంటి అనేక నిర్ణయాలు తీసుకుని ప్రభుత్వం ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు.




బిఆర్ఎస్ ప్రజాప్రతినిధుల సన్మాన కార్యక్రమంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

# అణగారిన వర్గాల అభివృద్ధికి జ్యోతిరావుపూలే అవిరళ కృషి

## జయంతిలో బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్

**హైదరాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** దేశంలోని అణ గారిన వర్గాల అభివృద్ధికి జ్యోతిబా పూలే ఎంతో కృషి చేశారని తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ జి నిరంజన్ కొనియాడారు. శనివారం మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి ఉత్సవాన్ని బీసీ కమిషన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. చైర్మన్ జి. నిరంజన్ ఇతర అధికారులు పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఘనం గా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ జి.నిరంజన్ మాట్లాడుతూ.. మహాత్మ జ్యోతిబాపూలే అణగారిన వర్గాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. వారి సారథ్యంలో విద్య అన్ని వర్గాల వారికి చేరాలని తన సతీమణి సావిత్రి బాయ్ పూలేతో రాత్రి బడులు నడిపించారన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా జనగణనలో భాగంగా ఇండ్ల జాబితా తయారీ జరుగుతున్న నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ వర్గాలను ఏ విధంగా గణిస్తున్నారో అలాగే ఓబిసిల గణన కొరకు కూడా అప్లికేషన్‌లో ప్రత్యేక కాలం చేర్చాలని నిరంజన్ డిమాండ్ చేశారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం చట్టం చేయడంతో .. 33 శాతంలో మహిళా ఓబీసీలకు ఎంత శాతం ఉండనున్నదని తెలియాల్సిన అవసరం ఉందన్నారు. జనగణనలో కులగణన ప్రస్తుత భారత దేశంలో ఎంతో అవసరమని, ఆ వివరాలు తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని, అణగారిన వర్గాల అభివృద్ధికి ప్రత్యేక పథకాలు అమలు చేయడంలో వివిధ రంగాలలో ప్రాతినిథ్యం కల్పించడానికి ఉపయోగపడుతుందని నిరంజన్ అన్నారు.

# రేవంత్ సర్కార్‌ది భూఅరాచకం!

## ముఖ్యమంత్రి కుటుంబానిదే రియల్ దందా..

## నిప్పులు చెరిగిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** తెలంగాణలో కాంగ్రెస్ అరాచక పాలన సాగిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కుటుంబం మొత్తం భూదందాల చుట్టూనే తిరుగుతోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని బొంగుళూరు సమీపంలోగల ప్రమిద గార్డెన్స్‌లో జరిగిన ప్రజాప్రతినిధుల సన్మాన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో కెటిఆర్ మాట్లాడుతూ..హైదరాబాద్ నుండి రంగారెడ్డి జిల్లా మాడ్గుల వరకు రేవంత్ కుటుంబం భూములు కొనుగోలు చేస్తూ అధికారాన్ని అడ్డం పెట్టుకుని రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. తనకే పొలిటికల్ ఫ్యూచర్‌లేని రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు ఫ్యూచర్ సిటీ కడతాననడం హస్యాస్పదమని ఎద్దేవా చేశారు. ఫార్మాసిటి చుట్టూ సీఎం అను చరులు భారీగా భూములు కొనుగోలు చేశారని వారి లబ్ధి కోసమే ఈ ప్రాజెక్టు డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. అంబానీ జూపార్క్ ఏర్పాటు కోసం ఎకరానికి రూ.2 కోట్ల విలువ చేసే దాదాపు 3,000 ఎకరాల ప్రభుత్వ భూమిని కట్టబెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ముఖ్యమంత్రికి నల్లమల అడవులు మిస్ అవుతున్నట్లు అనిపిస్తోంది.. అందుకే సిటీలో జూపార్క్ పెడతానంటున్నారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# స్కాలర్‌షిప్‌లు, ఫీజుబకాయిలు తక్షణమే చెల్లించాలి

## నిరసన ర్యాలీలో ఎంపి ఆర్.కృష్ణయ్య



విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు బకాయిలు తక్షణమే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. శనివారం ఇందిరాపార్కు వద్ద వేలాది మంది విద్యార్థులతో కలసి నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడు తూ ఎంతో ముఖ్యమైన స్కాలర్ షిప్, ఫీజు రీయంబర్స్‌మెంట్ స్కీంల పట్ల ప్రభుత్వం నిర్ల క్ష్యంగా వ్యవహ రించటం సరికాదన్నారు. పేద విద్యార్థుల కోసం ఈ స్కీములు పెట్టిన తరువాత, గ్రామాలలోని వ్యవసాయ కూలీల పిల్లలు సైతం మెడిసిన్, ఇంజనీరింగ్, పీజీ వంటి ఉన్నత విద్యలు చదువుతున్నారని, సమాజంలో గుణాత్మకమైన మార్పు ప్రారం భమయిందని గుర్తు చేశారు. సమాజంలో వచ్చిన గుణాత్మకమైన మార్పును ఆహ్వానించవలసిన ప్రభుత్వం, పేద విద్యార్థులు చదువుకోకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఫీజు బకాయిలు చెల్లించక పోవటం వల్ల కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వటం లేదని, విద్యార్థులు ఉద్యోగాలకు వెళ్లాలన్నా, ఉన్నత చదువులు చదువు కోవాలన్నా, సర్టిఫికెట్లు లేకపోవటంతో చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 14లక్షల మంది కాలేజీ విద్యార్థుల ఫీజుల బకాయిలు 8వేల కోట్లు తక్షణమే చెల్లించాలని, ప్రభుత్వ భూములు వేలం వేయ కుండా హాస్టళ్లు, గురుకులాల స్వంత భవనాలు కట్టడానికి వినియోగించాలని, 100 బీసీ హాస్టళ్లు, 119 బీసీ గురుకులాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో బీసీ విద్యార్థి సంఘం నేతలు పగిళ్ల సతీష్, నీల వెంకటేష్, అనంతయ్య, చంద్రశేఖర్‌గౌడ్, శివకుమార్‌యాదవ్, మోదీ రాందేవ్, అఖిల్ ముదిరాజ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె చేస్తున్న విద్యుత్ ఆర్టిజన్లతో చర్చలు జరపాలి: జాన్‌వెస్లీ

**హైదరాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** విద్యుత్ ఆర్టిజన్లన్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సిపిఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. తక్షణమే జేపసితో చర్చలు జరిపి సమ్మెను విరమింప చేయాలన్నారు. రాష్ట్రంలోని విద్యుత్ రంగ సంస్థ ల్లో పని చేస్తున్న ఆర్టిజన్ ఉద్యోగులు, అన్‌మ్యాన్డ్ వర్కర్లు, అవుట్‌సోర్సింగ్ కార్మికులు న్యాయమైన హక్కుల కోసం అనేకసార్లు నిరస నలు తెలియ జేసినా యాజమాన్యాలు మొండిగా వ్యవహ రిండంతో తప్పని పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 8 నుండి నిరవధిక సమ్మెకు దిగార న్నారు. విద్యుత్ సరఫరా కోసం ప్రాణా లకు తెగించి పని చేస్తున్న కార్మికుల పట్ల ప్రభు త్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

# సిపిఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శికి ఇచ్చిన ఎన్ఐఏ నోటీసు ఉపసంహరించుకోవాలి

## వామపక్ష పార్టీల డిమాండ్

**హైదరాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావుకు ఇచ్చిన ఎన్ఐఏ నోటీసును ఉపసంహరిం చుకోవాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. రంగారావును తనకు సంబంధం లేని కేసులో విచారణకు రావాలని కోరుతూ ఎన్ఐఏ నోటీసు ఇవ్వడాన్ని వామపక్ష పార్టీలుగా తీవ్రంగా ఖండించాయి. కేసు విషయంలో విచారించడానికి ఈ నెల 22న మాదాపూర్ కార్యాలయానికి హాజరుకావాలని కోరుతూ నోటీసు పంపిందని, వాస్తవానికి ఈ కేసుతో సీపీఐ (ఎం.ఎల్) మాస్‌లైన్ పార్టీకిగానీ, రంగారావుకుగానీ ఎలాంటి సంబంధం లేదని వామపక్ష పార్టీల నేతలు అన్నారు.

అయితే ఈ కేసు నంబరును పరిశీలించగా గాదె ఇన్నయ్యకు సంబంధించిన కేసు అని స్పష్టమైందని, గాదే ఇన్నయ్యను అరెస్టు చేస్తున్న విషయంలో పోలీసులు, రాజ్యం, చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాలనీ, ఎవరికైనా ముందస్తు నోటీసులూ, ముందస్తు సమాచారం ఇవ్వాలనీ, ఎలాంటి సమాచారం లేకుండా ఇష్టానుసారంగా పోలీసులు అరెస్టు చేయడం సరియైనది కాదనీ, చట్టబద్ధంగా వ్యవహరించాలనీ, ఆ సందర్భంగా పోటు రంగారావు పత్రికా ముఖంగా కోరారు. సంఘటనను ఖండించారు. అంతకుమించి ఆ విషయంతో పోటు రంగారావుకు ఎలాంటి సంబంధం లేదన్నారు. ఆయనకు నోటీసులు జారీ చేయడాన్ని ఖండిస్తున్నామని, వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు.

12skl13:12skl13.qxd 11-04-2026 23:06 Page 1



## బొద్దూరులో అధ్వానంగా కాలువలు



సంతకవిటి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : సంతకవిటి మండలం బొద్దూరు గ్రామంలో సమస్యలు ముదురుతున్నాయి. ఎస్సీ కాలనీలో వీధి కాలువలు అధ్వానంగా మారి చెత్త , ప్లాస్టిక్ వ్యర్థాలు భారీగా పేరుకుపోయాయి. దీంతో మురుగునీరు నిలిచిపోయి, దోమలు పెరిగి తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోంది. స్థానికులు ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతూ, రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## దళిత, బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే : విప్



కవిటి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : దళిత గిరిజన బలహీనవర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే అంటూ ఇచ్ఛాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా రామయ్యపుట్టుగ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే అశోక్‌తో పాటు మాజీ జడ్పీటీసీ పొందల కృష్ణారావు, మాజీ ఏఎంసి ఉపాధ్యక్షులు చేపాన వెంకటరమణ, ఏఎంసి అధ్యక్షులు సాటి సహదేవరెడ్డితో పాటు పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అశోక్ మాట్లాడుతూ రాజ్యాధికార సాధనకు అనగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే అంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బెందాళం జయకృష్ణతో పాటు పలువురు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. అలానే కొత్తపుట్టుగ గ్రామంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు క్యాంపు కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నోర్తు చామంతి పాల్గొన్నారు. అలానే కళ్యాణి విద్యాసంస్థల్లో ప్రిన్సిపాల్ బిందు మాధవితో పాటు ఉపాధ్యాయులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వందలాదిమంది విద్యార్థులు పాల్గొన్నారు.

## బోరుభద్రలో వడ్డీ వ్యాపారి పరార్... బాధితులు లబోదిబో




సంతబొమ్మాళి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : ప్రజల నమ్మకాన్ని ఆసరాగా చేసుకొని కోటి రూపాయలకు పైగా తాకట్టు పెట్టిన బంగారం, నగదుతో పరారైన ఓ వడ్డీ వ్యాపారి ఉదంతం ఇది. శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం బోరుభద్ర గ్రామంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. వివరాలలోకి వెలితే మండలంలోని బోరుభద్ర గ్రామంలో పోలాకి మండలం పిన్నింటిపేటకు చెందిన పొట్నూరు కృష్ణారావు 30 ఏళ్ళ క్రితం వెంకట భగవాన్ పేరుతో మెడికల్ షాప్ నడుపుతున్నాడు. మెడికల్ షాప్‌లో మందులు అమ్ముతూ, చాలా కాలం నుండి వడ్డీకి డబ్బులు అప్పులు ఇవ్వడంతో పాటు బంగారం వస్తువులు తనఖాగా ఉంచుకుని డబ్బులు అప్పుగా ఇస్తుం దేవాడు. అయితే గత కొన్నేళ్ల క్రితం తన సమీప బంధువు వరుసకు కుమారుడైన పొట్నూరు నానిని బోరుభద్ర తీసుకు వచ్చి తన మెడికల్ షాప్ వ్యాపారం అప్పగించాడు. కృష్ణారావు మకాం నరసన్నపేటకు మార్చి అక్కడ వేరే వ్యాపారాలు చేస్తూ అప్పుడప్పుడు బోరుభద్ర వచ్చి షాప్ లెక్కలు చూసి వెళ్లిపోయేవాడు. అయితే అప్పటి నుండి ఉన్న బంగారం వస్తువులు తనఖా వ్యాపారం నానీ అప్పటి నుండి కొనసాగిస్తూ అందరితో నమ్మకంగా మెలిగేవాడు. అయితే గత కొద్దీ రోజులుగా బంగారం వస్తువులు తనఖా పెట్టిన వారు డబ్బులు తీసుకువచ్చి తమ బంగారం వస్తువులు ఇవ్వమని అడగగా వేరేవారి వద్ద ఉన్నాయని తిప్పుతున్నాడు మరి. కొంతమంది వద్ద డబ్బులు తీసుకొని నెలల నెలలు కావస్తున్నా బంగారం తిరిగి ఇవ్వకుండా కాలయాపన చేస్తుండడంతో భాదితులు గట్టిగా నిలదీయడంతో మెడికల్ షాప్‌కు తాళాలు వేసి గురువారం నుండి నానీ పరారయ్యాడని గ్రామంలో జోరుగా ప్రచారం జరుగుతుంది. నాని ఈ ప్రాంతంలో 30లక్షలు రూపాయలు వరకు అప్పులు చేసాడని, కొందరు వద్ద నెలకి నూటికి పది రూపాయలు వరకు వడ్డీకి అప్పులు వాడాడు. డబ్బులతో పాటు తనఖా పెట్టిన 50తులాల బంగారం వస్తువులతో మెడికల్ షాప్ మూసి పరారీ కావడంతో భాదితులు లబోదిబో మంటున్నారు. మోసపోయిన వారిలో బోరుభద్ర, గొదలాం, మలగాం, కుముందువానిపేట, పాలతలగాం, శిమ్మయ్యపేట, కొల్లిపాడు, గెద్దలపాడు, పిట్టవానిపేట, పాత మేఘవరం బాదితులు ఎక్కువ గా ఉన్నట్టు ప్రచారం జరుగుతుంది. ఈ ప్రాంతంలో ఎప్పుడు ఇటువంటి సంఘటన జరగక పోవడంతో ఎక్కడ చూసిన బంగారంతో ఉడాయించిన వ్యాపారి ఉదంతమే చర్చించుకుంటున్నారు. ఇదిలా ఉండగా కొంతమంది బాధితులు పోలీసులు సమాచారం అందించారని తెలిసింది. ఈ వడ్డీ వ్యాపారి పరారీకి సంబంధించి సంతబొమ్మాళి ఎస్ఐ సింహాచలం అడగ్గా రాత పూర్వకమైన పిర్యాదు అందలేదని ఎస్సై తెలిపారు.

## రైల్వే మూడో లైనుకు
## రైతుల నుంచి సేకరిస్తున్న భూమికి రెట్టింపు ధర ఇవ్వాలి



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : ఇచ్ఛాపురం నుండి పలాస వరకు ఏడు రైల్వే స్టేషన్‌లు ఈస్ట్ కోస్ట్ నుండి సౌత్ కోస్ట్ విశాఖపట్నం కొత్త జోన్‌లో కలిపినందుకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు జెడ్ అర్ యు సి సి సభ్యులు శ్రీనివాస్ రౌలో ధన్యవాదాలు తెలిపారు. అలాగే భారతీయ రైల్వే శాఖ భువనేశ్వర్ నుండి విశాఖపట్నం వరకు కొత్తగా తూర్పు వైపు మూడవ రైలు కొత్త లైన్ వేయుటకు అవసరమైన జీరాయితి భూములు రైతుల నుండి సేకరించడానికి సర్వే చేస్తూ రైతుల భూమిలో మార్కింగ్ చేస్తున్నారని, సదరు భూములన్ని సారవంతమైన పంట పొలాలు అధిక విలువైన జీడీ, కొబ్బరి, మామిడితోటలు, వాణిజ్య ఉధ్యానవన తోటలు ఉన్నాయని, కావున రైతులకు రైల్వే శాఖను ఒప్పించి వారికీ మార్కెట్ రేటు కంటే రెట్టింపు రేట్ ప్యాకేజీ ఇప్పించిన తరువాత కొత్తగా మూడవ రైలు లైన్ భూ సేకరణ చేయవలసిందిగా కోరారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు తెలియజేసి రైతులలో ఉన్న భయాన్ని, అభద్రతాభావాన్ని తొలగించి న్యాయం చేయగలరని కోరారు. కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ బి.మణిచంద్ర ప్రకాష్, పి.సంతోష్ కుమార్, జీరు తేజారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావ్ పూలే జయంతి



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి సందర్భంగా రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ కొండ శంకర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహానుభావుడు మానవ జాతి కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహోన్నత వ్యక్తి ఆయన పేద ప్రజల కోసం నిరంతరం తపించే వ్యక్తి భారతదేశంలో మొట్టమొదటిగా మహాత్మా అని బిరుదు సంపాదించిన వ్యక్తి పూలే తర్వాత మహాత్మా గాంధీకి మహాత్మా అని బిరుదు వచ్చిందని భారతదేశంలో మొదటిసారిగా మహిళ పాఠశాల నెలకొల్పిన మొదట వ్యక్తి పేద బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి ఆయన సేవలు చిరస్మరణీయమని, ఆయనకు ఆత్మ శాంతి కలగాలని మనస్ఫూర్తిగా కోరారు. మండల తెలుగుదేశం అధ్యక్షులు లోపింటి పద్మనాభం, ఇచ్ఛాపురం టౌన్ సెక్రటరీ నందిగామ కోటి, ఆరో వార్డు ఇన్‌చార్జ్ కొర్రాయి ధర్మరాజు, కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## దోనుబాయి ప్రధాన రహదారిపై గుంతలు పూడ్చివేత

వార్త ప్రభావం



సీతంపేట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : చెరువును తలపిస్తున్న దోనుభాయి ప్రధాన రహదారిని పట్టించుకోని అధికారులు శీర్షికన ఏప్రిల్ 6న వార్త ప్రచురితమైంది. దీనిపై ఆర్ అండ్ బి అధికారులు స్పందిస్తూ ప్రమాదకరంగా మారిన గుంతను పూడ్చివేశారు. దీంతో వాహనదారులు, ప్రజలు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హర్షం వ్యక్తం చేశారు. తరచూ ఈ గుంతలో ప్రమాదాలు జరిగేవని, నీరు నిత్యం రహదారి మధ్యలో నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడేవారని, గుంతను పూడ్చి వేసి నీరు నిల్వ లేకుండా అధికారులు చర్యలు తీసుకోవడంతో ప్రయాణీకులు, వాహనదారులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఒకేషనల్ కోర్సులతోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు



సంతబొమ్మాళి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: ఒకేషనల్ కోర్స్‌లతో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు సత్వరమే దొరుకుతాయని సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.బాబురావు తెలిపారు. పాఠశాలలో పదవ తరగతిలో ఒకేషనల్ కోర్సులో ఎలక్ట్రికల్ అండ్ హార్డ్‌వేర్ విభాగాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు సమ్మర్ ఇంటర్న్ షిప్ కార్యక్రమంలో భాగంగా శిక్షణ ఇస్తున్నా మన్నారు. సంతబొమ్మాళి పరిసర ప్రాంతంలో గల మొబైల్ అండ్ ఎలక్ట్రికల్, రీవైండింగ్ రిపేరింగ్ షాప్స్ వద్దకు విద్యార్థులను తీసుకొని వెళ్లి ఆయా విభాగాల్లో విద్యార్థులకు ఎలక్ట్రానిక్స్ బోధిస్తున్న ఉపాధ్యాయులు మార్పు లచ్చునాయుడు ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నౌపడలో ఇరువర్గాల కొట్లాట.. పోలీసుల కేసు నమోదు

సంతబొమ్మాళి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : మండలంలోని నౌపడలో శనివారం ఇరు వర్గాల మధ్య కొట్లట జరిగింది. గ్రామానికి చెందిన అనపాన నాగేష్, సదాశివ వర్గాల పరస్పరం దాడులు చేసుకున్నారు. ఇరువర్గాలు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నౌపడ ఎస్.ఐ నారాయణ స్వామి తెలిపారు. సదాశివా ఇచ్చిన పిర్యాదు మేరకు అనపాన నగేష్ పై, అనపాన నగేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సదాశివా, తిప్పన కామరాజు, కిలుగు సత్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నారాయణ స్వామి తెలిపారు.

## స్వచ్ఛమైన తాగునీరందించడమే ప్రభుత్వ లక్ష్యం : కూన



ఆమదాలవలస, ఏప్రిల్ 11, (ప్రభాతవార్త) : గ్రామాల్లో ఉన్న ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యమని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆముదాలవలస మండలంలో వంజంగిపేట గ్రామంలో గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు నిర్మించిన రూ.7 లక్షల విలువైన ఆర్‌డబ్ల్యూఎస్ మంచి నీటి సరఫరా పథకాన్ని శనివారం ఎమ్మెల్యే రవికుమార్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికి శుభ్రమైన త్రాగునీరు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ముఖ్యంగా వేసవి కాలంలో తలెత్తే నీటి కొరత సమస్యలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కొత్త నీటి పథకం ద్వారా వంజంగిపేట గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు పూర్తిగా తగ్గిపోతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను మెరుగుపరచడం కొనసాగుతుందని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, డీసీసీబీ చైర్మన్ శివాల సూర్యనారాయణ, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, నూకరాజు, సనపల ఢిల్లీశ్వరరావు, జనసేన మండల నాయకులు వీరగొట్టపు బాలమురళి, పిఎసిఎస్ అధ్యక్షురాలు సిమ్మ మాధవి, సంపదరావు మురళీధర్, పైడి లక్ష్మి, తమ్మినేని అమర్నాథ్, నాని, బుడుమూరు సీతారాం, తాండ్ర హరి, హనుమంతు బాలకృష్ణ, గోండు రమణమూర్తి, బొడ్డేపల్లి గౌరీపతిరావు, ఎండ అప్పలనాయుడు, ఎండ భీష్మ, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహిళా సాధికారతతోనే పూలేకు నిజమైన నివాళి



కోటబొమ్మాళి, ఏప్రిల్ 11 (ప్రభాతవార్త): సామాజిక సమానత్వం కోసం పరితపించిన మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని మహిళలు విద్యావంతులు కావాలని మండల తెలుగుదేశం నేతలు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఎన్టీఆర్ భవనంలో నిర్వహించిన పూలే 199 జయంతి వేడుకల్లో వారు పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాడు సావిత్రిబాయి పూలేకు చదువు నేర్పి, ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్ది దేశంలోనే తొలి బాలికల పాఠశాలను స్థాపించిన ఘనత పూలే దంపతులకే దక్కుతుందని కొనియాడారు. సభలో మహిళల భాగస్వామ్యం అధికంగా ఉండటం శుభపరిణామమని వారు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రైస్‌మిల్లర్ల సంఘం అద్యక్షుడు బోయిన రమేష్, మండల పార్టీ అద్యక్షుడు బోయిన సత్య శ్రీనివాస్, దేశం నేతలు తర్ర రామక్రిష్ణ, కర్రి అప్పారావు, పాగోటి ముత్తురాజు, మక్క లక్ష్మణరావు, నంబాళ శ్రీనివాస్, పట్ట సింహాచలం, కోరాడ గోవింద్, లాడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కంచిలి హైస్కూల్లో జనగణనపై శిక్షణ



కంచిలి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న జనగణన శిక్షణ కార్యక్రమం శనివారం మూడో రోజుకు చేరుకుంది. కార్యక్రమాన్ని మండల తహశీల్దార్ ఎన్.రమేష్ కుమార్ పరిశీలించి సిబ్బందికి కీలక సూచనలు చేశారు. జనగణనలో ప్రతి వివరాన్ని ఖచ్చితంగా నమోదు చేయడం అత్యంత ముఖ్యమని గృహాల వారీగా సమాచార సేకరణలో ఎలాంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. శిక్షణలో పాల్గొన్న సిబ్బంది తమ సందేహాలను వ్యక్తం చేసి నివృత్తి చేసుకున్నారు. సమగ్రంగా, సమర్థవంతంగా జనగణన నిర్వహణకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరమని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సివిల్స్ విజేతకు ఎమ్మెల్యే ఎన్ఈఆర్ సన్మానం



రణస్థలం, ఏప్రిల్ 11 ప్రభాత వార్త : జి సిగడాం మండలం నడిమవలస పంచాయతీకి చెందిన సివిల్స్ విజేత సారోతు రాము శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయనకు ఆత్మీయ గౌరవ సత్కారం చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎన్ఈఆర్ మాట్లాడుతూ ఒక సామాన్య కుటుంబంలో పుట్టి అహర్నిశలు శ్రమించి, ఉన్నత లక్ష్యానికి పేదరికం అడ్డుకాదని నిరూపించి సిక్కోలు ఖ్యాతిని ఇనుమడింపజేసిన రాముకు ఆయన అభినందనలు తెలియజేసారు. నేటి యువత రామును ఆదర్శంగా తీసుకుని లక్ష్య సాధన కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సందర్భంగా ఎన్ ఇ ఆర్ సతీమణి, బంటుపల్లి సర్పంచ్ రజని ఎన్ ఇ ఆర్, కూటమి నాయకులు పిషిణి జగన్నాధం నాయుడు, వెలిచేటి సురేష్, కొత్తకోట్ల సత్యమప్పడు, దన్నాన మహేష్, కోరాడ వెంకట రమణ, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ మరణంపై నీ వ్యాఖ్యలు తగదు : చింతాడ



ఆముదాలవలస, ఏప్రిల్ 11 (ప్రభాతవార్త): దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి మరణంపై మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యల పట్ల వైకాపా సమన్వయకర్త చింతాడ రవికుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం మంత్రి అచ్చెన్నాయుడు వైయస్సార్‌పై చేసిన వ్యాఖ్యలపై నిరసన కార్యక్రమం చేపట్టారు. బ్రిడ్జి ఆవరణలో వైఎస్ విగ్రహం వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయ ఉనికి కోసం చనిపోయిన వ్యక్తిపై బురద చల్లడం అచ్చెన్నాయుడి దిగజారుడుతనానికి పరాకాష్ట అని అన్నారు. వైఎస్సార్ మరణించిన సమయంలో జగన్మోహన్ రెడ్డి విదేశాల్లో ఉన్నారంటూ అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యలను తిప్పికొడుతూ, ఆనాడు తండ్రి మరణవార్త విని కుప్పకూలిపోయిన కుటుంబానికి జగన్ అండగా ఉండి,అంత్యక్రియల వరకు అన్ని తానై చూసుకున్న విషయం ప్రపంచం మొత్తానికి తెలుసని, నీ రాజకీయ లబ్ధి కోసం ఇన్ని అబద్ధాలు ఆడతావా అని నిలదీశారు. మండలవైఎస్సార్ పాదయాత్ర ద్వారా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని,ఆయన ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్,ఉచిత విద్యుత్ వంటి పథకాలు తరాల జీవితాలను మార్చాయని గుర్తు చేస్తూ, అలాంటి మహనీయుడిపై విమర్శలు అచ్చెన్నాయుడు విమర్శలు చేయడం దారుణమన్నారు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకోకపోతే అచ్చెన్నాయుడు భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని చింతాడ రవికుమార్ ఘాటుగా హెచ్చరించారు. అనంతరం ర్యాలీగా వైయస్సార్ విగ్రహానికి పూలమాల వెయ్యడానికి వెళుతున్న వైకాపా కార్యకర్తలను పోలీసులు పీడీ యాక్ట్ అమలలో ఉందని నిరసన తెలపడానికి వీలులేదని పోలీసులు అడ్డుకోవడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. పోలీసులకు, వైకాపా కార్యకర్తలు తోపులాట జరగడంతో ఒక్కసారి ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. కార్యకర్తలను అదుపు చేయడా నికి పోలీసులు లాఠిచార్జ్ చేయడంతో పాటు వైకాపా నియోజకవర్గ ఇన్చార్జి చింతాడ రవికుమార్‌తో పాటు బొడ్డేపల్లి రమేష్ కుమార్‌ను పోలీసులు వ్యాన్‌లో ఎక్కించుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## జ్యోతిరావ్ పూలే ఆశయాలు కొనసాగిద్దాం



పాతపట్నం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : భారతదేశంలో సామాజిక సమానత్వానికి, అణగారిన వర్గాల అభ్యున్నతికి బాటలు వేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిభా పూలే అని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కొనియాడారు. శనివారం జ్యోతిభా పూలే 200వ జయంతి వేడుకలను పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కోర్టు కూడలి వద్ద ఉన్న జ్యోతిభా పూలే విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పూలే గారు సమాజానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ కుల వివక్ష, అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడి, సమాజంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన గొప్ప సంస్కర్త పూలే అని అన్నారు. విద్య ద్వారానే సామాజిక అభివృద్ధి సాధ్యమని నమ్మిన పూలే, తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి మహిళా విద్య కోసం దేశంలోనే తొలి అడుగులు వేశారని గుర్తు చేశారు. ప్రస్తుత తరం పూలే ఆశయాలను కేవలం స్మరించుకోవడమే కాకుండా వాటిని ఆచరణలో పెట్టాలని, సామాజిక న్యాయం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అధికారులు, కూటమి నాయకులు, వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త

## బడుగు, బలహీన వర్గాల నాయకుడు... జ్యోతిరావ్ పూలే



కంచిలి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, విద్యాధాత మహాత్మా జ్యోతిరావు పూలే అని పలువురు పేర్కొన్నారు. మండలం అర్జునాపురం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయు రాలు వై.పద్మ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు వై.పద్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ పూలే ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకమని, విద్య ద్వారానే సమానత్వం సాధ్యమని పేర్కొన్నారు. ఎంటీఎస్ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి బుడ్డెపు కామేష్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాలకు విద్యా హక్కులు అందించడంలో జ్యోతిరావు పూలే చేసిన కృషి అపూర్వమని తెలిపారు. ప్రతి ఒక్కరూ పూలే ఆశయాలను ఆచరణలో పెట్టి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వాలంటీర్ ప్రేమ్ కుమార్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'అచ్చెన్న వ్యాఖ్యలు... ఆయన దిగజారుడుతనానికి పరాకాష్ట '




పాతపట్నం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై మంత్రి అచ్చెన్నాయుడు చేసిన అనుచిత వ్యాఖ్యలపై వైఎస్సార్ సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం స్థానిక వైఎస్ఆర్సీపీ క్యాంపు కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ఈ విధంగా అన్నారు. రాజకీయాల్లో తన ఉనికిని చాటుకోవడం కోసం అచ్చెన్నాయుడు అత్యంత జుగుప్సాకరమైన భాషను వాడుతున్నారని రెడ్డి శాంతి మండిపడ్డారు. చనిపోయిన వారిని కూడా విమర్శల్లోకి లాగడం ఆయన సంస్కారహీనతకు నిదర్శనమని, రాజకీయాలను ఆయన భ్రష్టు పట్టిస్తున్నారని ఆరోపించారు. అచ్చెన్నాయుడి గతాన్ని గుర్తు చేస్తూ రెడ్డి శాంతి పలు సంచలన వ్యాఖ్యలు చేశారు. అచ్చెన్నాయుడు తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన వైఎస్ఆర్సీపీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో అలసత్వం వద్దు : తహసీల్దార్



కోటబొమ్మాళి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతాల్లో జనగణన జరిగిన సమయంలో విధి నిర్వహణలో అలసత్వం వహించడం సరికాదని, నిష్పక్షపాతంగా బాధ్యతలు నిర్వహించాలని స్థానిక తహసిల్దార్ చింతలపూడి ప్రసాదరావు తెలిపారు. శనివారం మూడవ బ్యాచ్ శిక్షణా తరగతులు ముగింపు కార్యక్రమంలో ఆయన శిక్షణ ముగించుకున్న సచివాలయ ఉద్యోగులు రెవెన్యూ ఉద్యోగులుతో ప్రతిజ్ఞ చేయించారు. సమాచారం సేకరించి సమయంలో కులం మతం ఏదైనా గాని ప్రతి కుటుంబంతో అనుకువగా, మర్యాదగా అనుసరించి సమాచారం సేకరించాలన్నారు. మన విధి నిర్వహణ సమయంలో ఎవరు మనసును నొప్పించకుండా అందరితో స్నేహభావంతో వ్యవహరించాలని ఆయన సూచించారు. ప్రతి కుటుంబాన్ని నా కుటుంబంగా భావించి అందరిని కలుపుకుంటూ వారితో అంత సమాచారాన్ని సేకరించి వారి శ్రేయస్సు కోసం పనిచేయాలని ఆయన కోరారు. మనం పని చేసే పరిధిలో ప్రతి వ్యక్తి మన కుటుంబ సభ్యుడిగా భావించాలని ఆయన సూచించారు. ఏ ఒక్కరు తప్పిపోయిన ఐదేళ్లపాటు వారి జీవితంలో ఒక చీకటి కాలంగా భావించవలసి వస్తుందని, అందుకోసం ఏ ఒక్కరిని విడిచి పెట్టకుండా జనగణనలో ప్రతి ఒక్కరిని నమోదు చేసుకొని వారి మనలను పొందాలని సిబ్బందికి ఆయన సూచించారు. కార్యక్రమంలో ఆయనతోపాటు ట్రైన్లు సూర్యనారాయణ మల్లేశ్వరరావు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## పూలే ఆశయ సాధన వల్లే మహిళా సాధికారితకు మార్గం

### - మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పాతపట్నం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : సామాజిక విప్లవకారుడు, మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను పాతపట్నంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు, మాజీ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి స్థానిక కోర్టు కూడలిలో గల పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజంలో గొప్ప మార్పు సాధ్యమని నమ్మిన మహనీయుడు పూలే అని కొనియాడారు. మహిళా విద్యకు శ్రీకారం చుట్టి, స్త్రీలు చదువుకుంటేనే కుటుంబం మరియు సమాజం అభివృద్ధి చెందుతాయని పూలే నిరూపించారని తెలిపారు. కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షుడు, వైస్ ఎంపిపి సవిరిగాన ప్రదీప్, ఎరుకోల వెంకటరమణ, తూలుగు ప్రవీణ్, అప్పన్న, వరదరాజు, చింతాడ సూర్యనారాయణ, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

## మహాత్మా జ్యోతిరావ్ పూలేకు ఘన నివాళి



రణస్థలం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : మండల కేంద్రం జేఆర్ పురం రామతీర్థం కూడలి వద్ద ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి ఆయన జయంతి పురస్కరించుకొని ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతి వివక్ష లేని సమసమాజ స్థాపన కోసం జీవితం మొత్తాన్ని అంకితం చేసిన మహానుభావుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని కొనియాడారు.పిషిణి జగన్నాధం నాయుడు, డిజిఎం ఆనందరావు, కుమారాపు రవికుమార్, నక్క మురళి, దన్నాన సత్తిబాబు, నడుపూరు శ్రీను, మాతా అప్పారావు, కొత్తకోట సత్యం అప్పుడు దన్నాన మహేష్, దన్నాన లక్ష్మణరావు, కోర్లయ్య పాల్గొన్నారు.

12- 4 pg 9.Sun.qxd:12- 4 pg 9.Sun.qxd 1/1/02 6:03 AM Page 1



# ఆత్మీయ వంటలు



## బేబీ కార్న్ ఫ్రై

కావలసినవి: బేబీకార్న్ 200 గ్రాములు, మైదా, మొక్కజొన్నపిండి, బియ్యప్పిండి 2 టేబుల్ స్పూన్ల చొప్పున, సోయా సాస్, కారం, మిరియాల పొడి, చెంచా చొప్పున, ఉప్పు రుచికి తగినంత, 6 టేబుల్ స్పూన్ల నూనె వేయించడానికి సరిపడా తయారీ: బేబీకార్న్ లను పొడవుగా సాగడానికి కోసుకోవాలి. ఒక వెడల్పాటి పాత్రలో మైదా, మొక్కజొన్నపిండి, బియ్యప్పిండి, కారం, ఉప్పు, మిరియాల పొడి వేసి కలపాలి. అందులో తగినన్ని నీళ్లు, సోయా సాస్లను జత వేసి.. ఉండలు కట్టకుండా మెత్తగా అయ్యేలా మళ్లీ మళ్లీ కలపాలి. అందులో బేబీ కార్న్ జోడించాలి. పిండి మరీ గట్టిగానో, జారుగానో లేకుండా చూడాలి. అప్పుడే వాటికి చక్కగా పిండి పట్టుకుంటుంది. కడాయిలో నూనె కాగిన తర్వాత.. బేబీ కార్న్ లను మెల్లగా జారవిడిచి.. తక్కువ సెగ మీద ఆరేడు నిమిషాలు వేయించాలి. మంటను పెంచి ఇంకో రెండు నిమిషాలు వేయించాలి. అవి లేత గోధుమ రంగులోకి మారాక.. పళ్లెంలోకి తీయాలి. చిల్లీ లేదా టొమాటో సాస్లో వడ్డించారంటే ఇష్టంగా తినేస్తారు. బేబీ కార్న్ ను నిలువుగా చీల్చినట్లు కోయడం వల్ల లోపలి భాగం కూడా బాగా ఉడికి ఎంతో రుచిగా ఉంటుంది.

## ఆల్మండ్ రోజ్ కుల్ఫీ

**కావలసినవి:** చిక్కటి పాలు, ఫుల్మ్ 4 కప్పుల చొప్పున, చక్కెర అర కప్పు, బాదం పప్పుల పొడి అర కప్పు, బాదం పలుకులు 2 చెంచాలు, కుంకుమపువ్వు పావు చెంచా, నెయ్యి చెంచా, ఎండిన గులాబి రేకులు పావు కప్పు **తయారీ:** బాదం పలుకులను నేతిలో వేయించి పక్కనుంచండి. పాలను పాన్లో పోసి తక్కువ సెగ మీద ఉంచి, కలియబెడుతూనే ఉండండి. అవి చిక్కబడి, సగం పరిమాణం తగ్గిన తర్వాత.. బాదం పొడి, చక్కెర వేసి ఉండలు కట్టకుండా కలపండి. పంచదార పూర్తిగా కరిగిపోయాక దించేసి.. మిశ్రమాన్ని వడకట్టండి. అందులో గులాబీ రేకులు, కుంకుమపువ్వు జోడించి అంతా కలిసేలా కలియతిప్పండి. చల్లారిన తర్వాత కుల్ఫీ అచ్చులలో లేదా చిన్న గిన్నెల్లో పోసి ఫ్రీజ్ చేయండి. కుల్ఫీని ఫ్రీజర్ లోంచి బయటకు తీసి.. వేయించిన బాదం పలుకులతో అలంక రించండి. ఆల్మండ్ రోజ్ కుల్ఫీ రుచిని ఆస్వాదించండి.



## కడాయ్ పనీర్

కావలసినవి: పనీర్ కప్పు, ఉల్లిపాయలు 2, టొమాటోలు 3, కాప్సికమ్ 1, అల్లం తరుగు టేబుల్ స్పూన్, పచ్చిమిర్చి 2, కారం ఒకటిన్నర చెంచా, ధనియాల పొడి, గరం మసాలా పొడి చెంచా చొప్పున, పసుపు పావు చెంచా, ఉప్పు రుచికి సరిపడా, కసూరీ మేథీ: 2 టేబుల్ స్పూన్లు, ధనియాలు చెంచా తయారీ: పనీర్ను ముక్కలుగా కోసి వేడి నీళ్లలో వేయండి. ఉల్లిపాయలు, టొమాటోలు, కాప్సికమ్లను సన్నగా తరగండి. కడాయిలో నూనె వేడయ్యాక.. కచ్చాపచ్చా దంచిన ధనియాలు వేయండి. అందులో అల్లం తరుగు వేసి కొన్ని క్షణాలు వేయించి.. ఉల్లి, పచ్చిమిర్చి ముక్కలు జోడించండి. అవి దొరగా వేగాక.. టొమాటో ముక్కలు, ఉప్పు, పసుపు, ధనియాల పొడి, గరం మసాలా, కారం వేసి కలియబెట్టండి. టొమాటో ముక్కలు మెత్తబడి.. నూనె తేలే వరకూ వేయించండి. తర్వాత కాప్సికమ్ ముక్కలు వేసి ఒక నిమిషం వేయించండి. మరీ ఎక్కువగా వేగకూడదు. అందులో పన్నీర్ముక్కలు, కసూరీ మేథీ, ఒక కప్పు నీళ్లు జోడించండి. మధ్య మధ్యలో కలియబెడుతూ గ్రేవీ చిక్కగా అయ్యే వరకూ ఉడికించండి. చివర్లో కొత్తిమీర తరుగు వేసి దించండి. ఘుమఘుమలాడే కదాయ్ పనీర్ తయారైపోతుంది.



# నా పరిశోధనల లక్ష్యం జై కిసాన్

**చదువంటే పుస్తకాల్లోని సమాచారాన్ని వల్లె వేయడం, బోధించడమే కాదు... పరిశోధనలకూ ప్రాణం పోయాలి. ఈ మార్గాన్నే ఎంచు కున్నారు ప్రొఫెసర్ పి.ఉమా మహేశ్వరి దేవి. తిరుపతి, శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ అప్లైడ్ మైక్రోబయాలజీ విభాగం సీనియర్ ఆచార్యులు ఈమె తన పరిశోధన తెలుసుకుందాం..**




బోధనా రంగంలో 30 ఏళ్ల అనుభవం. మొదట్నుంచి పరిశోధనలకు ప్రాధాన్యత ఇస్తూ వచ్చా. యూజీసీ, డీబీటీ, డీఎస్టీ, ఐసీఎంఆర్, ఏపీ నెదర్లాండ్స్ బయోటెక్నాలజీ, ఎన్టీఆర్... వంటి పరిశోధనా సంస్థల ఆర్థిక సహకారంతో ఇప్పటివరకు 14 ప్రాజెక్టులు పూర్తయ్యాయి. ప్రస్తుతం అయిదు ప్రాజెక్టుల్ని చేస్తున్నాను. వాటిలో రెండు పేఎం ఉష నిధులతో చేపడుతున్నా. యూజీన్ మిడ్ కెరియర్ గ్రౌంటూ అందుకుంది. ఇప్పటివరకూ ఏడు అంశాలకు సంబంధించి పేటెంట్లకు దరఖాస్తు చేయగా నాలుగింటికి దక్కాయి. మిగిలినవి పరిశీలనలో ఉన్నాయి. వివిధ జర్నల్స్ 120 పబ్లికేషన్లు ప్రచురితమ య్యాయి. వాటిలో అధికంగా స్కోపస్ జర్నల్‌లోనే వచ్చాయి. అకాడమీ ఆఫ్ ప్లాంట్ సైన్సెస్, ఇండియా(ఆప్సీ) వైస్ ఛైర్పర్సంగా, రాష్ట్ర పరిశోధన బోర్డు డైరెక్టర్, ఆల్ ఇండియా సర్వే ఆన్ హయ్యర్ ఎడ్యుకేషన్ రాష్ట్ర నోడల్ ఆఫీసర్గా పనిచేశాను. అంతర్జాతీయ స్థాయిలో రెండు పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్లు చేశా. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి రాష్ట్ర శాస్త్రవేత్త అవార్డు, యూజీసీ నుంచి మిడ్ కెరియర్ అవార్డుతోపాటు పలు ప్రతిష్ఠాత్మక అవార్డులను అందుకున్నారు, ఈవీ పరిశోధనలు... డీఆర్డీవో నుంచి రూ.16లక్షల నిధులతో ఆర్మీ సిబ్బంది కోసం ఓ ప్రాజెక్టు జరుగుతోంది. పాలు, బ్రెడ్డు ఎక్కువ రోజులు నిలువ ఉండేలా చేయడం దీని ఉద్దేశం. దీనికోసం ఒక సహజ నూనెను అభివృద్ధి చేశా. పాత్రలో ఉన్న పాలల్లో దీన్ని వేస్తే 60 రోజులు పాడవకుండా ఉంటాయి. బ్రెడ్డు 45-60రోజుల వరకు తాజాగా ఉంటుంది. మైసూర్‌లోని డీఆర్డీవో రీసర్చ్ ల్యాబ్ సమన్వయంతో, వర్సిటీలోని మరో ఇద్దరు ఆచార్యులతో కలిసి ఈ ప్రాజెక్టుని మొదలు పెట్టారు. మద్యం సేవించే వారిలో కాలేయ సంబంధ వ్యాధులు ఎక్కువ. ఆహారపు అలవాట్లలో మార్పువల్ల కూడా ఈ ఫ్యాటీ లివర్ సమస్యలు వస్తాయి. గ్రీన్ టీ ఆకు, దొండకాయ, సీగ్రాస్ వెల్లుల్లి... కలిపి మందు తయారుచేశాను. నీటిలో వేసుకుని తాగితే సమస్యకు పరిష్కారం లభిస్తుంది. దీన్నో టాబ్లెట్ రూపంలో తీసుకొచ్చే ప్రయత్నంలో ఉన్నా. దీనికి పేటెంట్ను సాధించా. గాయాలు మరీ పెద్దవైనప్పుడు అక్కడి చర్మాన్ని తొలగించి వేరే చోటనుంచి తీసి ఆ స్థానంలో అమరుస్తారు. బదులుగా సముద్రంలో సహజంగా లభించే సీ వీడ్‌లోని రెడ్ ఆల్గేను తీసుకుని ఐంట్‌మెంట్ తయారుచేశా. దీన్ని పెద్ద గాయాలపై రాస్తే త్వరగా నయం అవుతుంది. దీనికీ పేటెంటు దక్కింది. విత్తనాలు ఆరోగ్యంగా లేకపోతే మొలకెత్తవు. అవి ఆరోగ్యంగా ఉన్నాయా లేదా తెలుసుకునేలా ఒక కిట్ తయారు చేశా. కందులు, వేరుసెనగ, క్యాప్సికం, మిర్చి విత్తనాల ఆరోగ్యాన్ని దీని ద్వారా తెలుసుకోవచ్చు. ఈ పరిశోధనకు ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ నుంచి యంగ్ సైంటిస్ట్ అవార్డు దక్కింది. పేటెంటూ పొందాను.

# పిల్లల కోసం కన్నీటి ప్రార్థన..

సీయోను కుమారి ప్రాకారమా, నదీప్రవాహమువలె దివారాత్రము కన్నీరు పారనిమ్ము విరామము కలుగనియ్యకుము నీ కంటిపాపనువిశ్రమింపని య్యకుము. నీవు లేచి రేయి మొదటి జామున మొఱ్ఱపెట్టుము నీళ్ల కుమ్మరించునట్లు ప్రభువు సన్నిధిని నీ హృదయమునుకుమ్మ రించుము నీ పసిపిల్లల ప్రాణము కొరకు నీ చేతులను ఆయన తట్టు ఎత్తుము ప్రతి వీధిమొగను ఆకలిగొని వారు మూర్ఛిల్లు చున్నారు(విలాపవాక్యములు (2: 18,19). ఇది పసిబిడ్డల గురించి, పిల్లల గురించి చెప్పబడిన వాక్యం. అవును పిల్లల గురించి ఎంతోప్రార్థించా ల్సిన అవసరం మనకుంది. మన పిల్లల గురించి, ఇతర పిల్లల గురించి అంటే మన సంఘాలకు వస్తున్న పిల్లల గురించి,సమాజంలో ఉన్న మనతోటి పిల్లల గురించి కూడా ప్రార్థించాలి. ఎందుకంటే నేటి పిల్లల చుట్టూ ఎన్నో విషవలయాలు చుట్టుకుని ఉన్నాయి. ఆధునిక గ్యాడ్జెట్లు, చదువులో పెరుగుతున్న పోటీ, మత్తుపదార్థాల ప్రలోభాలు ఇలా నిత్యం వారిని వెంటాడుతున్నాయి.ప్రత్యేకించి సెల్ఫోన్లు, కంప్యూటర్లు, ట్యాబ్ వంటివి వారికి అతిసమీపంలో ఉండడం వల్ల వారికి తెలియ కుండానే పాపంలో పడిపోతున్నారు. ఏదైతే పిల్లలు చేయకూడదో వాటిని చేస్తున్నారు. తల్లిదండ్రులకు, సమాజానికి దుఃఖకరంగాను, హానికరంగామారుతున్నారు. ఈ పరిస్థితుల్లో తల్లిదండ్రులుగా, సండెస్కూల్ టీచర్లుగా పిల్లల గురించి భారంగా ప్రార్థించాల్సిన అవసరం ఉంది. ఇదిఅత్యవసరమైన పని. అంతేకాదు పిల్లలు చాలా సున్నితంగా తయారవుతున్నారు. కాస్త గట్టిగా గద్దిస్తే తీవ్రమైన నిర్ణయాలుతీసుకుంటున్నారు. తద్వారా కన్నవారికి కడుపుకోత, గుండెవేదనను మిగుల్చుతున్నారు. పిల్లలు దేవుడు మనకు అనుగ్రహించిన స్వాస్థ్యంకాబట్టి, వారిగురించి ఎంత ఎక్కువగా ప్రార్థన చేస్తే, వారి జీవితాలు ప్రభువుకోసం నిలబడతాయి. యిర్మీయా ప్రవక్త ఆనాటికాలంలోపసిపిల్లలు, వీధుల్లోని పిల్లల గురించి ఎంతో ప్రలాపించాడు. మనం కూడా చిన్నారులు దేవుడికోసం జీవించేలా భారంగా ప్రార్థిద్దాం.



\- పి.శామ్యూల్

అంతర్వాణి

# నీటిలో వ్యాయామం..

**ఆక్వా ఏరోబిక్స్.. వర్కవుట్స్‌లో ఇప్పుడో ట్రెండ్. వ్యాయామంపై ఆసక్తి పెంచుకోవాలనుకునేవారూ, తక్కువ సమయంలో బరువు తగ్గాలనుకునే మహిళలూ..ఈ కసరత్తుల్ని ఎంచుకుని చూడండి. ఇవి ఒత్తిడిని తగ్గిస్తాయి.**

♦.నడుము లోతు నీళ్లల్లో నిటబడి మంద్రంగా వినిపించే సంగీతాన్ని ఆస్వాదిస్తూ నెమ్మదిగా వ్యాయామం చేయడమే దీని స్టైల్. ఇందుకోసం ఫిట్‌నెస్ సంస్థలు ప్రత్యేక తరగతులనూ ఏర్పాటు చేస్తున్నాయి. వీటికి కుటుంబ సభ్యులంతా కలిసి వెళ్లగలిగితే..అక్కడ నాణ్యమైన సమయాన్ని గడపగలుగుతారు. సరదాగా ప్రయత్నించే ఈ వర్కవుట్ సంతోషాన్నే కాదు.. తెలియకుండానే శరీరానికి తగిన శ్రమనూ అందిస్తుంది. వ్యాయామంపై ఆసక్తినీ పెంచుతుంది. ఫలితంగా హ్యాపీ హార్మోన్లు విడుదలై ఒత్తిడినీ తగ్గిస్తాయి. ♦ నీళ్లల్లో వ్యాయామం చేయడం వల్ల గ్రావిటీ, ఫ్రిక్షన్ తక్కువగా ఉంటాయి. దీంతో కీళ్ల దగ్గర ఒత్తిడి పడదు. కండరాలు దృఢంగా మారతాయి. నీటిని ముందుకీ, వెనక్కీ నెట్టడం వల్ల భుజబలం పెరుగుతుంది. ♦. ఈ ఆక్వా ఏరోబిక్స్ మంచి కార్డియో వ్యాయామం.



తక్కువగా అలసిపోవడం వల్ల ఎక్కువ సమయం ఇందుకోసం కేటాయించుకోవచ్చు. దీంతో శరీరం మొత్తానికీ రక్తప్రసరణ సరిగా. జరుగుతుంది. ఊపిరితిత్తుల సామర్థ్య పెరుగుతుంది. అధికరక్తపోటు అదుపులో ఉంటుంది. ♦ వాటర్ ఏరోబిక్స్ వల్ల కెలోరీలువేగంగా ఖర్చవుతాయి. అంతేకాదు, ఈ కసరత్తులు గాయాల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. మంచి నిద్రపడుతుంది.

# గిన్నెలు లేకపోతేనేం !



గ్యాస్ సిలిండర్ కొరత... వంటకు ప్రత్యామ్నా యాలను వెతికేలా చేస్తోంది. అలాంటి వాటిల్లో ఇండక్షన్ స్టవ్ ఒకటి. దీనిమీద అయస్కాంత గుణం ఉన్న పాత్రలు మాత్రమే పనిచేస్తాయి. అల్యూమినియం, రాగి, గాజు వంటి నాన్ మ్యాగ్నెటిక్స్ ఈ స్టవ్ మీద వేడెక్కవు. అలాగని ఇప్పటికప్పుడు బోలెడు డబ్బులు పోసి వాటిని కొనేయక్కర్లేదు. కొన్ని మార్గాలు ఉన్నాయి. ప్రయత్నించండి. ♦ మార్కెట్లో ఇండక్షన్ అడాప్టర్ ప్లేట్ దొరుకుతుంది. దీన్ని ఇనుము. స్టెయిన్ వంటి లోహాలతో తయారు చేస్తారు. ఈ డిస్కులను ఇండక్షన్ స్టవ్ మీద పెట్టి దానిపై ఎలాంటి పాత్రనైనా పెట్టొచ్చు. మొదట ఈ అడాప్టర్ ప్లేట్ వేడెక్కి.. ఆపై ఆ సెగ గిన్నెకు బదిలీ అవుతుంది. ♦మీ దగ్గర అడాప్టర్ ప్లేట్ లేకపోయినా పరవాలేదు... అడుగు భాగం ఫ్లాట్‌గా ఉన్న ఇనుప పెనాన్ని ఇండక్షన్ మీద పెట్టి దాని మీద చిన్న అల్యూమినియం గిన్నెల్ని పెట్టి వేడి చేసుకోవచ్చు. ♦ పాత్ర అడుగు భాగం ఫ్లాట్‌గా ఉంటే దానికి సరిపోయే ఒక పల్చని స్టెయిన్లెస్ స్టీల్ ప్లేట్ను అతికించండి. అయితే, ఇది సరిగా అతుక్కోవాలి. లేదంటే వేడి ఎక్కదు. స్టవ్ కూడా పాడయ్ ముప్పు ఉంటుంది.



నిహారిక చేసే సినిమాలన్నీ మేమే డిస్ట్రిబ్యూట్ చేయాలని కోరుకుంటున్నాను రాకాస్థ బ్లాక్ బస్టర్ డిస్ట్రిబ్యూటర్స్ సక్సెస్ మీట్‌లో

# 'రాకాస' డిస్ట్రిబ్యూటర్స్ సక్సెస్ మీట్

మైత్రి రవి ఆడియెన్స్ థియేటర్ల వరకు వచ్చి, సినిమాని చూసి, ఇంత పెద్ద హిట్ చేశారు హారిక కొణిదెల మాట్లాడుతూ .. 'రాకాస'ని చూసిన ప్రతీ ఒక్క ఆడియెన్‌కి పర్సనల్‌గా థాంక్స్ చెప్పా లని ఉంది. కానీ అది అసాధ్యం. మా డిస్ట్రిబ్యూటర్లందరూ హ్యాపీగా ఉన్నారంటే అది నిజమైన విజయం అని నాకు అనిపిస్తోంది. మైత్రి రవి మాట్లాడుతూ ... నిహారిక 'రాకాస'ని అద్భుతంగా ప్రమోట్ చేశారు. సంగీత్ శోభన్ మాట్లాడుతూ .. ముందు నుంచీ నాకు సపోర్ట్ చేస్తున్న మీడియాకి థాంక్స్. మా కోసం వచ్చిన మైత్రి కి థాంక్స్. ..బ్రహ్మాజీ మాట్లాడుతూ .... రాకాస లాంటి టీంని నేను ఇంత వరకు చూడలేదు. ఎంతో ప్యాషనేట్‌తో వీరంతా పని చేశారు. మానస శర్మ మాట్లాడుతూ .. మా 'రాకాస' మూవీని డిస్ట్రిబ్యూటర్లంతా కలిసి జనాల వరకు రీచ్ చేశారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ మన్యం రమేష్ మాట్లాడుతూ ... 'రాకాస' కోసం సుబ్బా రెడ్డి గారు ముందడుగు వేశారు. ఆయన వచ్చిన తరువాత చాలా మంది డిస్ట్రిబ్యూటర్లు వచ్చారు.

# 'హరుడు' ట్రైలర్ లాంచ్



'హరుడు' మంచి కమర్షియల్ యాక్షన్ ఎంటర్టైనర్. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో వెంకట్ తెలిపారు. శ్రీ సీతా రాముల కల్యాణం చూతము రారండి, అన్నయ్య, ప్రేమ కోసం, శివ రామరాజు లాంటి బ్లాక్ బస్టర్ సినిమాలతో అలరించిన హీరో వెంకట్ సినిమాల్లోకి కమ్ బ్యాక్ ఇస్తున్నారు. వీఆర్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో వెంకట్ హీరోగా రూపొందుతున్న మాస్ కమర్షియల్ ఎంటర్ టైనర్'హరుడు'. రాజ్ తాళ్లూరి దర్శకత్వం వహిస్తున్నారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో వెంకట్ మాట్లాడుతూ..'హరుడు' సినిమాను పూర్తి చేయడానికి నేను యాక్టింగ్‌తో పాటు ప్రొడ్యూసర్ బాధ్యతలు కూడా తీసుకోవాల్సి వచ్చింది. థాంక్యూ. డైరెక్టర్ రాజ్ తాళ్లూరి మాట్లాడుతూ.. ఇది పూర్తిగా టీమ్ వర్క్. ఈ సినిమా కోసం వెంకట్ ప్రాణం పెట్టి పనిచేశారు. ప్రవీణ్ మాట్లాడుతూ..ట్రైలర్ చాలా అద్భుతంగా ఉంది. వెంకట్ గారిని లవర్ బాయ్‌గా చూసాం, కానీ ఇందులో చాలా డైనమిక్‌గా కనిపిస్తున్నారు. చంద్ర మహేష్ మాట్లాడుతూ.. ట్రైలర్ చాలా అద్భుతంగా ఉంది. రాజ్ పూరి జగన్నాథ్ గారి దగ్గర పని చేసిన మార్క్ కనిపిస్తోంది. మ్యూజిక్ డైరెక్టర్ మణి జిన్న మాట్లాడుతూ: రాజ్ గారు అద్భుతమైన విజన్‌తో ఈ సినిమా తీశారు. డిఓపీ ఆనంద్ మాట్లాడుతూ.. సినిమా అద్భుతంగా వచ్చింది. లత మాట్లాడుతూ. ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన రాజ్ తాళ్లూరికి ధన్యవాదాలు. అలి మాట్లాడుతూ.. వెంకట్‌తో సీతారామ కళ్యాణం సినిమా నుంచి పరిచయం ఉంది. ఆ సినిమా పెద్ద హిట్ అయ్యింది. అప్పటి నుంచి మా జర్నీ కొనసాగుతోంది. ఆయన నిర్మించిన ఒక సినిమాలో కూడా నేను నటించాను. అన్ని భాషల్లో సినిమాలు చేసిన వెంకట్ ఇప్పుడు 'హరుడు'తో వస్తున్నారు.

# తెర

## 'రేజర్' వేసవిలో మే 8న రిలీజ్



తెలుగు సినిమాలో యూనిక్ ఫిల్మ్ మేకర్‌గా, నటుడిగా ముద్రవేసిన రవిబాబు తన గత చిత్రాల కన్నా భిన్నమైన ఇంటెన్స్ వైలెంట్ ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్ రేజర్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సురేష్ బాబు సమర్పిస్తుండగా, ఫ్లయింగ్ ఫ్రాగ్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం, రవిబాబు తండ్రి దివంగత చలపతిరావు జయంతి సందర్భంగా, మే 8, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. టైటిల్ అనౌన్స్‌మెంట్‌తోనే మంచి హైప్ తెచ్చుకున్న రేజర్, తాజాగా విడుదలైన రిలీజ్ డేట్ గ్లింప్స్‌తో మరింత ఆసక్తి రేపుతోంది. రవిబాబు టెర్రిఫిక్‌గా కనిపించి థ్రిల్ కలిగించారు.తాజాగా విడుదలైన పోస్టర్లు సినిమాకి ఉన్న డార్క్ టోన్‌ను మరింత బలంగా చూపిస్తున్నాయి. ఫిబ్రవరిలో షూటింగ్ పూర్తయిన ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. డబ్బింగ్ పనులు కూడా పూర్తి కాగా, ఫైనల్ ఫినిషింగ్ పనులు వేగంగా సాగుతున్నాయి. ఈ చిత్రానికి చరణ్ మాధవనేని సినిమాటోగ్రఫీ, ఎస్ఎస్ రాజేష్ సంగీతం, సతీష్ పొలొజు యాక్షన్ కొరియోగ్రఫీ అందిస్తున్నారు. రేజర్ మే 8న థియేటర్లలో ప్రేక్షకులకు విభిన్నమైన థ్రిల్లర్ అనుభూతిని అందించేందుకు సిద్ధమవుతోంది.

## 'రాక్షసపురం' ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది: కె.ఎస్. రామారావు



రాజ్ బి శెట్టి హీరోగా నటించిన కన్నడ సూపర్ హిట్ మూవీ రక్కసపురదోల్ ను తెలుగు ప్రేక్షకుల ముందుకు రాక్షసపురం టైటిల్‌తో తీసుకొస్తున్నారు ప్రముఖ నిర్మాత కేఎస్ రామారావు. ఈ చిత్రాన్ని కె.ఎన్. ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై కె. రవివర్మ నిర్మించారు. రవి సారంగ దర్శకత్వం వహించారు. .. ప్రముఖ నిర్మాత కె.ఎస్. రామారావు మాట్లాడుతూ .. నా కెరీర్ డబ్బింగ్ చిత్రంతోనే ప్రారంభమైంది. కమల్ హాసన్ నటించిన ఎర్రగులాబీలు చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేశాను. ఆ సినిమా ఘన విజయం సాధించింది. ఇప్పుడు కొంత విరామం తర్వాత మళ్లీ మా క్రియేటివ్ కమర్షియల్స్ బ్యానర్ పై రాక్షసపురం అనే మూవీని తెలుగు ఆడియెన్స్ ముందుకు తీసుకొ స్తున్నా. ప్రొడ్యూసర్ రవివర్మకు ఫోన్ చేసి నేను ఈ సినిమా తెలుగులో రిలీజ్ చేస్తానని చెప్పాను. ఈ చిత్రంలో హీరో రాక్షస సంహారం చేస్తుంటాడు. అది ఒక ఊరిలో జరుగు తుంటుంది. అందుకే టైటిల్ రాక్షసపురం అని పెట్టారు. నేను 86లో చిరంజీవి గారితో రాక్షసుడు అనే చిత్రాన్ని రూపొందించాను. ఆ సినిమా టైటిల్ కొందరికి నెగిటివ్‌గా అనిపించింది. కానీ హీరో చేసేవన్నీ మంచి పనులే, కథ మంచిదే.

## 'రంజీ' ఫస్ట్ లుక్ రిలీజ్



ఆర్యా హీరోగా పోలూరు కృష్ణ దర్శకత్వంలో స్పోర్ట్స్ యాక్షన్ థ్రిల్లర్ రూపొందుతోంది. అకృతి నంద సమర్పణలో శ్రీ విజయ వారాహి మూవీస్ బ్యానర్ పై మురుకుంట్ల అరవింద్ విజయ భారతి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఫస్ట్ షెడ్యూల్ షూటింగ్ పూర్తయింది. హీరో ఆర్యా బర్త్‌డే సందర్భంగా ఈ సినిమా టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఈ చిత్రానికి'రంజీ' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు.ఇంటెన్స్, పవర్‌ఫుల్ ప్రెజెన్స్‌తో కనిపించిన ఆర్యా ఫస్ట్ లుక్ ఆకట్టుకుంది. ఆయన ధరించిన క్యాజువల్ కాస్ట్యూమ్ ఈ లుక్‌కు మరింత రియలిస్టిక్, రిలేటబుల్ వైబ్ తీసుకొచ్చింది. పాత్ర ఎంత ఇంపాక్ట్‌ఫుల్‌గా ఉండబోతుందో ఈ ఫస్ట్ లుక్ స్పష్టంగా తెలియజేస్తోంది.ఈ చిత్రంలో ప్రంజనా పాండ్య హీరోయిన్ గా నటిస్తోంది. దశరథ్, వాసుకి, ఆడుకలం నరేన్, సమ్మిట గాంధీ కీలక పాత్రలు పోషిస్తున్నారు.ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నికల్ టీం పని చేస్తోంది. రధన్ మ్యూజిక్ అందిస్తుండగా, రామ్ కె మహేష్ డీవోపీ, నార్నీ శ్రీనివాస్ ఆర్ట్ డైరెక్టర్, అనిల్ పసల ఎడిటర్.

## బంపర్ బ్లాక్ బస్టర్ 'బైకర్'



బైకర్ తెలుగు సినిమా గర్వపడేలా ఉంటుందని చెప్పాము. ఆ మాట నిలబెట్టుకున్నాం. స్టార్‌శర్వా. చార్మింగ్ స్టార్ శర్వా లేటెస్ట్ బంపర్ బ్లాక్ బస్టర్ బైకర్. మాళవిక నాయర్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంలో రాజశేఖర్ పవర్ ఫుల్ పాత్రని పోషించారు. అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో ప్రతిష్టా త్మక బ్యానర్ గీజు క్రియేషన్స్ నిర్మాణంలో భారతదేశపు మొట్టమొదటి కంప్లీట్ మోటో క్రాస్ డ్రామాగా రూపొందిన ఈ సినిమా ప్రిమియర్స్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. థాంక్యూ మీట్‌లో హీరో శర్వా మాట్లాడుతూ.. ముఖ్యంగా మీడియా మిత్రులకు ధన్య వాదాలు. నేను హిట్ కొడితే మీరు హిట్ కొట్టినట్టు ఫీల్ అవుతారు.డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ.ఈ సినిమా ఇంత విజయం సాధించడానికి, నా క్యారెక్టర్‌కు మంచి పేరు రావడానికి కారణం అభిలాష్‌రెడ్డి. మొత్తం టీమ్‌కు మంచి పేరు తీసుకొచ్చారు. డైరెక్టర్ అభిలాష్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రీమియర్స్ నుంచే ఇండస్ట్రీలో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ సినిమాను అభినందిం చారు. హీరోయిన్ మాళవిక నాయర్ మాట్లా డుతూ.. ఈ సినిమాకి ఆడియన్స్, మీడియా ఇచ్చిన సపోర్ట్, ప్రేమ మర్చిపోలేం.

## 26న హారిస్ జయరాజ్ మ్యూజిక్ కాన్సర్ట్



హైదరాబాద్‌లోని సంగీత ప్రియులను ఉర్రూతలూగించేందుకు ప్రముఖ సంగీత దర్శకుడు హారిస్ జయరాజ్ సిద్ధమయ్యారు. ఆయన నేతృత్వంలో జరగనున్న భారీ లైవ్ కాన్సర్ట్ ఏప్రిల్ 26న నగరంలోని బౌల్డర్ హిల్స్ వేదికగా అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ వేడుకకు సంబంధించిన వివరాలను వెల్లడించేందుకు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హారిస్ జయరాజ్ మరియు సింగర్ కారుణ్య పాల్గొని ఆసక్తికర విశేషాలను పంచుకున్నారు. చాలా కాలం తర్వాత హైదరాబాద్‌లో షో నిర్వహిస్తుండటంపై స్పందిస్తూ, ఆరెంజ్ సినిమా రీరిలీజ్ సమయంలో తెలుగు ప్రేక్షకులు చూపించిన అపారమైన ప్రేమ, స్పందన చూసి ఆశ్చర్యపోయానని, అదే ఉత్సాహంతో ఈ ప్రత్యేక ప్రదర్శనను ప్లాన్ చేశానని హారిస్ జయరాజ్ తెలిపారు. ముఖ్యంగా ఆరెంజ్, వాసు, మరియు ఘర్షణ వంటి చిత్రాల్లోని ఎవర్‌గ్రీన్ పాటలు ఈ కాన్సర్ట్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని ఆయన హామీ ఇచ్చారు. 13 మంది ప్రముఖ గాయనీగాయకులు ఇందులో పాల్గొంటున్నారు, వీరంతా తాము పాడిన ఒరిజినల్ సాంగ్స్‌నే వేదికపై ప్రత్యక్షంగా పాడనుండటం విశేషం. ఇంత మంది దిగ్గజ గాయకులను ఒకే వేదికపైకి తీసుకురావడం మరియు వేల పాటల నుంచి కొన్నిటిని ఎంపిక చేయడం సవాలుతో కూడుకున్న పని అని ఆయన పేర్కొన్నారు. ఈ కాన్సర్ట్ టికెట్లు డిస్ట్రిక్ట్ బై జోమాటో యాప్‌లో అందుబాటులో ఉన్నాయి. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఈ సంగీత విభావరి నగర చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని వ్యక్తం చేస్తున్నారు

# హైస్కోరింగ్ థ్రిల్లర్‌లో పంజాబ్ కింగ్

## భారీ స్కోరును ఊదేశారు ▫ ప్రియాన్ష్ ఆర్య, ప్రభ్‌సిమ్రాన్, శ్రేయాస్ అర్ధసెంచరీలు



*భారీస్కోరు చేసినా సరిపోలేదు. పరుగుల పోటీలో సన్‌రైజర్స్ హదరాబాద్ వెనకబడింది. రన్స్ తుఫానులో పంజాబ్‌దే పైచేయి అయింది. 220 పరుగుల స్కోరును కూడా ఉఫ్‌మని ఊదేసింది. యంగ్ డైన మైట్స్ ప్రియాన్ష్ ఆర్య, ప్రభ్‌సిమ్రాన్ సింగ్ సుడిగాలి ఆరంభానికి శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్ ఇన్నింగ్స్ తోడవడంతో మరో ఏడు బంతులుండగానే అద్భుత విజయం అందుకుంది. తన అజేయ జైత్ర యాత్రను పంజాబ్ కింగ్స్ కొనసాగిస్తూ మూడో విక్టరీ ఖాతాలో వేసుకుంది. భారీ స్కోరు చేసినా సన్ రైజర్స్ హైదరాబాద్‌కు ఓటమి తప్పలేదు. మూడో పరాజయాన్ని మూటగట్టుకుంది.*

**న్యూచండీఘర్:** ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు మూడో ఓటమి ఎదురైంది. బ్యాటర్లు మెరిసినా.. బౌలర్ల వైఫల్యం హైదరాబాద్ కొంపముంచింది. ఆరెంజ్ ఆర్మీ నిర్దేశించిన 220 పరుగుల ఛేదనలో పంజాబ్ కింగ్స్ ఓపెనర్లు ప్రియాన్ష్ ఆర్య(20 బంతుల్లో 57), ప్రభ్‌సిమ్రాన్ సింగ్(25 బంతుల్లో 51) ఆకాశమే హద్దుగా చెలరేగారు. పోటా పోటీగా బౌండరీలు, సిక్స్‌లు బాది లక్ష్యాన్ని కరిగించారు. తొలి వికెట్‌కు 6.2 ఓవర్లలోనే 99 రన్స్ జోడించారు. ఎట్టకేలకు ఈ ప్రమాదకరమైన ద్వయాన్ని శివాంగ్ కుమార్ విడదీశాడు. 16 బంతుల్లోనే అర్ధ శతకం బాదేసిన ప్రియాన్ష్‌ను వెనక్కి పంపాడు. మరో ఎండ్‌లో మిడాఫ్‌లో సిక్స్ [illegible] శివాంగ్ అవుట్ చేశాడు. డేంజరస్ కాన్నోలి(11)ని సైతం ఔట్ చేసిన శివాంగ్.. హైదరాబాద్‌కు ఆశలు రేపాడు. వరుసగా మూడు ఓవర్లలో శివాంగ్ మూడు వికెట్లు తీశాడు.

కష్టాల్లో పడ్డ పంజాబ్ కింగ్స్‌ను శ్రేయాస్ అయ్యర్(33 బంతుల్లో 69 నాటౌట్) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఆదుకున్నాడు. హర్షలే పటేల్ ఓవర్లో 6, 4, 6తో దుమ్మురేపిన శ్రేయాస్.. ఇషాన్ మలింగ ఓవర్లో 4, 6తో సన్‌రైజర్స్ ఆశలపై నీళ్లు చల్లాడు. అర్ధసెంచరీ పూర్తి చేయడమే గాక 5 ఫోర్లు, 5 సిక్స్‌లతో చివరి వరకు అజేయంగా నిలిచాడు. నేహల్ వధేరా(14)తో కలిసి నాలుగో వికెట్‌కు వేగంగా 69 రన్స్ జోడించి గెలుపుకు బాటలు వేశాడు. శశాంక్ సింగ్(16)తో కలిసి మరో 7 బంతులుండగానే విజయం పూర్తిచేశాడు. అభిషేక్ బంతిని బౌండరీకి తరలించి శ్రేయాస్ విన్నింగ్ షాట్ ఆడాడు. దీంతో పంజాబ్ కింగ్స్ ఆరు వికెట్ల తేడాతో మూడో విజయం అందుకుంది. సన్‌రైజర్స్ బౌలర్లలో శివాంగ్ కుమార్ మూడు వికెట్లు, హర్షలే దూబే ఓ వికెట్ పడగొట్టారు.



అంతకుముందు మొదట బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్‌కు ఓపెనర్లు అభిషేక్(28 బంతుల్లో 74), ట్రావిస్ హెడ్(23 బంతుల్లో 38) ఫ్లయింగ్ స్టార్ట్ ఇచ్చారు. ఇద్దరూ విధ్వంసక బ్యాటింగ్‌తో విరుచుకు పడి 8 ఓవర్లలోనూ 120 పరుగులు అందించారు. వీరి మెరుపులతో సన్‌రైజర్స్ స్కోరు 250 అలవోకగా కొట్టేలా కనిపించింది. ఈ దశలో శశాంక్‌సింగ్ రెండు బంతుల తేడాతో అభిషేక్, హెడ్‌లను అవుట్ చేశారు. ఆ తర్వాత మిడిలార్డర్ ఒక్కసారిగా తడబడింది. ఇషాన్ కిషన్(27), అంకిత్ వర్మ(18), సలిల్ అరోరా(9) ధాటిగా ఆడడంలో విఫలమయ్యారు. హెన్రిచ్ క్లాసెన్(39) రాణించినా వేగంగా స్కోరు సాధించలేకపోయాడు. దీంతో హైదరాబాద్‌ను నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 219కే పరిమితమైంది. పంజాబ్ కింగ్స్ బౌలర్లలో శశాంక్ సింగ్, అర్షదీప్ సింగ్ చెరో రెండేసి వికెట్లు పడగొట్టారు.

### అభిషేక్ పాంచ్ పటాకా

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్ అభిషేక్ శర్మ... పంజాబ్ కింగ్స్ బౌలర్లపై చెలరేగాడు. 18 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. ఐపీఎల్ చరిత్రలో 20 లోపు బంతుల్లో 5 హాఫ్ సెంచరీలు పూర్తి చేసిన తొలి బ్యాటర్‌గా అభిషేక్ శర్మ రికార్డు నెలకొల్పాడు.

అర్షదీప్ తొలి బంతికి కవర్స్ మీదుగా బౌండరీతో పరుగుల ఖాతా ఆరంభించిన అభిషేక్.. రెండో ఓవర్ వేసిన బార్ట్‌లెట్ బౌలింగ్‌లో రెండు ఫోర్లతో అలరించాడు. ఇక అర్షదీప్ మూడో ఓవర్‌లో నైతే చెలరేగి ఆడాడు. రెండు ఫోర్లు, రెండు సిక్స్‌లతో 24 రన్స్ సాధించాడు. అలాగే వైశాఖ్ స్పిన్ బంతుల్లోనైతే స్టాండ్స్‌లోకి పంపాడు. ఏకంగా నాలుగు సిక్స్‌లు బాది 24 రన్స్ పిండుకున్నాడు. ఇక బార్ట్‌లెట్ ఓవర్‌లో ఓ సిక్స్, చాహల్ ఓవర్‌లో ఓ సిక్స్‌తో అలరించిన అభిషేక్ 28 బంతుల్లో 74 రన్స్ చేశాడు. అందులో 5 ఫోర్లు, 8 సిక్స్‌లు ఉన్నాయి.

ఈ క్రమంలో 18 బంతుల్లోనే అర్ధసెంచరీ చేసిన అభిషేక్‌కు ఇది అయిదో ఫాస్టెస్ట్ ఫిఫ్టీ. అభిషేక్ శర్మ గతంలో 16 బంతుల్లో ఓసారి.. 18 బంతుల్లో రెండు సార్లు, 19 బంతుల్లో మరో రెండు సార్లు హాఫ్ సెంచరీలు బాదాడు. అభిషేక్ తర్వాతి స్థానంలో నికోలస్ పూరన్ 4 సార్లు ఈ ఫీట్ సాధించాడు. వైభవ్ సూర్యవంశీ అయితే ఈ సీజన్లో రెండుసార్లు కూడా 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీలు నమోదుచేశాడు. ఐపీఎల్‌లోనే వేగవంతమైన అర్ధశతకం రాజస్థాన్ ఓపెనర్ యశస్వీ పేరు మీద ఉంది. 2023లో అతడు కోల్‌కతాపై కేవలం 13 బంతుల్లోనే 50 పరుగులు పూర్తి చేశాడు.

## సెంచరీతో మెరిసిన సంజూ

### చెన్నై గెలుపు బోణీ



**చెన్నై:** ఐపీఎల్2026లో తొలి సెంచరీ నమోదైంది. చెపాక్ వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సంజూ శాంసన్ అద్భుతమైన సెంచరీతో మెరిశాడు. తొలి మూడు మ్యాచ్‌లలో సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితమైన సంజూ.. ఢిల్లీ క్యాపిటల్స్‌పై మాత్రం ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. ఢిల్లీ బౌలర్లను తన ట్రేడ్ మార్క్ షాట్లతో సంజూ ఉతికారేశాడు. కేవలం 52బంతుల్లోనే 15ఫోర్లు, 4 సిక్స్‌లతో 115 పరుగులతో అజేయంగా నిలిచాడు. సంజూ నాలుగో ఐపీఎల్ సెంచరీ మార్కును అందుకున్నాడు. తొలి వికెట్‌కు కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్(15)తో 62 రన్స్, రెండో వికెట్‌కు ఆయుష్ మాత్రే(36 బంతుల్లో 59)తో 113 రన్స్ జోడించాడు. చివర్లో శివమ్ దూబే 10 బంతుల్లో 20 రన్స్ సాధించాడు. దీంతో సీఎస్‌కే 20 ఓవర్లలో 2 వికెట్లకు 212 పరుగుల భారీ స్కోరు చేసింది.

213 రన్స్ టార్గెట్‌తో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు రాహుల్(18)తో కలిసి నిస్సాంక(41) 61 పరుగుల శుభారంభం అందించాడు. ఆ తర్వాత వేగంగా వికెట్లు కోల్పోయింది. సమీర్ రిజ్వీ(6), అక్షర్(1), డేవిడ్ మిల్లర్(17) నబీ(4) విఫలమయ్యారు. స్లాగ్ ఓవర్లలో ట్రిస్టన్ స్టబ్ ఒంటరిపోరాటం చేశాడు. అర్ధ సెంచరీతో రాణించాడు. చెన్నై సూపర్‌కింగ్స్ ఎట్టకేలకు గెలుపు బోణీ చేసింది.

## ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

| | |
|---|---|
| లక్నో సూపర్ జెయింట్స్ V/S గుజరాత్ టైటాన్స్ | మధ్యాహ్నం 3.30 గం.లకు |
| ముంబై ఇండియన్స్ V/S ఆర్సీ బెంగళూర్ | రాత్రి 7.30 గం.లకు |

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో నేడు రెండు మ్యాచ్‌లు జరగనున్నాయి. తొలి మ్యాచ్ మధ్యాహ్నం 3.30 గంటలకు లక్నో వేదికగా లక్నో సూపర్ జెయింట్స్, గుజరాత్ టైటాన్స్ తలపడతాయి. ముకుల్ చౌదరీ మ్యాచ్ ఫినిషింగ్‌తో గెలుపు జోష్‌లో ఉన్న లక్నో సూపర్ జెయింట్స్ ... సొంతగడ్డపైనా అదే జోరు కొనసాగించాలని చూస్తోంది. మరోవైపు ఒకే మ్యాచ్ నెగ్గిన గుజరాత్ టైటాన్స్ గెలుపుపై ఫోకస్ పెట్టింది.

రెండో మ్యాచ్ వాంఖడే స్టేడియం వేదికగా రాత్రి 7.30 గంటలకు ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడతాయి. ఇరుజట్ల లోనూ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లాంటి స్టార్‌ఆటగాళ్లు ఉండడంతో మ్యాచ్ ఉత్కంఠ రేపుతోంది. రెండు జట్లు కూడా తమ చివరి మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో ఓడాయి.

## ఫైనల్లోకి దూసుకెళ్లిన ఆయుష్



**నింగ్బో:** అన్‌సీడెడ్‌గా బరిలోకి దిగిన భారత యువ సంచలనం ఆయుష్ శెట్టి ఫైనల్లోకి దూసుకెళ్లి సంచలనం సృష్టించాడు. చైనాలోని నింగ్బో వేదికగా జరుగుతోన్న ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ సెమీఫైనల్లో నంబర్‌వన్ ప్లేయర్ కున్లావుత్ వితిద్సర్న్(థాయ్‌లాండ్)కు షాకిచ్చాడు. తొలి సెట్‌ను 10-21తో చేజార్చుకున్న ఆయుష్.. ఎక్కడా నిరుత్సాహ పడకుండా విజయం సాధించేవరకూ పోరాడాడు. హోరాహోరీగా సాగిన తరువాతి రెండు సెట్లను 21-19, 21-17 తేడాతో ఆయుష్ గెలిచాడు. గంటా 15 నిమిషాల పాటు సెమీస్‌జరిగింది. ఈ క్రమంలో ఆయుష్ ఓ అరుదైన ఘనతను సాధించాడు. ఆసియా ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరిన రెండో భారత షట్లర్‌గా నిలిచాడు. 1965లో దినేశ్ ఖన్నా మొదటిసారి భారత్ తరఫున ఫైనల్‌కు చేరారు. ప్రి క్వార్టర్‌లో, క్వార్టర్ ఫైనల్లో, సెమీఫైనల్లో మేటి ఆటగాళ్లను ఓడించారు. ఫైనల్లో చైనాకు చెందిన రెండో సీడ్ షియాక్‌తో తలపడతాడు. ఒకవేళ ఫైనల్‌లోనూ ఆయుష్ షెట్టి గెలిచి టైటిల్ సాధిస్తే మాత్రం రికార్డు సృష్టిస్తాడు. ఈ ఘతన సాధించిన తొలి భారత షట్లర్‌గా నిలుస్తాడు.

# ఐదుశాతం పెరిగిన అసెట్ కంపెనీల షేర్లు




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీల షేర్లు ఈ వారాంతంలో ఐదుశాతానికి పైగా పెరిగాయి. కెనరా రెబోకో అసెట్ మెనేజ్‌మెంట్ కంపెనీ షేర్లు ఎక్కువ లాభపడ్డాయి. 265 రూపాయలవద్ద ట్రేడ్ అయి 4.2శాతం ఎగబాకాయి. హెచ్‌డిఎఫ్‌సి ఎఎంసి షేర్లు కూడా 4 శాతంపెరిగి రూ.2611కి చేరాయి. అలాగే నిప్పన్ లైఫ్ ఇండియా అసెట్ మేనేజ్‌మెంట్ కపెనీ షేర్లు 3.9శాతంపెరిగి రూ.945కి చేరాయి. ఆదిత్య బిర్లా సన్‌లైఫ్ ఎఎంసి 3.6 శాతం పెరిగి 1003కి చేరింది. యుటిఐ అసెట్‌మేనేజ్‌మెంట్‌కంపెనీ ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ అసెట్‌మేనేజ్‌మెంట్‌పెనీ షేర్లు కూడా నిలకడగా కొనసాగాయి. రూ.314వద్ద సానుకూలధోరణిలోనే ట్రేడ్ అయ్యాయి. మూచువల్‌ఫండ్స్ అసోసియేషన్ ఆంఫీ డేటా ప్రకారం ఈక్విటీ మూచువల్‌ఫండ్స్‌లోకి పెట్టుబడులు 56శాతంపెరిగి 40,450 కోట్లు ఒక్కనెలలోనే వచ్చినట్లు తేలింది.

ఫిబ్రవరిలో అయితే 25,977 కోట్లువచ్చాయి. వార్షిక పద్ధతిలో అయితే పెట్టుబడులు 61శాతం పెరిగాయి. ఫ్లెక్సీక్యాప్, మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ ఫండ్స్‌లోనే ఎక్కువ పెట్టుబడులు వచ్చాయి. విదేశీ పెట్టుబడుల విత్‌డ్రాలు ఉన్నప్పటికీ ఆంఫీ గణాంకాలు చూస్తే ఈక్విటీల్లో ఇన్వెస్టర్లకు నమ్మకం పెరిగిందని గ్లోబలకేపిటల్‌ప్రతినిధి గౌరవ్ శర్మ అన్నారు. పెట్టుబడుల విత్‌డ్రాల్లో ఎఫ్ఐఐలు ఆసక్తిచూపించినపుడు దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు అండగా నిలిచారని అన్నారు. హెచ్‌డిఎఫ్‌సి ఎఎంసి అయితే స్వల్ప వ్యవధిలోనే 15శాతం పెరిగింది. నిప్పన్‌లైఫ్ ఎఎంసి కూడా పటిష్టంగా ఉందని ఆయన పేర్కొన్నారు. సిప్ పెట్టుబడులు కూడా 32,087కోట్లకుపెరిగాయి. డివిడెండ్ రాబడులు, ఇఎల్ఎస్ఎస్ ఫండ్స్ కొంతమేర విత్‌డ్రాలు న్నప్పటికీ గోల్డ్ ఈటిఎఫ్‌లకు 2266 కోట్లు పెట్టుబడులు వచ్చాయి. ఆర్థికసంవత్సరం చివరికి ఆంఫీ నిర్వహణ ఆస్తులు మొత్తం 73.73 లక్షల కోట్లుగా ఉన్నాయని, ఫిబ్రవరిలో ఉన్న 82.03 లక్షలకోట్లకంటే తగ్గినట్లు ఆయన తెలిపారు.

# 19 నెలల్లో 725 రెట్లు పెరిగిన షేర్లు

## అవకతవకలపై సెబీ దర్యాప్తు ▫39 మంది వ్యక్తులు, సంస్థలపై వేటు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** ఆర్ఆర్‌పీ సెమికండక్టర్ లిమిటెడ్ సంస్థల ట్రేడింగ్‌లో జరిగిన అవకతవకలకు సంబంధించి దర్యాప్తునిర్వహించిన సెబీ 39 మంది వ్యక్తులు, సంస్థలను ఈక్విటీ మార్కెట్లలో ట్రేడింగ్ చేయకుండా నిలిపివేసింది. అంతేకాకుండా అనుచిత లబ్దిని పొందారన్న ఆరోపణలు రుజువు కావడంతో రూ.2 కోట్లు జరిమానా కూడా విధించింది కంపెనీ షేరు ధరలు ఒక్కసారిగా అనూహ్యరీతిలో పెరగడమే ఈ అనుమానాలు, విచారణలకు తావిచ్చింది.

2024 ఏప్రిల్‌లో రూ.15 ఉన్న షేరు ధరలు 2025 అక్టోబరునాటికి రూ.10,887.10కి ఎలా పెరిగాయన్న అంశంపై విచారణచేసింది. అంటే 725 రెట్లు కేవలం 19 నెలల్లోనే పెరగడంపై సెబీ దృష్టిసారించింది. ఈకాలంలోనే కంపెనీ తన తొలి గుర్తింపు జిడిట్రేడింగ్ అండ్ ఏజెన్సీస్‌నుంచి సెమికండక్టర్ ఫోకస్ సంస్థగా నిలిచింది. ప్రాధాన్యతా కేటాయింపుల కింద 1.35 కోట్ల షేర్లను రూ.12 చొప్పున కేటాయించింది. ఆ తర్వాత ప్రమోటర్ వాటా 1.28శాతానికి పడిపోయింది పబ్లిక్ షేర్ హోల్డింగ్ ఒక్కసారిగా 98.72 శాతానికిపెరిగింది. ఈ దర్యాప్తులో చోదంకర్‌కు



ఎక్కువ షేర్లు కేటాయించారని తేలింది. సుమారు 1.01 కోట్ల వాటాలు కేటాయించారు. కంపెనీ విస్తరించిన మూలధనంలో ఈ మొత్తం కేటాయింపు విలువ 74.5శాతంగా ఉంటుంది. అన్ని సమగ్ర రికార్డులు, ఆర్థిక లావాదేవీలను పరిశీలించిన తర్వాత సెబీ ఈ ఆదేశాలు జారీ చేసింది. చోదంకర్, ఇతర అనేకమంది కేటాయింపుదార్ల రికార్డులను కూడా పరిశీలించింది.

లాస్ట్‌ట్రేడెడ్ ప్రైస్ పై వీరి ప్రభావం వందల రెట్లు పెరిగిందని, అందువల్లనే ప్రాథమికంగా ట్రేడ్‌లో ఉద్దేశ్యపూర్వకంగాషేరుధరలు పెంచినట్లు గుర్తించింది. డిపాజిటర్లు ఈ కంపెనీలో ఉన్న తమ వాటాలను వెంటనే స్తంభింపచేసుకోవాలని వెల్లడించింది. మల్టిప్లయర్ షేర్ అండ్ స్టాక్ అడ్వయిజర్స్ సంస్థకు రూ.59.47 లక్షలు, పేస్ స్టాక్‌బ్రోకింగ్ సర్వీసెస్ సంస్థపై 1.26కోట్లు, నియో అపెక్స్ వెంచర్ ఎల్ఎల్‌పి సంస్థపై 14.66 లక్షలుచొప్పున సెబీ ఇంపౌండింగ్ ఉత్తర్వులు జారీచేసింది.



## బ్లాక్‌రాక్ 200కోట్ల డాలర్ల ఐపిఓ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** బ్లాక్‌స్టోన్ ఇంక్ ఐపిఒకోసం ఎస్ఇసికి చేసిన దరఖాస్తులు ఆమోదం పొందాయి. ఎఐకి పెరుగుతున్న బూమ్‌లో కొత్త డేటా సెంటర్ల కొనుగోళ్లకుగాను ఈనిధులు వినియోగించాలని కంపెనీ నిర్ణయించింది. బ్లాక్‌స్టోన్ ఇన్‌ఫ్రా ట్రస్టు ఇంక్ పేరిట ఏర్పాటయిన కొత్తసంస్థతో కొత్తగా నిర్మించిన డేటా సెంటర్లను కొనుగోలుచేస్తుంది. రెండుసంస్థలను ఒకటి 250 మిలియన్ డాలర్లు, మరోటి 1.5 బిలియన్ డాలర్లుగా విలువల మదింపు జరిగింది. ఈ సంస్థలనుంచి సాలీనా 5.75శాతంనుంచి ఏడు శాతం వరకూ రిటర్నులు రావచ్చని అంచనా. ఇక అద్దెలరూపంలో కూడా మరో రెండునుంచి మూడుశాతం సాలీనా పెరుగుతుందని దరఖాస్తులో వెల్లడించింది. ఈ ఐపిఒ ద్వారా 200 కోట్ల డాలర్లను సమీకరించాలని బ్లాక్‌స్టోన్ నిర్ణయించింది. ఇప్పటికే సావరిన్ వెల్త్‌ఫండ్స్‌ను కూడా సంప్రదించింది. భారీ స్థాయి ఇన్వెస్టర్లనుంచి మరింతగా నిధులు రాబట్టుకోవాలని చూస్తోంది. 1.3 లక్షలకోట్ల డాలర్ల విలువైన ప్రత్యామ్నాయ అసెట్ మేనేజ్‌మంట్ సంస్థ ప్రపంచంలోనే అతిపెద్ద ఎఐ ఇన్‌ఫ్రా ఉన్న సంస్థగా మారాలని చూస్తోంది. ఇప్పటికే డేటా సెంటర్లపై వందలకోట్ల డాలర్ల పెట్టుబడులుపెట్టింది. ఎఐ ఇన్‌ఫ్రాకు భూమి, ఇంధనం, మూలధనం రూపేణా ఎక్కువ వనులు అవసరం అవుతాయి. అయితే ఈ బ్లాక్‌స్టోన్ ఇన్‌ఫ్రా ట్రస్ట్ నిర్మాణక్రమం మొత్తం రియల్‌ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్‌ట్రస్ట్‌ను పోలి ఉంది.

## టాటాసన్స్ లిస్టింగ్ చేయాల్సిందే!

**ముంబయి, ఏప్రిల్ 11:** టాటాగ్రూప్‌ప్రధాన సంస్థ టాటాసన్స్‌ను స్టాక్ ఎక్స్ఛేంజిల్లో మోదుచేయాలన్న అంశంపై షాపూర్‌జీ పల్లోంజీ గ్రూపు పట్టుపడుతోంది. నిబంధనల సమ్మతికోసం కాదని, ప్రజాప్రయోజనాలకు ఉపయోగపడుతుందని ఎస్పీ గ్రూప్ ఛైర్మన్ షాపూర్జీ పల్లోంజీ మిస్త్రీ తెలిపారు. టాటాసన్స్‌ను నమోదుకు తెచ్చే అంశంలో కేంద్రం, ఆర్బీఐ సరైన నిర్ణయంతో ఉంటాయన్న నమ్మకం తనకు ఉందన్నారు. టాటాసన్స్ లిస్టింగ్ వల్ల టాటాట్రస్ట్స్ ప్రయోజనాలు దెబ్బతింటాయని కానీ లబ్దిదారులకు సేలందించే సామర్థ్యం తగ్గుతుందని స్పష్టమైన ఆధారాలేవీ సంబంధిత ప్రతినిధులు ఇవ్వలేకపోయారన్నారు. టాటాట్రస్ట్ చెందిన ఇద్దరుట్రస్టీలు వేణుశ్రీనివాసన్, విజయ్‌సింగ్‌లు టాటాసన్స్ లిస్టింగ్‌కు సానుకూలంగా ఉన్న క్రమంలో మిస్త్రీ వ్యాఖ్యలుచేయడం గమనార్హం. టాటా ట్రస్ట్స్ ఛైర్మన్ నోయల్ మాత్రం లిస్టింగ్‌కు విముఖంగా ఉన్నారు. అతిపెద్ద ఎన్‌బిఎఫ్‌సి అయిన టాటాసన్స్‌ను స్టాక్ ఎక్స్ఛేంజిల్లో నమోదుచేయడం వల్లకార్పొరేట్ పాలనను పటిష్టంచేయడంతోపాటు పారదర్శకత జవాబుదారీ తనం పెంచినట్లవుతుందని మిస్త్రీ వాదన. లక్షలమంది రిటైల్ ఇన్వెస్టర్లకు మంచి విలువలు అందించినట్లవుతుంది. టాటాట్రస్ట్స్ బలమైన డివిడెండ్ ను



ఇవ్వవచ్చని అన్నారు. ట్రస్టీల మధ్య గత ఏడాది అక్టోబరులో విభేదాలు పొడసూపాయి. టాటా సన్స్‌లో 66శాతం వాటా టాటా ట్రస్ట్స్‌కు ఉండగా 18.37శాతం వాటా షాపూర్జీ పల్లోంజీ కుటుంబానిది. గతంలో కూడా టాటా సన్స్ లిస్టింగ్‌కు మిస్త్రీ పిలుపునిచ్చారు. టాటాసన్స్‌లోని తన వాటా విలువద్వారా నిధులు సమీకరించి రుణాలు తీర్చుకోవాలని షాపూర్‌జీ పల్లోంజీ గ్రూప్ భావిస్తోంది.



## డీజిల్, ఏటిఎఫ్‌లపై సుంకాల పెంపు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు సరఫరా చేస్తున్న డీజిల్, ఏవియేషన్ ఇంధనం ఎటిఎఫ్‌లపై ఎగుమతి సుంకాలను పెంచుతూ కేంద్రం నిర్ణయించింది. ఆర్థికశాఖ నోటిఫికేషన్ ప్రకారం ఎగుమతి సుంకాలు డీజిల్‌పై రూ.55.5 లీటరుకు పెరిగింది. ప్రస్తుతం లీటరుకు 21.5 మాత్రమే వసూలవుతోంది. ఇక ఏటిఎఫ్‌పై సుంకాలు 29.5 నుంచి లీటరుకు 42 రూపాయలకు పెంచుతున్నట్లు కేంద్రం ప్రకటించింది. పెట్రోలుపై ఎలాంటిసుంకాలను పెంచడంలేదని ప్రకటించింది. ఈ మార్పులు తక్షణమే అమలుకు వస్తా యని చెపుతున్నారు. కేంద్ర ఎక్సైజ్‌చట్టం 1944 పరిధిలో ఈసవరణలు చేసినట్లు ఆర్థికశాఖ చెప్పింది. అలాగే ఆర్థిక చట్టాల్లోని సరైన సెక్షన్లను అనుసరించి సుంకాలను ఎంచామని ఆర్థికశాఖ వెల్లడించింది. పశ్చిమాసియా ఉద్రిక్తతలతో గ్లోబల్ చమురుమార్కెట్లలో అనిశ్చితి నెలకొంది. బ్రెంట్ ముడిచమురు బ్యారెల్‌కు 100 డాలర్లకు పెరిగింది. దీనితో సరఫరా సమస్యలుపెరిగిపోయాయి. అమెరికా, ఇజ్రాయెల్ ఇరాన్‌లతో ఉన్న వివాదం మొత్తం హార్ముజ్ జలసంధినిమూసివేసేంతవరకూ వెళ్లింది. దీనితో చమురురవాణా మొత్తం నిలిచిన సంగతి తెలిసిందే. అంతర్జాతీయంగా కూడా ధరలు పెరుగుతున్నప్పటికీ దేశంలో ఇంధన కొరత లేకుండా ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయెల్, డీజిల్ సమృద్ధిగా సరఫరా అవుతుందని, వ్యయభారం పెరగడంతో సుంకాలు పెంచక తప్పలేదని చెపుతోంది.

## చిన్న బ్యాంకుల్లోనే వడ్డీరేట్లు ఎక్కువ

**ముంబయి, ఏప్రిల్ 11:** స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకులు డిపాజిటర్లను ఎక్కువ రాబట్టేందుకు వడ్డీరేట్లు గణనీయంగా పెంచుతున్నాయి. పెద్దబ్యాంకులకంటే చిన్న బానయంకులే అధికంగా అంటే 8.10శాతంవరకూ వడ్డీరేట్లను ఆఫర్‌చేస్తున్నాయి. మార్కెట్ రిస్క్ లేకుండా స్థిరమైన రాబడులు వచ్చేందుకు ఈడిపాజిట్లు దోహదంచేస్తాయని అందువల్ల డిపాజిట్లవైపే ఎక్కువ మొగ్గుచూపిస్తున్నారు. అయితే ఆర్బీఐ పాలసీ నిర్ణయాలకు అనుగుణంగా వడ్డీరేట్లు తరచూ మారుతుంటాయి. డిపాజిట్ల కాలపరిమితిని అనుసరించి బ్యాంకులు కూడా వడ్డీరేట్లను సవరిస్తాయి. సూర్యోదయ్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు 30నెలల కాలానికిగాను 8.10శాతం రిటర్నులు ఇస్తోంది. ఇఎస్ఎఎఫ్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు 501 రోజులకుగాను 8శాతం వడ్డీ ఇస్తోంది. ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 7.75శాతం 371 రోజులు, మూడేళ్ల కాల పరిమితి డిపాజిట్లకు వడ్డీ ఇస్తోంది. జనస్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు ఏడాది, మూడేళ్లకు 7.50శాతం, మూడేళ్లు, ఐదేళ్లలోపు డిపాజిట్లకు 7.77శాతం ఇస్తోంది. ఉజ్జీవన్ స్మాల్‌ఫైనాన్స్24 నెలలకు గాను 7.55శాతం, ఎయు స్మాల్‌ఫైనాన్స్ 30 నెలల నుంచి 36 నెలల కాలానికిగాను 7.10శాతం వడ్డీ ఇస్తోంది. వడీరేట్లు అన్నీ కూడా .3 కోట్లలోపు డిపాజిట్లకు వర్తిస్తాయి. సీనియర్ సిటిజన్లకు మరికొంత ఎక్కువ బేసిస్ పాయింట్లు కలుస్తాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: NoJ/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.